# తానా పత్రిక

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

## Telugu Association of North America

❖ Volume - 31 ❖ Issue - 9 ❖ November 2024



ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# రైతుకోసం తానా

# TARPAULINS

SCAN FOR DONATION

**PER EACH TARPAULIN: $25**





"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."

**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**

**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము


*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


**Volume-31 Issue-9**

**November 2024**



*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**
703-371-5029; evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; lachowdary@yahoo.com

*Secretary*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Joint Secretary*
**Venkat Koganti**
(848) 203-2118; venkatkoganti@yahoo.com

*Joint Treasurer*
**Sunil Pantra**
(248) 469-2349; pantrasunil@gmail.com

*Community Services Coordinator*
**Lokesh Konidala**
(469) 585-9064; K.lokesh@outlook.com

*Cultural Services Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
630 776 9394; umakatiki2@gmail.com

*Women Services Coordinator*
**Sohini Ayinala**
678-361-7574; sayinala@gmail.com

*International Coordinator*
**Tagore Mallineni**
314 435 5584; tagore.mallineni@gmail.com

*Sports Coordinator*
**Nagamalleswara Panchumarthy**
6037241437; npanchumarthi@gmail.com

*Councilor-at-large*
**Sateesh Kommana**
214-554-2355; sateesh@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
(404) 290-2076; srinikodali@hotmail.com

*Chairman, Foundation*
**Sasikanth Vallepalli**
(508)329-2217; kant2@outlook.com

*Regional Coordinators*

**Rajesh Yarlagadda**
Appalachian
**Sateesh Chinta**
Capital
**Paramesh Devineni**
DFW
**Venkateswara Rao Singu**
Mid-Atlantic
**Sriharsha Garikapati**
Midwest
**Krishnaprasad Sompally**
New England
**Ramakrishna Vasireddy**
New Jersey
**Deepika Sammeta**
New York
**Neelima Manne**
North
**Sriman N Yarlagadda**
North Central
**Suresh Patibandla**
North West
**Venkat Adusumilli**
Northern California
**Sivalingaprasad Chava**
Ohio Valley
**Sekhar Kolla**
Rocky Mountains
**Imesh Chandra Gutta**
South Central
**Madhukara B. Yarlagadda**
South East
**Sumanth Pusuluri**
South West
**Hemakumar Gotti**
Southern California



*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com



The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.





**పెనమలూరులో ఉచిత కంటి వైద్య శిబిరం** 14





**24వ తానా మహాసభల ఫండ్ రైజింగ్ ఈవెంట్** 16

**24వ తానా మహాసభల వేదికగా నోవి సబర్బన్** 18






**ఫిలడెల్ఫియాలో తానా సాంస్కృతిక పోటీలు** 20

**అట్టహాసంగా తానా కల్చరల్ ఈవెంట్స్ ఫైనల్** 22




## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
ఫిలడెల్ఫియాలో 'భారతీయం' సత్యవాణి మీట్ & గ్రీట్ ... 25
తానా ఆధ్వర్యంలో రహదారుల దత్తత ... 26
నాష్‌విల్లీలో తానా మహిళా క్రికెట్ టోర్నమెంట్... 27
బోస్టన్‌లో తానా, గ్రేస్ ఫౌండేషన్ 5కె వాక్ ... 28
ఏసియా ఫెస్ట్ బోట్ రేస్‌లో తానా ... 30
న్యూ ఇంగ్లాండ్‌లో తానా దీపావళి వేడుకలు ... 32
గాయకుడు మనోను సత్కరించిన తానా ... 34
రతన్ టాటాకు తానా నివాళి ... 35

సీరియల్
వెన్నెల్లో ఆడపిల్ల
- యండమూరి వీరేంద్రనాథ్ ... 36
వంశీ గుర్తుకొస్తున్నాయి
స్వరకల్పన-2 ... 44
కథ
సూర్యుడి నీడలు
- మన్ ప్రీతమ్ ... 52
తానా బాలల నవలల పోటీ ప్రకటన ... 63
జ్ఞాపకాలు
పోస్ట్‌మన్ ఫెర్నాండెజ్
- ఎ. జగన్నాథ శర్మ ... 64
కొత్తలోకం 'సెట్' అయింది!
- జలపతి & శ్రీ అట్లూరి ... 67



## సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, అమెరికాలో నివసించే భారతీయులకీ థాంక్స్ గివింగ్ శుభాకాంక్షలు.

నవంబరు వచ్చిందంటేనే అమెరికాలో పండగ వాతావరణం వచ్చేస్తుంది. ప్రతి ఇంటిలో రంగు రంగుల దీపాల అలంకరణలూ, క్రిస్‌మస్ షాపింగులూ... ఇవన్నీ ఉత్సాహాన్ని ఇస్తాయి. ఇది జనవరి నెల వరకూ వుంటుంది.

ఒకపక్క చలిపులి గజగజా వణికిస్తున్నా, ఆ పండగ వాతావరణం మనసుకు వెచ్చదనాన్ని కలిగిస్తూనే ఉంటుంది. ఇదివరలోలాగా షాపింగ్ మాల్స్‌కి వెళ్ళనవసరం లేదు. అన్నీ ఆన్‌లైన్‌లోనే వర్చ్యువల్ షాపింగ్ చేసేయచ్చు. అన్నీ ఇంటి ముందు వచ్చి వాలతాయి

పండగలూ, పర్వదినాలు మనుషులకి అవసరం. వివిధ రకాల ఒత్తిళ్ళతో నడుస్తున్న మనందరి జీవితాల్లో, ఇవన్నీ గొప్ప రిలీఫ్ ఇచ్చే సందర్భాలు. హాయిగా అందరూ కుటుంబాలతో గడిపే మంచి అవకాశం. వెనక్కి తిరిగి చూసుకుంటే ఇవే కదా జ్ఞాపకాలకి పన్నీరు పూయించేవి.

అందరూ మీ మీ కుటుంబ సభ్యులతోనూ, స్నేహితులతోనూ ఈ పండగ వాతావరణంలో సంతోషంగా గడపాలని ఆశిస్తూ...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits





## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels
Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
***President***

తానా కార్యవర్గం, సభ్యులందరి తరఫునా తానాపత్రిక పాఠకులందరికీ థాంక్స్ గివింగ్ శుభాకాంక్షలు.

అమెరికాలో నివసించే భారతీయులక్కూడా థాంక్స్ గివింగ్ సందర్భంగా శుభాకాంక్షలు. నవంబరు నెల నుంచే అమెరికాలో పండుగల వాతావరణం మొదలవుతుంది. థాంక్స్ గివింగ్, క్రిస్మస్‌ల సందర్భంగా ప్రతి ఇల్లూ కళకళాలాడుతూ అలంకరణలతో కనిపిస్తాయి. ఈ పండుగ దినాలలో మీ కుటుంబాలతో అందరూ సంతోషంగా, ఆనందంగా గడపాలని తానా తరఫున ఆశిస్తున్నాము.

తానా చైతన్యస్రవంతి పేరున రెండేళ్లకు ఒకసారి డిసెంబరు నెలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ఒక ఆనవాయితీ. ఈసారి వివిధ కళలని ప్రోత్సహించాలన్న ధ్యేయంతో తెలుగు రాష్ట్రాల్లో అనేక కార్యక్రమాలు చేస్తున్నాము.

గుంటూరులో శ్రీ వేంకటేశ్వరస్వామి పేరున పెద్ద ఎత్తున లక్ష గళార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.

అలాగే అమెరికాలోని పలు రాష్ట్రాలలో తానా తరఫున ఎడ్యుకేషనల్ సెమినార్స్ నిర్వహిస్తున్నాము. అందులో భాగంగా క్రిప్టో కరెన్సీ మీద, విల్ & ట్రస్ట్ గురించి అవగాహనా సదస్సులు పలు నగరాలలో నిర్వహిస్తున్నాము.

ఇవే కాకుండా స్త్రీల కార్యక్రమాలూ, ఆటల పోటీలు వంటివి పలు నగరాలలో నిర్వహించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ థాంక్స్ గివింగ్ సందర్భంగా మీరందరూ మీ కుటుంబాలతో సంతోషంగా గడపాలని ఆశిస్తూ...

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Naren Kodali**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Secretary*



**Bharath Maddineni**
*Treasurer*



**Venkat Koganti**
*Joint Secretary*



**Sunil Pantra**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Community Service Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Sateesh Kommana**
*Councilor-at-Large*



**Tagore Mallineni**
*International Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Sports Coordinator*



**Dr. Nagendra Srinivas Kodali**
*BOD Chair (Ex Officio)*



**Sasikanth Vallepalli**
*Foundation Chair (Ex Officio)*

# REGIONAL COORDINATORS


**Rajesh Yarlagadda**
*Appalachian*


**Sateesh Chinta**
*Capital*


**Paramesh Devineni**
*DFW*


**Venkateswara Rao Singu**
*Mid-Atlantic*


**Sriharsha Garikapati**
*Midwest*


**Krishna Prasad Sompally**
*New England*


**Ramakrishna Vasireddy**
*New Jersey*


**Deepika Sammeta**
*New York*


**Neelima Manne**
*North*


**Sriman N Yarlagadda**
*North Central*


**Suresh Patibandla**
*North West*


**Venkat Adusumalli**
*Northern California*


**Sivalinga Prasad Chava**
*Ohio Valley*


**Sekhar Kolla**
*Rocky Mountains*


**Madhukara B Yarlagadda**
*South East*


**Emesh Gutta**
*South Central*


**Sumanth Pusuluri**
*South West*


**Hemakumar Gotti**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025



**Dr. Nagendra Srinivas Kodali**
*Chairman*



**Lakshmi Devineni**
*Secretary*



**Janardhan Nimmalapudi**
*Treasurer*



**Srinivas Lavu**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Naren Kodali**
*Ex Officio Member*
*Executive Vice President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Bharath Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Vidyadhar Garapati**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Vinay Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2023-2025



**Sasikanth Vallepalli**
*Chairman*



**Vidyadhar Garapati**
*Secretary*



**Vinay Maddineni**
*Treasurer*



**Kiran Gogineni**
*Joint Treasurer*



**Ramakrishna Chowdary Allu**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivasa Kukatla**
*Trustee*



**Raja Surapaneni**
*Trustee*



**Srinivas Yenduri**
*Trustee*



**Srinivas Oruganti**
*Trustee*



**Purushotham C Gude**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Sridhar Gottipati**
*Trustee*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:_________________________ Phone:__________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**



**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# TANA FOUNDATION

*"To Share, To Care and to Serve the Needy"*

## సహాయ కార్యక్రమాల్లో తానా ఫౌండేషన్

## పెనమలూరులో తానా ఉచిత కంటి వైద్యశిబిరం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)లో ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్‌గా ఉన్న ఠాగూర్ మల్లినేని అటు అమెరికాలోనూ, ఇటు జన్మభూమిలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఉయ్యూరులోని కెసిపి రోటరీ హాస్పిటల్‌వారి సహకారంతో, తానా ఆధ్వర్యంలో రైతు కోసం తానా పేరుతో ఉచిత మెగా కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. అక్టోబర్ 20వ తేదీన పెనమలూరులోని జడ్.పి. హైస్కూలులో జరిగిన ఈ కంటి వైద్య శిబిరానికి దాదాపు 400 మందికిపైగా హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ పరీక్షల్లో కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ఆపరేషన్లు, కంటి అద్దాలు అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేసారు.












అలాగే పేద రైతులకు పవర్ స్ప్రేయర్లను, రక్షణ పరికరాలను, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఠాగూర్ మల్లినేని మాట్లాడుతూ, తానా తరపున జన్మభూమిలో సేవా కార్యక్రమాలు చేసే అవకాశం లభించిందని, ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

తానా సెక్రటరీ రాజా కసుకుర్తి, ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి సహకారంతో, తానా రైతుకోసం చైర్ రమణ అన్నె, కో చైర్ ప్రసాద్ కొల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పెనమలూరు ఎన్నారై ప్రతినిధులు పాలడుగు సుధీర్, కిలారు ప్రవీణ్, మోర్ల నరేంద్ర తదితరులు ఈ కార్యక్రమం విజయవంతం అవడానికి సహకరించారు.

# 24వ తానా మహాసభలు... ఫండ్ రైజింగ్ ఈవెంట్ సక్సెస్
## 3 మిలియన్ డాలర్ల నిధుల సేకరణ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) డిట్రాయిట్‌లో 2025 జులై 3 నుండి 5వ తేదీ వరకు నిర్వహించనున్న 24వ తానా ద్వైవార్షిక మహాసభల నిధుల సేకరణ, సన్నాహక సమావేశంలో భాగంగా డెట్రాయిట్‌లోని సెంట్ తోమా చర్చ్‌లో అక్టోబర్ 19వ తేదీన నిర్వహించిన కిక్ ఆఫ్, ఫండ్ రైజింగ్ ఈవెంట్ విజయవంతమైంది. ఈ సందర్భంగా డోనర్ల నుంచి 3 మిలియన్ డాలర్ల మేరకు నిధులు సేకరించారు.

24వ తానా మహాసభల కన్వీనర్ ఉదయ్ కుమార్ చాపలమడుగు, కాన్ఫరెన్స్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ, ఈ మహాసభలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళికలతో, మన సంప్రదాయాన్ని తెలియజేసేలా కార్యక్రమాల రూప కల్పనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభల వెన్యూ అందరికీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో డెట్రాయిట్ సబర్బ్ నోవైలోని సబర్బన్ షో ప్లేస్‌ను ఎంపిక చేసినట్లు వివరించారు. గతంలో వివిధ మహాసభలను నిర్వహించిన అనుభవంతో ఈ మహాసభలను కూడా విజయవంతంగా నిర్వ హిస్తామని ఉదయ్‌కుమార్ చాపలమడుగు, గంగాధర్ నాదెళ్ల తెలిపారు. డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న తెలుగు కమ్యూనిటీ, డిటిఎ నాయకులు ఇందులో భాగస్వాములవు





తున్నారని అందరి సహకారంతో ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కిక్ ఆఫ్ ఈవెంట్‌కు వివిధ ప్రాంతాల్లో ఉన్న తానా నాయకులంతా హాజరై తమ వంతు తోడ్పాటును అందిస్తామన్నారు. పలువురు ఈ కార్యక్రమంలో విరాళాలను ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఉదకుమార్ చాపలమడుగుతోపాటు కాన్ఫరెన్స్ ఛైర్మన్ నాదెళ్ల గంగాధర్, కో ఆర్డినేటర్ శ్రీనివాస్ కోనేరు, డైరెక్టర్ సునీల్ పాంట్రు, సెక్రటరీ కిరణ్ దుగ్గిరాల, ట్రెజరర్ జోగేశ్వరరావు పెద్దిబోయిన, తానా నార్త్ రీజినల్ రిప్రజెంటేటివ్ నీలిమ మన్నెతోపాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ నుంచి ప్రెసిడెంట్ ఎలక్ట్ నరేన్ కొడాలి, కార్యదర్శి రాజా కసుకుర్తి, ట్రెజరర్ భరత్ మద్దినేని, ఇతర సభ్యులు, బోర్డ్ నుంచి చైర్మన్ డా. నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి, సెక్రటరీ లక్ష్మీ దేవినేని, ట్రెజరర్ జనార్ధన్ నిమ్మలపూడి, బోర్డ్ డైరెక్టర్స్ రవి పొట్లూరి, లావు శ్రీనివాస్, తానా ఫౌండేషన్ ట్రెజరర్ వినయ్ మద్దినేని, ఇతర సభ్యులు, అలాగే వివిధ చోట్ల ఉన్న తానా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

డిట్రాయిట్ నుంచి తానాకు సేవలందించిన 30 మంది సభ్యులను ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ ఫండ్ రైజింగ్ కార్యక్రమానికి 500 మందికిపైగా హాజరయ్యారు.





# 24వ తానా మహాసభల వేదికగా నోవి సబర్బన్ షో ప్లేస్

డిట్రాయిట్‌లో 2025 జులై 3 నుండి 5వ తేదీ వరకు నిర్వహించనున్న 24వ తానా ద్వైవార్షిక మహాసభల నిధుల సేకరణ, సన్నాహక సమావేశంలో భాగంగా డెట్రాయిట్ వచ్చిన తానా నాయకులు మహసభలు జరిగే ప్రాంతాన్ని సందర్శించారు. 24వ మహాసభల సమన్వయకర్త చాపలమడుగు ఉదయకుమార్ మాట్లాడుతూ, ఈ తానా కాన్ఫరెన్స్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించడంతోపాటు అందరికీ అందు బాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో నోవి సబర్సన్ షో ప్లేస్‌ను వేదదికగా ఎంపిక చేసినట్లు చెప్పారు. డిట్రాయిట్‌లో తెలుగువాళ్ల సంఖ్య అధికంగా













ఉండటంతోపాటు, అన్నీ ప్రాంతాలకు డిట్రాయిట్ సమమైన దూరంలో ఉన్నందున ఈ వెన్యూను ఎంపిక చేసినట్లు ఉదయ్‌కుమార్ తెలిపారు.

ఉదయ్‌కుమార్ చాపలమడుగుతోపాటు కాన్ఫరెన్స్ ఛైర్మన్ నాదెళ్ల గంగాధర్, ప్రెసిడెంట్ ఎలక్ట్ నరేన్ కొడాలి, తానా కార్యదర్శి రాజా కసుకుర్తి, పూర్వ అధ్యక్షులు జయరామ్ కోమటి, అంజయ్య చౌదరి లావు, బోర్డ్ సభ్యులు రవి పొట్లూరి, జో పెద్దిబోయిన, వెంకట్ కోగంటి, సునీల్ పంత్రతో పాటు ఇతర తానా కార్యవర్గ సభ్యులు, బోర్డ్ సభ్యులు ఈ వెన్యూను సందర్శించిన వారిలో ఉన్నారు.

సబర్బన్ కలెక్షన్ షో ప్లేస్ ఎక్స్‌పోజిషన్ మరియు ఈవెంట్ హాల్స్‌లో 300కి పైగా చదరపు అడుగుల ఎక్స్‌పో స్థలం ఉంది. డైమండ్ కాన్ఫరెన్స్ సెంటర్, లెగసీ ఈవెంట్ సెంటర్ 4 బాల్‌రూమ్, 38 మీటింగ్/ బాంక్వెట్ రూమ్‌లు ఉన్నాయి. 126 సూట్ స్టైల్ రూమ్‌లతో హయత్ ప్లేస్ హోటల్, వాహనాల పార్కింగ్‌కు విశాలమైన స్థలంతో పాటు ఉంది.

# ఫిలడెల్ఫియాలో తానా సాంస్కృతిక పోటీలు

తానా మిడ్ అట్లాంటిక్ బృందం అక్టోబర్ 26న ఫిలడెల్ఫియాలో సాంస్కృతిక పోటీలను విజయవంతంగా నిర్వహించింది. గానం, నృత్యం విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో 150 మందికి పైగా పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్లాసికల్ మరియు నాన్ క్లాసికల్ విభాగాలలో జరిగిన ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. దాదాపు 600 మందికి పైగా హాజరయి పోటీలలో పాల్గొన్నవారిని ప్రోత్సహించారు. మధ్యాహ్నం 12:30కి ప్రారంభమైన పోటీలు విరామం లేకుండా రాత్రి 10:00 వరకు కొనసాగాయి.

ప్రముఖ నటుడు మరియు డాన్సర్ ఇంద్రనీల్ ముఖ్య అతిథిగా విచ్చేసి శివతాండవం మరియు NBK50 మెలోడీతో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. గాయని శ్రావణి చిట్టా అతిథిగా వచ్చి ప్రేక్షకులను అలరించారు. తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి, ఇంద్రనీల్ మరియు శ్రావణి చిట్టాలను సత్కరించి వాలంటీర్లు, దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

తానా మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి వెంకట్ సింగు, సతీష్ తుమ్మల, సునీల్ కోగంటిల సహకారంతో సురేష్ యలమంచి, కృష్ణ నందమూరి సాంస్కృతిక పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఫణి కంతేటి, విశ్వనాథ్ కోగంటి, సరోజా పావులూరి,




రాజేశ్వరి కంతేటి, రంజిత్ మామిడి, చందు బసుత్కర్, చలం పావులూరి, వెంకట్ గూడూరు, భవినీ మామిడి, ప్రసాద్ క్రొత్తపల్లి, సునీత వాగ్వల, నాయుడమ్మ యలవర్తి, రవీనా తుమ్మల, నీలిమ వోలేటి, గోపి వాగ్వాల, భవాని క్రొత్తపల్లి, మనీషా మేక, గీత పొన్నగంటి, వ్యోమ్ క్రొత్తపల్లి, కృషిత నందమూరి, ధీరజ్ యలమంచి, మాన్విత యాగంటి తదితరులు ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేశారు.






TELUGU ASSOCIATION OF NORTH AMERICA
Mid-Atlantic


TELUGU ASSOCIATION OF NORTH AMERICA
Mid-Atlantic


TELUGU ASSOCIATION OF NORTH AMERICA
Mid-Atlantic
GAP


TELUGU ASSOCIATION OF NORTH AMERICA
Mid-Atlantic
TANA CULTURAL
GAP

# అట్టహాసంగా తానా కల్చరల్ ఈవెంట్స్ ఫైనల్..

తానా ఆధ్వర్యంలో ఆగస్టు నుంచి నిర్వహిస్తున్న తానా కల్చరల్ కాంపిటీషన్ పోటీలు తుదిదశకు చేరుకున్నాయి. నవంబర్ 2న ర్యాలీ, నార్త్ కరోలినాలో అట్టహాసంగా ఫైనల్ ఈవెంట్స్ నిర్వహించారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) తెలుగువారి ఐక్యత కోసం దాదాపు అర్ధ శతాబ్దంగా కృషి చేస్తోంది. అమెరికాలో స్థిరపడినవారితోపాటు అమెరికాకు కొత్తగా వచ్చేవారిని ఐక్యం చేస్తోంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందిస్తోంది. తెలుగుభాష, తెలుగు పండుగలు, తెలుగు ఉత్సవాలు, తెలుగు వేడుకలు నిర్వహిస్తోంది. అమెరికా గడ్డపై తెలుగుదనం ఉట్టి పడేలా చేస్తోంది. తానాలో తొలిసారి ఈ ఏడాది కల్చరల్ సర్వీసెస్ కోఆర్డినేటర్ డా. ఉమా ఆర్.కటికి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. రీజన్లవారీగా ప్రాథమిక పోటీలు నిర్వహించారు.

తానా కల్చరల్ కాంపిటీషన్ 2024 పోటీల్లో భాగంగా గీతాలాపన (శాస్త్రీయ సంగీతం, జానపదం, సినిమా), నాట్యం పోటీలు నిర్వహించారు. నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచినవారిని ఫైనల్‌కు ఎంపిక చేశారు.




ముఖ్య అతిథిగా ఉదయగిరి ఎమ్మెల్యే సురేశ్ కాకర్ల హాజరయ్యారు. మరో గెస్ట్‌గా హీరోయిన్ శివానీ రాజశేఖర్ హాజరయ్యారు. ఫైనల్ పోటీలు వీక్షించేందుకు సుమారు 1,200 మందికి పైగా వీక్షకులు హాజరయ్యారు. విజేతలకు ఎమ్మెల్యే సురేశ్ కాకర్ల, తానా కల్చరల్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ ఉమా ఆర్. కటికి (ఆరమండ్ల), స్థానిక మేయర్ టీజే. కాల్వే మరియు స్పాన్సర్స్ బహుమతులు ప్రదానం చేశారు.

### డ్యాన్స్ చేసిన మేయర్

వేడుకలకు అతిథిగా హాజరైన నార్త్ కరోలినా మోరిస్ విల్లే మేయర్ టీజే కాల్వే పోటీలను వీక్షిస్తూ










Cultural Competitions
I ♥ TANA






ఎంజాయ్ చేశారు. మొత్తం అన్ని విభాగాల్లో 200కు పైగా కళాకారులు పోటీపడ్డారు. ఈ సందర్భంగా తనలోని ఉత్సాహాన్ని ఆపుకోలేకపోయిన మేయర్ కూడా వేదికపైకి వచ్చి కాసేపు డ్యాన్స్ చేసి అందరినీ ఉత్సాహపరిచారు. అనంతరం జడ్జీలు విజేతలను ప్రకటించారు.

విజేతలకు బహుమతుల ప్రధానం అనంతరం తానా కల్చరల్ కోఆర్డినేటర్ డా. ఉమా ఆర్. కటికి (ఆరమండ్ల) మాట్లాడుతూ, మూడు నెలలు రీజియన్ల వారీగా పోటీలు నిర్వహించిన నిర్వాహకులకు, ఫైనల్ వేడుకలను విజయవంతం చేసిన తానా సభ్యులకు, వేడుకలను వీక్షించేందుకు వచ్చిన ప్రజలకు, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన అతిథులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తానా అప్పలాచియన్ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ యార్లగడ్డ టీమ్ అద్భుతంగా నిర్వహించారు. తన టీంను సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.

# ఫిలడెల్ఫియాలో 'భారతీయం' సత్యవాణి మీట్ అండ్ గ్రీట్



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29వ తేదీన భారతీయం సత్యవాణిగారితో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం విజయవంతమైంది. నారీస్ టౌన్‌లోని హౌస్ ఆఫ్ బిర్యానీ అండ్ కెబాబ్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సత్యవాణిగారు మాట్లాడుతూ, భారతీయం ఎంత గొప్పదో, దాని విశిష్టతను తెలియజేస్తూ నేటితరం పిల్లలకు తల్లితండ్రులతో పాటు, తానాలాంటి సంస్థలు చొరవ తీసుకుంటే భారతీయ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగు



కావని చెప్పారు. భారతీయ హిందూ సంప్రదాయాల వెనుక ఉన్న కారణాలు చాలామందికి తెలియవని, అవి తెలుసుకుని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా పాటించవచ్చని చెప్పారు. భారతీయ సంప్ర దాయాల పరిరక్షణ మన జీవనవిధానానికి ముఖ్యమని చెబుతూ, వాటి పరిరక్షణకు, వాటి ప్రచారానికి అందరూ కృషి చేయాలన్నారు. ఆధునిక ప్రపంచంలో యువత తమ సంప్రదాయాలను వదిలిపెట్టకుండా వాటిపై గౌరవం ఉంచాలని, ఆధ్మాత్మికత, నైతికత భారతీయ జీవన శైలిలో ముఖ్యమని అంటూ, పెద్దల పట్ల గౌరవం, కుటుంబ విలువలను పాటిస్తూ సమాజ శ్రేయస్సుకు అందరూ నడుం బిగించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో ఎన్నారైలు చూపిస్తున్న చొరవను ప్రశంసించారు.

తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, తానా మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ సమన్వయకర్త వెంకట్ సింగు, ఇతర తానా మిడ్ అట్లాంటిక్ సభ్యులు ఈ సందర్భంగా సత్యవాణిగారికి సన్మానపత్రికతోపాటు, మెమొంటోను బహూకరించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినవారందరికీ తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ ధన్యవాదాలను తెలియజేసింది.

# తానా ఆధ్వర్యంలో అమెరికాలో రహదారుల దత్తత




అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్ర రాజధాని హ్యారిస్‌బర్గ్ నగరంలో మిడ్ అట్లాంటిక్ తానా విభాగం వారు సామాజిక భాద్యత పై అవగాహన కల్పిస్తూ 'అడాప్ట్ ఏ హైవే' కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా, అత్యంత రద్దీ గల రహదారిని తానా ఆధ్వర్యంలో దత్తత తీసుకోవటం జరిగింది. మిడ్-అట్లాంటిక్ తానా బృందం రహదారి పరిసరాలు పరిశుభ్రం చేయడమే కాకుండా పచ్చదనాన్ని పరిరక్షించడంకోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. హ్యారిస్‌బర్గ్ తానా టీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దలు, పలువురు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా మిడ్ అట్లాంటిక్ తానా రీజినల్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు మాట్లాడుతూ అమెరికా సమాజంతో మమేకమై సమాజసేవ చేయాలనే సంకల్పం కలిగించడానికి తానా ఈ కార్యక్రమం చేపట్టింది అని తెలియజేశారు. ఇంత చక్కటి కార్యక్రమం చేపట్టి విజయవంతం చేసిన హ్యారిస్‌బర్గ్ తానా బృందానికి తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి ధన్యవాదాలు తెలిపారు.



ఈ స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొన్న పలువురు విద్యార్థులు సమాజానికి ఎంతో మేలు చేసే ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పట్ల చక్కటి అవగాహన కలిగించి, ప్రకృతిని, పచ్చదనాన్ని ఎలా సంరక్షించుకోవాలో నేర్చుకున్నామని తెలిపారు. తానా ఆధ్వర్యంలో విద్యార్థులలో సేవాభావం పెంపొందించేలా సమాజానికి మేలు చేసే ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న పలువురు ఆకాంక్షించారు.



# నాష్‌విల్లీలో తానా మహిళా క్రికెట్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి ఆధ్వర్యంలో వివిధ నగరాల్లో తానా తరపున క్రీడా పోటీలను నిర్వహిస్తూ ప్రతిభను వెలికి తీస్తున్నారు. మొట్టమొదటిసారిగా తానా ఆధ్వర్యంలో నాష్ విల్లీలో మహిళా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహించి చరిత్ర సృష్టించారు. ఇది ఫ్రాంచైసీ టోర్నమెంట్ కావడం విశేషం. ఇండియాలోలాగా ప్రొఫెషనల్ స్థాయిలో మొట్ట మొదటి ఉమెన్స్ ఫ్రాంఛైజీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయమే.

నాష్‌విల్లీ విమెన్ క్రికెట్ క్లబ్‌తో సమన్వయం చేసుకొని తానా అపలాచియన్ విభాగం ఈ విమెన్ ప్రీమియర్ లీగ్ నిర్వహించింది. మహిళల క్రికెట్‌ను అభివృద్ధి చేయడంలో తానా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ టోర్నమెంట్ ద్వారా మహిళా క్రికెట్ ఆటగాళ్ల ప్రతిభ, అభిరుచి వెలుగులోకి వచ్చింది.

ఈ టోర్నమెంట్‌లో విజేతలుగా ఫ్రాంక్లిన్ రాయల్ ఛాలెంజర్స్ నిలిచాయి. ఈ టీమ్‌కు కెప్టెన్ - సీమా మాండ్లిక్, రన్నర్స్ అప్‌గా మౌంట్జులియెట్ మావెరిక్స్ నిలిచింది. ఈ టీమ్‌కు కెప్టెన్‌గా ప్రతిమ వల్లెపల్లి వ్యవహరించారు. ఈ టోర్నమెంట్‌కు సమన్వయకర్తగా వైభవ్ గోయల్ ఉన్నారు. తానా నగర సమన్వయకర్త నవ్య కొల్లి, తానా అప్పలాచియాన్ ప్రాంతీయ ప్రతినిధి రాజేష్ యార్లగడ్డ, తానా క్రీడల సమన్వయకర్త నాగమల్లేశ్వర పంచుమర్తి ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించారు.












# బోస్టన్‌లో తానా, గ్రేస్ ఫౌండేషన్ 5 కె వాక్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో బోస్టన్‌లోని గ్రేస్ ఫౌండేషన్ సహకారంతో మాన్స్‌ఫీల్డ్ టౌన్‌లో 5కే వాక్ విజయవంతంగా జరిగింది. గ్లోబల్ గ్రేస్ హెల్త్‌తో కలిసి తానా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ వాక్‌ను నిర్వహించారు. ఈవెంట్ కోసం రన్నర్లు, వాకర్లు సమావేశమయ్యారు. ఇందులో పాల్గొన్న వారు రెండు సంస్థలు ప్రత్యేకంగా రూపొందించి అందించిన టీ-షర్టులు, క్యాప్‌లను ధరించి ఉత్సాహంగా కనిపించారు. ఓ గొప్ప కారణంతో చేపట్టిన ఈ కార్యక్రమం.. ఫిట్‌నెస్ ఔత్సాహికులు, కుటుంబాలు, గొప్ప మద్దతుదారులను ఒకచోట చేర్చింది. నడక, అల్పాహారం తర్వాత తానా ప్రతినిధులు సమాజానికి ప్రయోజనం చేకూర్చేందుకు ఉద్దేశించిన వివిధ కార్యక్రమాలను పరిచయం చేశారు. ఇందుకు సంబంధించి పలు వివరాలు వెల్లడించారు. విద్య, ఆరోగ్యం, సాంస్కృతిక అవగాహన పై దృష్టి సారించిన కార్యక్రమాలను హైలైట్ చేశారు.

తానా నాయకులు కృష్ణప్రసాద్ సోంపల్లి, ఫౌండేషన్ ట్రస్టీ యెండూరి శ్రీనివాస్, మంచి కార్యక్రమాల నిర్వహణలో అందరూ భాగస్వాములవ్వాలన్న తలంపుతో ఇలాంటి కార్యక్రమాలను తానా ద్వారా నిర్వహిస్తున్నామని చెప్పారు. తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి తన సందేశంలో ఫౌండేషన్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సేవే ప్రధానంగా తానా చేస్తున్న కార్యక్రమాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో స్వచ్ఛంద సేవకుల స్పందనను ప్రశంసించారు. మురళీ పసుమర్తి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, రమేష్‌బాబు తల్లం, చాంద్, గోపి నెక్కలపూడి, సురేష్ దోనేపూడి, రామకృష్ణ కొల్లా, సురేష్ దగ్గుబాటి, కృష్ణ నావాల, వేణు కున్నమనేని, శ్రీనివాస్ కంతేటి, రమణ తిరువీధి, ఔత్సాహిక మహిళా రన్నర్లు, వాలంటీర్‌లు పాల్గొన్నారు.




Mansfield
RUN FOR GRACE, SCREEN FOR LIFE.


TANA
RUN FOR GRACE


MANSFIELD
Mansfield

# ఏసియా ఫెస్ట్ బోట్ రేస్‌లో తానా

నార్త్ కరోలినా ఏసియా ఫెస్ట్‌లో భాగంగా సెప్టెంబర్ 28వ తేదీన నిర్వహించిన బోట్ రేస్‌లో తానా ర్యాలీ చాప్టర్ సభ్యులు పాల్గొన్నారు. ఏసియన్ ఫోకస్ ఆఫ్ నార్త్ కరోలినా ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఏసియా ఫెస్ట్ బోట్ రేస్‌లో తానా ర్యాలీ చాప్టర్ గత 5 సంవత్సరాలుగా పాల్గొంటూ వస్తుంది. చుట్టుపక్కల పట్టణాలైన క్యారీ, మోరిస్విల్ మేయర్లు, ఫస్ట్ రెస్పాండెర్స్ మరియు చార్లెట్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ నుంచి హేమాహేమీలు పాల్గొన్న ఈ బోట్ రేస్‌లో పోటాపోటీగా తానా ర్యాలీ చాప్టర్ సభ్యులు పాల్గొనడం విశేషం. తానాలో ముఖ్య భాగమైన టీమ్ స్క్వేర్ అందిస్తున్న సామాజిక సేవలకు ఈ బోట్ రేస్‌ని అంకితం చేస్తూ అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

సెప్టెంబర్ 28, శనివారం రోజున నిర్వహించిన ఈ బోట్ రేస్ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. హెల్త్ ఫెయిర్, ఫుడ్ స్టాల్స్‌ను కూడా ఏసియా ఫెస్ట్‌లో భాగంగా ఏర్పాటు చేశారు. ఒకపక్క ప్రవాసులు ఛీర్ చేస్తుండగా మరోపక్క తానా ర్యాలీ చాప్టర్ సభ్యులు అత్యంత








ఉత్సాహంగా బోటింగ్ చేశారు. ట్రూవాల్ రియాల్టీ నుంచి లక్ష్మి నరేశ్ కొనరాజు వీరికి స్పాన్సర్ చేసి మద్దతుగా నిలిచారు. అలాగే భారత్ కేఫ్ నుంచి చారి కంబర, మహేష్ సుంకు భోజనాలు అందించారు.

తానా అపలాచియన్ ప్రాంత సమన్వయకర్త రాజేష్ యార్లగడ్డ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే టీమ్ స్క్వేర్‌కి మద్దతుగా ఈ బోట్ రేస్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, బోట్ రేస్ లీడ్ చేసిన తానా బోట్ టీమ్ కెప్టెన్ రఘు వాడుకని అభినందించారు.

ఈ కార్యక్రమంలో తానా టీమ్ స్క్వేర్ ఛైర్మన్ కిరణ్ కొత్తపల్లి, తానా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేని, చార్లెట్ నుంచి వచ్చి ఈ బోట్ రేస్‌లో పాల్గొన్నారు. ర్యాలీ సిటీ టీమ్ స్క్వేర్ ఛైర్ ప్రవీణ్ తాతినేని ఈ కార్యక్రమానికి లాజిస్టిక్స్ విషయంలో సహాయం చేశారు. తానా బోట్ రేస్‌లో పాల్గొని విజయవంతం చేసిన ర్యాలీ వాసులకు, ఎప్పటిలానే ఈ కార్యక్రమానికి కూడా వెన్నుదన్నుగా నిలిచిన తానా ర్యాలీ టీమ్‌కి,

వాలంటీర్స్‌కి, స్పాన్సర్స్‌కి- ఇలా ప్రతి ఒక్కరికీ తానా అపలాచియన్ ప్రాంత సమన్వయకర్త రాజేష్ యార్లగడ్డ ధన్యవాదాలు తెలియజేశారు.



# న్యూ ఇంగ్లాండ్‌లో తానా దీపావళి వేడుకలు

తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం అమెరికాలోని అతి చిన్న రాష్ట్రం అయిన 'రోడ్ ఐలాండ్'లో అతి పెద్ద దీపావళి వేడుకల్ని నిర్వహించింది తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా, ఉత్సాహభరితమైన, సంతోషకరమైన దీపావళి వేడుకలను నిర్వహించింది. ఈ సంవత్సరం దీపావళి ఈవెంట్, రోడ్ ఐలాండ్ నడిబొడ్డున నిర్వహించబడి న్యూ ఇంగ్లండ్ అంతటా సందర్శకులను ఆకర్షించింది. కాంతి, సంగీతం మరియు సంప్రదాయం యొక్క ప్రకాశవంతమైన ప్రదర్శనలో విభిన్న సాంస్కృతిక నేపథ్యాలు కలిగిన కార్యక్రమాలుతో న్యూ ఇంగ్లాండ్ నలువైపుల నుంచి వచ్చిన కుటుంబాలుతో ప్రాంగణం అంతా కళకళలాడింది.

దీపావళి చీకటిపై కాంతి మరియు చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుంది. రోడ్ ఐలాండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఉత్సాహభరితమైన కవాతు, ప్రత్యక్ష సాంస్కృతిక ప్రదర్శనలు, సాంప్రదాయ భారతీయ నృత్యాలు, సంగీతం మరియు బాణాసంచా



యొక్క గొప్ప ప్రదర్శనతో సహా అద్భుతమైన కార్యక్రమాలు జరిగాయి. సందర్శకులు ప్రామాణికమైన భారతీయ వంటకాలను ఆస్వాదించడానికి, చేతితో తయారు చేసిన చేతిపనులతో కళాకారుల స్టాల్స్‌ను బ్రౌజ్ చేయడానికి, దీపావళి సంప్రదాయ ఆచారాలలో పాల్గొనడానికి (చిన్న నూనె దీపాలు) మరియు స్వీట్లు పంచుకోవడానికి స్వాగతం పలికారు.

తానా న్యూ ఇంగ్లాండ్ నాయకులు, అమెరికన్





స్కూల్ కమిటీ సభ్యులు కృష్ణప్రసాద్ సోంపల్లి, తానా ఫౌండేషన్ ట్రస్టీ నాయకులు యెండూరి శ్రీనివాస్, సభికులందరికి అభివాదం తెలుపుతూ స్వాగతించారు, మన నేపథ్యాలు, నమ్మకాలు లేదా భేదాలతో సంబంధం లేకుండా మనం చేతులు కలిపితే ఎలాంటి చీకటినైనా అధిగమించవచ్చని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుంది. ఐక్యత మన గొప్ప బలం. ఐక్యత యొక్క చిహ్నం కోసం ఈ పండుగ అందరం కలిసి జరుపుకోవాలని, ఒకరికొకరు అండగా ఉండాలని, ఒకరినొకరు సహాయం చేసుకోవాలని ఈ పండుగ మనకు బోధిస్తుంది అని సభను ఉద్దేశించి ప్రసంగించారు. తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి తన సందేశంలో ఐక్యత మన ఎదుగుదలకు పరమావధి అన్నారు, తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం మన సంస్కృతి  కార్యక్రమాలని ఎప్పుడూ ప్రోత్సహిస్తుంది అని పేర్కొన్నారు.

రోడ్ ఐలాండ్ రాష్ట్ర స్థానిక అధికారులు హాజరయ్యారు, దీపావళి కమ్యూనిటీకి తీసుకువచ్చే సాంస్కృతిక గొప్పతనాన్ని, వైవిధ్యం మరియు సమగ్రతను జరుపుకోవడానికి రోడ్ ఐలాండ్ యొక్క నిబద్ధతను నొక్కిచెప్పారు. ఈవెంట్ యొక్క విజయం రోడ్ ఐలాండ్  యొక్క స్వాగతించే స్ఫూర్తికి, సాంస్కృతిక అవగాహనను పెంపొందించడానికి దాని అంకితభావానికి నిదర్శనం. తానా న్యూ ఇంగ్లాండ్ నాయకులు ఈ వార్షిక దీపావళి వేడుకను రోడ్ ఐలాండ్‌కు ఒక హాల్‌మార్క్ ఈవెంట్‌గా మార్చాలని భావిస్తున్నారు. ప్రతి సంవత్సరం మరింతమంది సందర్శకులను ఆకర్షించేలా యునైటెడ్ స్టేట్స్‌లో దీపావళి ఉత్సవాలకు రోడ్ ఐలాండ్‌ను కూడలిగా ఏర్పాటుచేయాలని భావిస్తున్నారు. అందర్నీ కలపటంలో సఫలీకృతం అయినందుకు తానా న్యూ ఇంగ్లాండ్ నిర్వాహకులను అందరు అభినందించారు. తానా న్యూ ఇంగ్లాండ్ నాయకులు వాలెంటరీలకు, స్పాన్సర్స్‌కు, వివిధ ప్రదేశముల నుంచి వచ్చిన కుటుంబాలకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ. వచ్చిన ప్రతి కుటుంబానికి స్వీట్లు పంచిపెట్టారు.

# గాయకుడు మనోను ఘనంగా సత్కరించిన తానా

ప్రముఖ నేపథ్య గాయకుడు మనో భారతదేశంలోని సీనియర్ కళాకారుల సంక్షేమానికి విశేషమైన సేవ లందిస్తున్నందుకు తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం ఘనంగా సత్కరించింది. పెద్ద సంఖ్యలో ఉత్సాహ భరితమైన ప్రేక్షకులు హాజరైన ఈ ఈవెంట్‌లో మనోపై ప్రేమ, ప్రశంసలు వెల్లువెత్తాయి, కేవలం అతని సంగీత ప్రతిభకు మాత్రమే కాదు, వినోద పరిశ్రమలో సవాళ్లను ఎదుర్కొంటున్న వృద్ధ కళాకారులకు రాజీ లేని మద్దతు ఇస్తున్న మనోను ప్రశంసించారు.

కళాకారులను సన్మానించటంలో తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం ఎప్పుడూ ముందుంటుంది, గతంలో బహుభాషా నేపథ్య గాయకుడు రామకృష్ణ సంగీత రంగానికి చేసిన సేవలను గుర్తించి ఆయనకు ప్రతిష్టాత్మక 'గానకళా సార్వభౌమ' అవార్డును అంద జేశారు.

తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం నాయకులు, కృష్ణప్రసాద్ సోంపల్లి, శ్రీనివాస్ యెండూరి ప్రశంసా పత్రాన్ని అందజేస్తూ, మనో నిస్వార్థ సేవలందించారని, సీనియర్ కళాకారుల అభ్యున్నతికి ఆయన చేపట్టిన పలు కార్యక్రమాలను కొనియాడారు.



తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి తన సందేశంలో గాయకుడు, నటుడు, నిర్మాత, వాయిస్ డబ్బింగ్ ఆర్టిస్ట్, మ్యూజిక్ కంపోజర్ మనోను, కీర్తి శేషులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారు తమ్ముడు అని ఆప్యాయంగా పిలిచేవారు అని గుర్తు చేశారు.

గాయకుడు మనో, తన ప్రతిస్పందనగా, గౌరవాన్ని వినమ్రంగా గుర్తించి, సీనియర్ కళాకారుల కోసం తాను చేస్తున్న కృషి వారికి తెలిపే కృతజ్ఞతతో కూడినదని అన్నారు. 'వారు నాలాంటి వ్యక్తులకు మార్గం సుగమం చేసిన దిగ్గజాలు. వారు గౌరవంగా జీవించేలా చూడటం మా కర్తవ్యం అని నేను నమ్ము తున్నాను,' అన్నారు.





# రతన్ టాటాకు తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం ఘన నివాళులు

భారతదేశంపై చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి రతన్ టాటా భారతదేశ పారిశ్రామిక నిర్మాణానికి కీలకమైన స్తంభం మాత్రమే కాదు, దాతృత్వం, వినయం మరియు మానవత్వానికి చిహ్నం. అతని ప్రగాఢ ప్రభావం ఆటోమోటివ్, స్టీల్, ఐటి, హాస్పిటాలిటీ, ఎడ్యుకేషన్‌తో సహా పలు రంగాలలో విస్తరించింది, అతన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యంత గౌరవనీయమైన వ్యాపార నాయకులలో ఒకరిగా చేసింది.

అతని అసాధారణ వారసత్వాన్ని పురస్కరించుకుని, అక్టోబర్ 20న తానా న్యూ ఇంగ్లాండ్ విభాగం సంతాపసభ నిర్వహించింది, ఇక్కడి వివిధ ఐటీ నేతలు, వ్యాపారవేత్తలు కలిసి తమ నివాళులర్పించి, అద్భుతమైన రతన్ టాటా జీవితాన్ని కొనియాడారు.

రతన్ టాటా నాయకత్వం టాటా గ్రూప్‌ను నైతికత, సామాజిక బాధ్యత మరియు స్థిరమైన వృద్ధి సూత్రాలకు కట్టుబడి ప్రపంచ సమ్మేళనంగా మార్చింది. తన దాతృత్వం ద్వారా విద్య, ఆరోగ్య సంరక్షణ, గ్రామీణాభివృద్ధిలో లక్షలాది మంది భారతీయుల జీవితాలను మెరుగుపరచాలనే అతని లోతైన నిబద్ధత రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

అతని వ్యాపార చతురతకు అతీతంగా, టాటా యొక్క వినయం, కరుణ, సాంఘిక సంక్షేమం పట్ల అంకితభావం అతనిని భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రియమైన వ్యక్తిగా మార్చింది.

తానా నాయకులు, అమెరికా స్కూల్ కమిటీ సభ్యులు సోంపల్లి కృష్ణ ప్రసాద్, యెండూరి శ్రీనివాస్, రావు యలమంచిలి ఈ సభలలో పాల్గొన్నారు.

తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి తన సందేశంలో పరోపకారం కోసం వ్యాపార దృక్పథాన్ని కలిగి ఉన్న రతన్ టాటా, తన ఆదాయంలో 66% పేదలకు విరాళంగా ఇచ్చి దాతృత్వానికే దాతృత్వం నేర్పిన మహోన్నత వ్యక్తి అని శ్లాఘించారు.

ఉప్పు నుండి ఉక్కు వరకు ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన మహనీయుడు రతన్ టాటా అని ప్రతి ఒక్కరు ఒకే స్వరంతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విజయ్ బెజవాడ, రాజేందర్ కల్వల,వేణు దొడ్డా, శ్రీనివాస్ రెడ్డి ఏరువ, శేషుబాబు కొణతం, నవీన్ రుద్ర, వేణు గండికోట, ప్రవీణ్ జయరావు, హనుమంత్ పంచినేని, ప్రసాద్ అనేమ్, శ్యామ్ సింగరాజు, రామరాజు, సుధాకర్, రుద్ర, శ్రీనాథ్, మురళి ముద్దాడ, సుజన్ నందమూరి, కిరణ్ అడునూతల, రాజా ఉపాధ్యాయుల, సతీష్ చీపురుపల్లి తదితరులు పాల్గొన్నారు.

ఈ గంభీరమైన సమావేశానికి ముగింపుగా గోపి నెక్కలపూడి, రతన్ టాటా వ్యాపార సరళి, దయ, అతని దృష్టి రాబోయే రోజులలో మనకు స్ఫూర్తినిస్తుంది అని శ్లాఘించారు.





# వెన్నెల్లో ఆడపిల్ల

## యండమూరి వీరేంద్రనాథ్

**15**

ఆరోజు పదకొండో తారీఖు. రేవంత్‌కి ఆ అమ్మాయి ఓ నెల గడువిచ్చింది. పదమూడో తారీఖు సాయంత్రం అయిదింటిలోపు కనుక్కోలేకపోతే ఓడిపోయినట్టే. రెండ్రోజుల్నుంచీ ఫోన్ రాకపోవటంతో అతడికి కంగారుగా ఉంది. గడువు పూర్తయిపోతోందని కాదు. దానికింకా రెండు రోజులుంది. అయితే అతడు ఢిల్లీ వెళ్లవలసింది ఆరోజే.

***జరిగిన కథ***

వార్తాపత్రికల్లో పతాకశీర్షికలతో రేవంత్ హిప్నాటిజమ్ గురించిన వార్తలు వస్తాయి. రేవంత్ తన ఉద్యోగానికి రాజీనామా చేయాలనుకుంటాడు. రేవంత్‌ని బ్లయిండ్ ఫోల్డు ఆడమని సలహా ఇస్తుంది వెన్నెల్లో ఆడపిల్ల. బ్లయిండ్ ఫోల్డులో రేవంత్ నెగ్గుతాడు. జేమ్స్ పెళ్లి చేసుకుంటానని చెప్తాడు రేవంత్‌తో. వెన్నెల్లో ఆడపిల్ల ఎవరో తెలుసుకోవడానికి కంప్యూటర్ టెక్నాలజిస్ట్ పండిత పిచ్చయ్యశాస్త్రిని కలుస్తారు రేవంత్, జేమ్స్. జేమ్స్, సులోచన పెళ్లి చేసుకుని రిసెప్షన్ ఇస్తారు. రిసెప్షన్‌లో జేమ్స్ మనస్తత్వం గురించి చెప్తాడు రేవంత్, సులోచనకి. అదేరోజు రాత్రి జేమ్స్‌తో తనే వెన్నెల్లో ఆడపిల్లనని అబద్ధమాడుతుంది సులోచన. తట్టుకోలేకపోతాడు జేమ్స్. రేవంత్ చెప్పిన ఫిలాసఫీ ననుసరించి జేమ్స్‌ను తన దారిలోకి మళ్లించుకుంటుంది సులోచన.

రెండ్రోజులు ఉంది కదా అని తీరిగ్గా ఆలోచించ టానికి వీల్లేదు. సాయంత్రం అయిదింటికి విమానం. మరుసటి రోజు ఢిల్లీలో గేమ్ ఆడి, పదమూడో తారీఖు మధ్యాహ్నం బయలుదేరితే తిరిగి వచ్చేసరికి సాయంత్రం నాలుగవ్వొచ్చు, అయిదవ్వొచ్చు. వచ్చే సరికి అయిదవుతే గడువు పూర్తయి, ఓడిపోయినట్టే. ఇంకోలా చెప్పాలంటే ఈ ఒక్కరోజు మాత్రమే... అదీ సాయంత్రం వరకే టైమ్ ఉందన్నమాట. ఈలోపులో ఆమె పూర్తి పేరూ, టెలిఫోన్ నెంబరూ, అడ్రసూ కనుక్కోవాలి. కనుక్కోలేకపోయినా పెళ్లి జరగవచ్చు కానీ, ఆమె దృష్టిలో తను తెలివిహీనుడుగా మిగిలి పోతాడు.

పదకొండయినట్టు గడియారం గంటలు కొట్టడం ప్రారంభించింది. విమానాశ్రయానికి నాలుగు న్నర లోపులో చేరుకోవాలి. అంటే ఇంకా ఆరుగంటలు కూడా లేదు.

ఇంకా ఫోన్ రాలేదేం?

తను ఢిల్లీ వెళ్లబోతున్నట్టు చెప్పిన సంగతి మర్చి పోయిందా? లేక తనని పూర్తిగా ఓడగొట్టాలని ఈ చివరి రోజుల్లో ఫోన్ జేయడం మానేసిందా?

అతడిని ఆశానిరాశల మధ్య మరింత ఊగించడం ఇష్టం లేనట్టు ఫోన్ మ్రోగింది.

ఆమె!

"హల్లో!"

"ఏమయ్యారు ఇన్నాళ్లూ మీరు?"

ఆమె అట్నుంచి నవ్వింది. "చిన్న ప్రోబ్లం..."

అతడు కంగారుగా, "ఏమిటి?" అని అడిగాడు.

అదే నవ్వుతో, "తరువాత చెప్తాలెండి. కలుసు కొన్నాక," అంది.

"నేనీరోజు ఢిల్లీ వెళ్తున్నాను. తెలుసా?"

"తెలుసు."

"మళ్లీ వచ్చేది ఎల్లుండే."

"అవును."

"ఎల్లుండే మన ఆఖరిరోజు."

"అవును, అందుకే ఇది ఆఖరి ఫోన్."

ఒక్కసారి అతడు కంగారుపడి, "ఎలా మరి?" అన్నాడు.

"ఇన్ని సూచన్లు ఇస్తున్నా ఊరుకొని, చివరికి వచ్చేసరికి 'ఎలా మరి' అంటే నేనేం చెప్పను?"

"అన్నీ తప్పుడు సూచన్లు ఇస్తే ఎలా కను క్కునేది?"

"దానికి సమాధానం కూడా చెప్పాను. నాక్కావల సింది లెక్కల మాస్టారు కాదు. అన్నీ సరిగ్గా చెప్తే రెండో క్లాసు కుర్రవాడు కూడా లెక్క కడతాడు."

"ఇప్పుడు ఎక్కణ్ణుంచి చేస్తున్నారు ఫోన్?"

"ఒక పెద్ద హోటల్ రూమ్ నుంచి."

"హోటల్ నుంచా?"

"అవును రోజులు దగ్గర పడుతున్నాయి కదా. స్నేహితురాళ్లకి పార్టీ ఇస్తున్నాను."

అతడు అర్థంకాక, "దేనికి రోజులు దగ్గర పడు తున్నాయి?" అని అడిగాడు.

"మనం కలుసుకున్నాక ఇక ఎలాగూ వాళ్లని వదిలిపెట్టేయాలి కదా. అందువలన పార్టీ ఇమ్మని బలవంతం చేసేరు."

"ఏ హోటల్లో?" క్యాజువల్‌గా అడిగాడు. ఆమె బుట్టలో పడుతుందేమో అని చీకట్లో చిన్న బాణం.

"ఆశ దోశ అప్పడం. చెప్పను."

"అయితే ఎలా కనుక్కోవటం?"

"రెండ్రోజులు ఓపిక పట్టండి. నేనే స్వయంగా మీ దగ్గరికి వస్తాను."

"అయితే ఇంకే హింటూ చెప్పరా?"

ఆమె ఒక క్షణం మౌనంగా ఊరుకొని, "పిచ్చి పిచ్చి ఆలోచన్లు ఏవీ చెయ్యకుండా నిజాయితీగా నేను చెప్పినట్టు చేస్తారా?" అని అడిగింది.

అతడు హుషారుగా ముందుకు వంగి, "చెప్పండి చేస్తాను," అన్నాడు.

"ప్రామిస్."

"ప్రామిస్."

"హోటల్లో పార్టీ జరుగుతోంది. మధ్యలో నాన్న గారెందుకో వెంటనే రమ్మన్నారు. నేను ఇప్పుడే హోటల్

నుంచి బయల్దేరి తిన్నగా ఇంటికి వెళ్తున్నాను. అక్కడ అయిదు నిముషాలు ఉండి, ఇంటి నుంచి తిరిగి లంబంగా బయల్దేరి తిన్నగా నెహ్రూ బొమ్మ దగ్గరికి వస్తున్నాను. మొత్తం ఈ ప్రయాణమంతా కార్లో గంటకి నలభై మైళ్ల వేగంతో చేస్తాను. మీరు సరిగ్గా అయిదు నిముషాల తరువాత బయల్దేరి అదే వేగంతో వస్తే నెహ్రూ బొమ్మకి అట్నుంచి మీరూ, ఇట్నుంచి నేనూ ఒకేసారి చేరుకుంటాం."

"ఇద్దరం ఒకే దూరం ప్రయాణం చేస్తామన్న మాట!"

"పెద్ద బాలశిక్ష చదివిన కుర్రవాడెవరయినా ఆ సంగతి చెప్పగలడనుకుంటాను."

రేవంత్ మొహం ఎర్రబడింది.

"సరే, తరువాతేమిటి చెప్పండి?" అన్నాడు.

"నెహ్రూ బొమ్మ నుంచి తిరిగి నేను హోటల్ పార్టీకి వెళ్లిపోతాను. కారు డ్రైవింగ్‌లో ఎక్స్‌పర్ట్ అన్న గర్వం మీకు ఉన్నదికదా! నన్ను పట్టుకోగలరేమో చూద్దాం. బహుశా ఇదే మీకు ఆఖరి ఛాన్సు అవుతుంది. పోతే మీరు ట్రిక్కులు ఏమీ ప్లే చేయకుండా గంటకి 40 మైళ్ల స్పీడ్‌లోనే రావాలి. ముందు వస్తే మాత్రం ఛస్తే ఒప్పుకోను. మన రేసు ఆ బొమ్మ దగ్గిర నుంచే మొదలవ్వాలి. మనం బయలుదేరే కిలో మీటర్లన్ని పూర్ణ సంఖ్యలు."

అతడికి ఆమె చివరి వాక్యం అర్థం కాలేదు. అయినా దాన్ని గురించి అంతగా పట్టించుకోలేదు. ఆమెని కలవబోతున్నానన్న సంతోషంలో అతడి మనసు విహంగంలా ఎగురుతోంది. కారు డ్రైవింగ్‌లో తనకి ధీటు రాగలిగేవారు ఎవరూ లేరని అతడికి తెలుసు.

"సరీగ్గా అయిదు నిముషాల తరువాత బయలు దేరుతున్నాను," అన్నాడు.

"విష్ యూ ఆల్ ది బెస్ట్," అని ఫోన్ పెట్టేసింది.

అతడు ఈసారి ఏ మోసమూ చెయ్యదలచుకోలేదు. సరిగ్గా అయిదు నిముషాల తరువాతే బయలుదేరాడు. ఆఫీసు నుంచి నెహ్రూ బొమ్మ ఇరవై మూడు కిలోమీటర్లు. ఆ దూరం కవర్ చేయటానికి గంటకి నలభై కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేస్తే ఎంత కాలం పడుతుందో వాచీ చూసుకుని, సరిగ్గా అదే సమయానికి చేరుకొనేలా డ్రైవ్ చేయసాగేడు. ఎక్కడైనా బ్రేక్ వెయ్యవలసి వస్తే ఆ టైమ్ గుర్తుంచుకుని వేగం హెచ్చిస్తూ తగ్గిస్తూ సగటు వేగం లెక్కకట్టేడు.

అతడు ఇట్నుంచి వెళ్లే సమయానికి అట్నుంచి ఓ కారు వస్తోంది. అది నల్లటి ఫియట్. అందులో అమ్మాయి ఆకారం అస్పష్టంగా కనిపిస్తుంది. రేవంత్ కారు ముందు ఇంకో జీప్ ఉండటం చేత రేవంత్ కారుని ఆ అమ్మాయి చూసే వీలులేదు.

రేవంత్ ఊపిరి బిగపట్టాడు.

శిలావిగ్రహానికి అటు ఇటుగా వస్తూ రెండు కార్లూ దగ్గిరయ్యాయి.

విగ్రహం చాటు నుంచి రేవంత్ కారు పక్కకి రాగానే ఫియట్‌లో ఉన్న అమ్మాయి దాన్ని గమనించి, ఒక్కసారి స్పృహలోనికి వచ్చినట్టు గేరుమార్చి సర్రున కోస్తూ, నెహ్రూ బొమ్మని చుట్టి దూసుకుపోయింది. అలా తిప్పడంలో ఆమె ట్రాఫిక్ రూల్స్‌నీ, ఎదురుగా వస్తున్న వాహనాలనీ లెక్కచేయలేదు.

ఇది ఊహించని రేవంత్ కంగారుపడినా, క్షణంలో తేరుకుని తన కారుని కూడా అదే వేగంతో తిప్పేడు. కీచుమన్న టైర్ల ధ్వనిలో పోలీస్ విజిల్ ధ్వని కలిసిపోయింది. ధనస్సు నుంచి వెలువడిన బాణంలా అతడి కారు గాలిలోకి దూకింది.

రేస్ మొదలయ్యింది. కళ్లప్పగించి చూస్తున్న ట్రాఫిక్ కానిస్టేబిల్స్‌ని దాటుకొని రెండు కార్లూ పరుగెత్తసాగినయ్. పంటి క్రింద పెదవిని నొక్కిపట్టి ఎదురు కారుకేసి చూస్తూ అతడు డ్రైవ్ చేస్తున్నాడు. గాలి రివ్వున కొడుతుంది.

ఇదే ఆఖరి ఛాన్సనీ, ఇప్పుడు కనుక్కోలేకపోతే ఇక కనుక్కోవటం అన్న ప్రశ్నే లేదనీ అతడికి తెలుసు.

కారు నెహ్రూ బొమ్మ చుట్టూ గిర్రున తిరుగుతున్నప్పుడు కెమేరా క్లిక్ అయినట్టు క్షణంలో వెయ్యవ వంతు ఆమె అతడి కంటపడింది. అయితే ఆకాశంలో

మెరుపు మెరిసినట్టు మెదడులో ఆ బొమ్మ నిక్షిప్తం కాకముందే పుత్తడిబొమ్మలాటి ఆ ఆకారం అదృశ్య మైంది.

మొహం పూర్ణచంద్రబింబమా? కాదేమో. మెలికలు తిరిగిన గోదారి మీద పాపికొండల సాయం సంధ్య నీడ పడినట్టు, గడ్డం వంపులో ఛాయ. కళ్లు కంజాతదళాలా? కావేమో. చూడగానే చప్పున తిప్పు కున్న ఆ నయనాలకి ఏ హరిణి తుషార మేఘోత్త రీయాన్ని కనురెప్పలుగా అద్ది అరువిచ్చిందో! విప్లవ రచయిత అన్నట్టు ముక్కు సంపెంగా? కాదేమో. తపోభంగ కార్యార్థమై ఇంద్రుడే పంపగా వచ్చిన అప్సరస నృత్యం చేస్తుండగా, ఋషి మీదకు విల్లు ఎక్కుపెట్టిన మన్మధుడు తానే ఆ అందగత్తె అందానికి మైమరచి చెరుకు వింటిని మరింత వంచితే ఆ వంపు వచ్చి ఈమె ముక్కున అమరిందేమో!

స్పష్టమైన ఆకృతిని ఆలోచన అస్పష్టం చేస్తుంది. ఎంత గుర్తు తెచ్చుకుందామన్న ఓ మనుహరమైన శిల్పం గుర్తొస్తుందే తప్ప ఆకారం గుర్తు రావడంలేదు.

ఆలోచనలతోనే అతడు డ్రైవ్ చేస్తున్నాడు. ముందు వెళ్తున్న కారు అందటంలేదు. అతడు రెండు చేతులతోనూ స్టీరింగు పట్టుకుని, ఏకాగ్రతనంతా చూపుల్లోకి వంపుకుని ఆమెని అందుకోటానికి ప్రయత్నం చేస్తున్నాడు. వెనుక అద్దాలకి కట్టిన తెరల్లోంచి ఆమె జడలో పూలు కనిపిస్తున్నాయ్.

డ్రైవ్ చెయ్యటానికి తను పడినంత కష్టం ఆమె పడడంలేదని అర్థమవుతుంది. ట్రాఫిక్‌ని చాలా చులాగ్గా తప్పించుకుపోతుంది. అతడికి పంతం హెచ్చింది. నూరు కిలోమీటర్ల వేగంతో సునా యాసంగా వాహనం నడపగలడనే పేరు ఉంది. అందులోనూ అతడిది కొత్త అంబాసిడర్ కారు.

అప్పుడు తెలిసింది తనెందుకు వెనుకబడు తున్నాడో.

ఆమెది చిన్న ఫియట్. తనది ఆకారంలో పెద్ద దయిన అంబాసిడర్. అందుకే ఆమె ఈ చిన్నవీధిని ఎన్నుకొంది. ట్రాఫిక్ ఇలా ఉంటే నాలుగు గంటలు ప్రయాణం చేసినా ఆమెని తను అందుకోలేడు. ఆమె



తెలివి చూస్తే ముచ్చటేసింది. అయితే అంతలో ఇంకో అనుమానం వచ్చింది. ఈమె మరింత ఇరుకు దారిని ఎందుకు ఎన్నుకోలేదు? అలాటి దారిలో వెళితే ఒక్క నిమిషంలో తన కన్ను గప్పవచ్చుగదా? అలా వెళ్లలేదూ అంటే- అమెని తానలా వెంటాడటం ఆమెకి సరదాగా ఉందన్నమాట.

టైమ్ చూసుకున్నాడు. పన్నెండు. విమానా శ్రయానికి వెళ్లటానికి కొద్ది టైమ్ మాత్రమే ఉంది..

మరో అయిదు నిముషాలు గడిచినయ్. రెండు కార్లూ టాంక్‌బండ్ వైపు వెళుతున్నాయ్. రేవంత్ పెదాలపై చిరునవ్వు కదలాడింది. ఆమె ఎంత వేగంగా వెళ్లినా, తన కారు వేగం ముందు ఆ పాత మోడల్ పనికిరాదు. పెట్రోలు చూసుకున్నాడు. ఫుల్‌గా ఉంది. కారు టాంక్‌బండ్ దగ్గరకు చేరుకుంది.

అయితే బండ్ పైకి చేరుకున్న తరువాత ఆమె కారు కనబడకపోవడంతో కంగారుపడ్డాడు. బండ్ క్రిందుగా మరో దారి ఉంది. రెండు దార్లూ సమాంతరంగా పయనించి అటు చివర మళ్లీ కలుస్తాయి. క్రింది దారి లారీల కోసం నిర్మించబడింది. ఆ రోడ్డు మీద ఆమె కారు చూసి స్థిమితపడ్డాడు.

రెండు కార్లూ రెండు రోడ్లు మీదా ఒకే దిశలో సమాతరంగా, సమానమైన వేగంతో వెళ్తున్నాయి. కాస్త నడిచాక దారుల మధ్యలో చెట్లు ఎత్తుగా ఉన్నాయి. వాటి అవతల కారు కనిపించటం లేదు.

రేవంత్‌కి అప్పుడో అనుమానం వచ్చింది. తన కారు వేగం సంగతి తెలిసిన ఆ అమ్మాయి ముందుకు కొనసాగుతుందా? ఆ చెట్ల చాటున ఆగి, తన కారు ముందుకు సాగగానే వెనక్కి వెళ్లిపోతుందా? అసలే తెలివైన అమ్మాయి...!

ఆ ఆలోచన రాగానే సడన్ బ్రేక్ వేశాడు. అంతలోనే ఇంకో అనుమానం.

ఇంటి కప్పుమీద పది కాకులు ఉన్నాయి. తుపాకి పేల్చి ఒక కాకిని చంపితే ఏమీ ఉండవు. ఎగిరిపోతాయని మామూలు వాడు చెప్తాడు. ఒకటి ఉంటుందని కొద్దిగా తెలివైనవాడు చెప్తాడు. తొమ్మిది ఉంటాయని అతితెలివి వాడు చెప్తాడు. జవాబు చెప్పే ముందు తార్కికంగా ఆలోచించాలి..! అన్ని ప్రోబబులిటీసూ చూసుకోవాలి. అలాంటి సమయస్ఫూర్తి ఉన్న అబ్బాయిల్నే అమ్మాయిలు కోరుకుంటారు.

ఈ అమ్మాయి వెనక్కి వెళ్తుందా? ముందుకా?

రేవంత్ కారుని వేగంగా మరింత ముందుకు పోనిచ్చాడు. చెట్టు దాటి మలుపు తిరగ్గానే సడెన్ బ్రేక్ వేసి, పక్కకి తీసి ఆపు చేశాడు. చెట్ల చాటు నుంచి ఆ అమ్మాయి తన కారు వెళ్లిపోవటాన్ని గమనించిందని అతడికి తెలుసు. కారు తాళం వేసి, అట్నుంచి వస్తున్న ఖాళీ టాక్సీని ఆపుచేసి, వచ్చిన దారి వెంటే వెనక్కి పోనిమ్మన్నాడు. అతడి అంచనా కరెక్టయింది.

ఆమె కారు వెనక్కి వెళ్లిపోతోంది.

ఆ కారు వెనుకే టాక్సీని అనుసరించమన్నాడు. ఆ అమ్మాయి తాపీగా కారు నడుపుతోంది. వెనక టాక్సీలో రేవంత్ ఉన్నాడని కలలో కూడా ఊహించ లేదు.

కారు ఆమె పార్టీ ఇస్తున్న ఫైవ్‌స్టార్ హోటల్లోకి ప్రవేశించింది. పెద్ద పెద్ద అరిస్టోక్రటిక్ కుటుంబాల్లో పుట్టిన అబ్బాయిలూ, అమ్మాయిలూ రెస్టారెంట్లలో కాకుండా ఇలా రూమ్స్‌లో పార్టీలు ఇవ్వటం మామూలే. సరీగ్గా రెండు నిముషాల తరువాత రేవంత్ టాక్సీ హోటల్ చేరుకుంది.

రిసెప్షన్ వద్దకు చేరుకుని, "ఎక్స్‌క్యూజ్‌మీ! మిస్ రమ్య పార్టీ ఏ రూమ్‌లోనో చెప్పగలరా?" అని అడిగాడు.

"ఇప్పుడే ఇలా వెళ్లారు సార్!""

"అవును. ఆమే."

"214."

రేవంత్ లిఫ్ట్‌లో రెండో అంతస్తు చేరుకున్నాడు. స్టార్ హోటల్ అవటం వల్ల వరండా నిర్మానుష్యంగా ఉంది. కాళ్ల క్రింద కార్పెట్ మెత్తగా తగులుతోంది. వరుసగా గదులు దాటుకుంటూ 214 ముందు ఆగేడు. వెంటనే తలుపు కొట్టలేదు. తాళంచెవి కన్నం

దగ్గిర చెవి పెట్టి విన్నాడు. "భలే టోకరా ఇచ్చావే రమ్యా!" అంటూందో అమ్మాయి.

నిటారుగా నిలబడి గుండెల్నిండా గాలి పీల్చుకున్నాడు ఒక్క నిముషం ఆగి చటుక్కున హాండిల్ తిప్పి తలుపు లోపలికి తోశాడు.

ఊహించని ఈ హఠాత్ పరిణామానికి గదిలో అమ్మాయిలు నలుగురూ అవాక్కై అతడి వంక చూశారు.

తనని ఇంతకాలం ఆటపట్టించింది ఆ నలుగురిలో ఎవరో రేవంత్‌కి తెలియలేదు. అందంలో మాత్రం ఒకర్నొకరు తలదన్నేట్టు ఉన్నారు. అందరిదీ ఒకే వయసు. ఒకే ఛాయ.

అయితే అక్కడ రేవంత్ తెలివిగా వ్యవహరించాడు. 'నేను నిన్ను కార్లో చూశానులే,' అన్న నమ్మకం కలిగేలా, ఏ అమ్మాయినీ సూటిగా చూడకుండా "హలో రమ్యా" అన్నాడు చిరునవ్వుతో.

నలుగురూ ఒకర్నొకరు చూసుకున్నారు. ఆ గదిలో ఒక్కసారిగా నిశ్శబ్దం అలుముకుంది. తనేదో తప్పు చేసేనని మాత్రం రేవంత్‌కి అర్థమయింది. ఇక లాభం లేదనుకుని, "నిజం చెప్పండి, మీలో రమ్య ఎవరు?" అని అడిగాడు.

నలుగురూ ఒకేసారి 'నేనే' అనేసి, మిగతా ముగ్గురూ అదే మాట అన్నారని గ్రహించి, నాలిక్కరుచుకుని, మళ్లీ నలుగురూ ఒకేసారి, "నేను కాదు," అన్నారు. తరువాత ఒకర్నొకరు చూసుకుని ఫక్కుమన్నారు. రేవంత్ మొహం ఎర్రబారింది.

"నేను కనుక్కుంటాను. కానీ మీ అంతట మీరే చెప్పటం మంచిది."

"రమ్య మాలా మామూలుగా ఉంటే చాలా?" కవ్విస్తున్నట్టు అందో అమ్మాయి. రేవంత్ ఏదో అనబోతూ ఉంటే, టాయిలెట్ రూమ్ హాండిల్ కదిలింది. తలుపు తెరుచుకుంటూ ఉంటే, నలుగురిలో ఒకమ్మాయి చప్పున బాత్రూమ్ దగ్గిరకు వెళ్లి, "బైటకు రాకు రమ్యా. రేవంత్ ఇక్కడే ఉన్నాడు," అని అరిచింది. తెరుచుకోబోతున్న తలుపు వెంటనే మూసుకుపోయింది. తరువాత లోపల లాక్ వేసుకున్న ధ్వని వినిపించింది.

ఆ గదిలో సూదిపడితే వినబడేంత నిశ్శబ్దం వ్యాపించింది. రేవంత్ నిశ్చేష్టంగా నిలబడిపోయాడు. సరిగ్గా పది అడుగుల దూరంలోఉన్న అమ్మాయిని తను కలుసుకోలేకపోతున్నాడు. ఇంత దగ్గిరగా వచ్చి కూడా ఇంత కాలం వెతికిన అమ్మాయిని పట్టుకోలేకపోతున్నాడు.

ఉహూ. తను... తను... ఎలాగైనా సాధించి తీరుతాడు. అలా అనుకుంటూ అతడు మిగతా వారి వంక చూశాడు. నలుగురూ అతడి వైపే చూస్తున్నారు. వాళ్ల కళ్లు అల్లరిగా నవ్వుతున్నాయి.

లోపల ఆ అమ్మాయి కూడా తలుపుకి ఆనుకొని నిలబడి నవ్వుకుంటూ ఉందేమో, ఒక ఊపులో వెళ్లి బాత్రూమ్ తలుపు బద్దలు కొడదామా అన్నంత కసి పుట్టింది. ఏం చేద్దామా అని అతడు ఆలోచిస్తూ ఉండగా ఇంతలో ఒక అమ్మాయి కదిలి, "రేవంత్, ఇక మీరు వెళతారా..." అంది ఇంగ్లీషులో.ఆ కంఠంలో కనబడిన కమేండ్ రేవంత్ అర్థం చేసుకున్నాడు. నిజమే తనకి ఇక్కడ ఉండటానికి హక్కు లేదు. ఎవరిదో ఈ గది.

ఒకసారి నలుగురివైపూ చూసి మౌనంగా అతడు ఆ గదిలోంచి బైటకు వచ్చేసేడు.

అయితే అతడు క్రిందికి వెళ్లిపోలేదు. వరండా చివరికి వెళ్లి ఒక మూలగా నిలబడ్డాడు. ఎన్ని యుగాలైనా ఆ అమ్మాయి బైటకొచ్చేవరకూ అలాగే నిలబడి ఉండటానికి నిశ్చయించుకున్నాడు.

ఈ లోపులో ఆ గది తలుపు తెరుచుకుంది. రేవంత్ ఊపిరి బిగపట్టి మరింత చీకట్లోకి జారుకున్నాడు. ఒక అమ్మాయి తల బైట పెట్టి వరండాలోకి చూసి మళ్లీ తలుపు వేసింది. రేవంత్‌కి లక్ష అనుమానాలు కలిగాయి. తను ఇక్కడ ఉన్నట్టు వాళ్లకి అనుమానం కలిగిందా? లోపల అసలు ఏం జరుగుతోంది? ఈ అమ్మాయిలు ఏం చేస్తున్నారు?

అతడి ఆలోచన్లని భంగపరుస్తూ వెనక అడుగుల చప్పుడు వినిపించింది. నీగ్రోలాంటి వెయిటర్ ఒకడు వచ్చి, “ఏం చేస్తున్నారు ఇక్కడ?” అని అడిగాడు. అతడి కంఠంలో మర్యాద ఒక పాలు తక్కువగా ఉండటం గమనించాడు రేవంత్.

“ఒక స్నేహితుడి కోసం చూస్తున్నాను.“

“మిమ్మల్ని మేనేజరుగారు రమ్మంటున్నారు.“

“ఎందుకు?”

“తెలీదు.”

“ఏమైనా మాట్లాడవలసిఉంటే మీ మేనేజర్ని ఇక్కడికి రమ్మను.”

”గొడవ చెయ్యకండి సార్. మీ అంతట మీరే వస్తే మంచిది,” వెయిటర్ కంఠంలో ఎక్కడా వినయం లేదు.

రేవంత్ గొడవ పెట్టుకోదల్చుకోలేదు. అతడితో కలిసి క్రిందికి వెళ్లాడు. మానేజర్ రూమ్ రిసెప్షన్ వెనగ్గా ఉంది. ముందు తిడదామనుకున్నవాడల్లా రేవంత్‌ని చూసి కంఠంలో మర్యాద తెచ్చుకుని, “మీరు రెండో అంతస్థులో గదికి వెళ్లి అక్కడ అమ్మాయిల్ని వేధిస్తున్నారని ఫోన్ వచ్చింది సార్,” అన్నాడు.

తనని హోటల్‌బైటకు పంపటానికి అమ్మాయిలు ఈ ఎత్తు వేశారని రేవంత్‌కి అర్థమైంది.

మేనేజర్ మొహంలోకి సూటిగా చూసి గంభీరంగా, “రెండో అంతస్థులో తనకోసం ఎదురు చూడమని ఒక బిజినెస్ ఎగ్జిక్యూటివ్ స్నేహితుడు నన్ను ఆహ్వానించాడు. ఎవరినీ డిస్టర్బ్ చేయకుండా నేను వరండాలో నిలబడి ఉంటే మీ వెయిటర్ నాతో అమర్యాదగా మాట్లాడి క్రిందికి లాక్కొచ్చాడు. ఈ విషయమై మీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసి, ఒక ఫోన్ కాల్ ఆధారంగా నన్ను ఇలా నిలదీయటంపై యాభైవేలకి మీమీద పరువునష్టం దావా వెయ్యదల్చుకున్నాను,” అన్నాడు.

అతడు ఆశించినట్టే మానేజర్ మొహంలో భయం కొట్టొచ్చినట్టు కనబడింది. “సారీ సర్! కానీ రూమ్ నెంబర్ 214 నుంచి ఫోనూ...” అంటూ నసిగాడు.

అతడలా తడబడటంతో రేవంత్ విజృంభించాడు. “ఎవరండీ ఫోన్ చేసింది? క్రింది కొచ్చి కంప్లెయింటు చెయ్యమనండి. వ్రాత పూర్వకంగా తీసుకోండి. రమ్మనండి. లేకపోతే మనమే వెళ్దాం. అంతే కానీ ఫోన్లేమిటి,” అది గద్దించాడు.

“అయిందేదో అయిపోయింది. మీరు ‘లాంజ్’ లో కూర్చోండి సార్!“ ”

“” కుదర్దు. రండి 214కి వెళ్దాం. వాళ్లేం చెప్తారో విందాం,” అంటూ లేచాడు. తను వెళ్లిపోయాడన్న విజయగర్వంతో వాళ్లు ఉండగానే ఆ గదిలోకి హఠాత్తుగా ప్రవేశించాలని ఉంది అతడికి. అతడూ, మానేజరూ కలిసి రెండో అంతస్థుకి వచ్చారు. గది లోపల గడియ వేసి ఉంది. మానేజర్ తలుపుకొట్టాడు.

“ఎవరూ?” అని లోపల్నుంచి వినిపించింది.

“మేనేజ్‌మెంట్.”

తలుపు తీసిన ధ్వని. రేవంత్ గోడ వెనగ్గా కనబడకుండా నిలబడ్డాడు. తలుపు తీసిన అమ్మాయి పూర్తిగా తియ్యకుండా అడ్డంగా నిలబడింది.

“ఎవరో అబ్బాయి వచ్చి గొడవ చేశాడని కంప్లెయింట్ ఇచ్చారు మీరు,” అన్నాడు మేనేజర్.

వచ్చింది మేనేజరే అని నిశ్చయించుకుని, “అవును లోపలికి రండి,” అంటూ పక్కకి తప్పుకుంది. మానేజరు లోపలికి వెళ్తూంటే హటాత్తుగా పక్కనుంచి ముందుకొచ్చి అతడి వెనుకే తనూ ఒక్క అడుగులో గదిలో ప్రవేశించాడు రేవంత్. కనురెప్పపాటు కాలంలో ఇది జరిగిపోయింది.

చీకట్లోంచి అతడు అంత అకస్మాత్తుగా రావటాన్ని ఊహించని ఆ అమ్మాయి బిత్తరపోయింది. రేవంత్ సన్నగా నవ్వి ముందుకు అడుగు వేశాడు. గదిలో అమ్మాయిలందరూ వారివంకే చూడసాగేరు.

“మేడమ్, మీ రూమ్‌కి వచ్చి డిస్టర్బ్ చేసిన అబ్బాయి ఈయనేనా?” అడిగాడు మానేజరు.

“మైగాడ్, కాదండీ,” ఒక అమ్మాయి నమ్రత నిండిన కంఠంతో అంది. రేవంత్ పక్కలో బాంబు పడ్డట్లు అదిరిపడ్డాడు ఆ జవాబుకి.

"ఎవరో నల్లగా రౌడీలా ఉన్నాడు. తలుపు కొట్టి 'రావొచ్చా' అని అడిగాడు. భయపడి మీకు ఫోన్ చేశాం," అంది. మరో అమ్మాయి రేవంత్ వైపు ఆరాధనగా చూస్తూ, "ఈయనలాంటి అబ్బాయి అయితే మీకెందుకు ఫోన్ చేస్తాం?," అంది అల్లరిగా.

అమ్మాయిలందరూ తనని ఏడిపిస్తున్నారని అతడికి అర్థమైంది. ఎంత సీరియస్‌గా ఉందామని ప్రయత్నించినా వాళ్ల మొహాల్లో నవ్వు కనబడుతూనే ఉంది. అయితే అతడు దాన్ని పట్టించుకోలేదు. టాయిలెట్‌లోకి తొంగి చూశాడు. ఖాళీగా ఉంది.

అతడు అలా చూడడం గమనించి, "మీరు టాయిలెట్కి వెళ్తారా? వెళ్తే మాకు అభ్యంతరం లేదు" అంది మరో అమ్మాయి. నమిలి తినెయ్యాలన్నంత కోపం వచ్చింది. బలవంతం మీద అణచుకున్నాడు.

"సారీ మేడమ్" అంటూ మానేజర్ రేవంత్ వైపు తిరిగి "సారీ సర్, మీరు మీ మిత్రుడి కోసం కారిడార్లో వెయిట్ చెయ్యండి. షల్ ఐ సెండ్ కాఫీ ఫర్ యూ..." అని మర్యాదగా అన్నాడు. రేవంత్ అతడి మాటలు వినటం లేదు, ఆలోచిస్తున్నాడు.

ఏమైంది ఈ అమ్మాయి? ఈ అయిదు నిముషాల్లోనే ఎటు వెళ్లింది?

అన్యమనస్కంగా ఆలోచిస్తూ అతడు మానేజర్‌తో కలిసి గదిలోంచి బైటకి రాబోతూ ఉంటే నాలుగో అమ్మాయి, "బిల్ సెటిల్ చేసెయ్యండి. హోస్ట్ వెళ్లిపోయింది. మేమూ వెళ్లిపోతాం," అంది.

కాలికేదో అడ్డు పడినట్టు ఆగిపోయాడు.

హోస్ట్ వెళ్లి పో...యిం...దం...టే...

జరిగిందేమిటో ఇప్పుడు అతడికి అర్థమయింది.

కారిడార్‌లో నిలబడి ఉన్న తనని రెండు నిముషాల పాటు ఏదో నెపం మీద మానేజరు గదిలోకి పంపించి, తను అక్కడికి వెళ్లగానే దర్జాగా జారుకుందన్నమాట! మెట్లు దిగుతున్న రేవంత్ దెబ్బ తగిలిన పులిలా తల విదిలించాడు.

(ఇంకా ఉంది)



# ఏవో..... కొన్ని గుర్తొస్తున్నాయి

## వంశీ స్వరకల్పన 2



నిన్నటిదాకా ఆ రాజ్‌కమల్ లాడ్జిలో ఉన్న కెమేరామెన్ హరి అనుమోలు ఈ సాయంత్రమే నేనుండే పొలాల మధ్య బోరింగ్ షెడ్‌లోకి షిఫ్టయ్యేడు. ఆ ప్రాంత మంతా కలదిరుగుతా, "చాలా బాగుందయ్యా... ఇలా ముందు కెళ్తే ఏ వూరొస్తది?" అన్నాడు.

"ముందు కాల్దరి అనే ఊరు వస్తదండి. ఆ తర్వాత మన చంటిగారి ఊరు వేలువెన్ని గ్రామం తగులుద్దండి," అన్నాడు చంటియ్య.

నా పక్కకి తిరిగిన హరి, "కాల్దరి దేనికి ఫేమస్సు?" అన్నాడు.

"నాకేం తెలీదుగాని," అంటా లోపలి కెళ్లి పాలగుమ్మి పద్మరాజుగారి కథల పుస్తకం తెచ్చి అతనికిస్తా, "ఇందులో పడవ ప్రయాణం అన్న కథ నాకు చాలా ఇష్టం. అందులో పడవ ఆ కాల్దరి కాలవ లోంచే వెళుతుంది," అన్నాను.

"అంత బాగుంటదా ఆ కాలవ?" అన్నాడు హరి.

"కాలవ కాదు. కథ బాగుంటుంది. ఒక అద్భుత మైన లేడీ కారెక్టరుంది అందులో. దాన్నెప్పటికీ మర్చి పోలేన్నేను," అన్నాను.

"ముందు కాల్దరి అంటే ఇష్టమన్నావ్. తర్వాత లేడీ కారెక్టరంటే ఇష్టమంటున్నావ్?" అన్నాడు హరి.

"దేవదాస్ సినిమాతోపాటు ఆ దుర్గాపురం గేటు లొకేషన్ కూడా ఇష్టం నాకు."

"ఆ కథనిష్టపడ్డం వల్ల వీటన్నిటి మీదా పెరుగు ద్దది అంతేగదా?" అంటా ఆ పుస్తకం తీసేసుకుని అరవై తొమ్మిదో పేజీ నుంచి మొదలయ్యే ఆ పడవ ప్రయాణం కథ చదవడం మొదలెట్టేటప్పటికి నేను బయటకొచ్చేను.

కచ్చం పోసుకుని పొలంగట్టు మీంచి పచ్చగడ్డి మోపు మోసుకొస్తున్న ఆడమనిషి కాస్త బానే ఉంది చూడ్డానికి. ఆ తాడిచెట్టుకి ముంజికాయ గెలలు వేలాడ్తుంటే ఆకుల చివర్లలో ఊగుతున్న పిచ్చుక

గూళ్లు. నడుంకి కుండలు గట్టుకొచ్చిన మనిషి, దాని పక్క తాడిచెట్టు ఎక్కుతున్నాడు. పొలాల మధ్య లోంచొస్తున్న ఆ టైరు బండి అపరాల బస్తాల్నేసుకుంటా వస్తుంది.

ఇంకొంచెం ముందుకు నడిస్తే ఆ చిన్ని కాలవ రేవులోకి దింపిన ఎర్రటి ఇంటర్నేషనల్ ట్రాక్టర్ని కడుగుతున్నా కుర్రోడు, గట్టుమీద ఆరేసున్న రంగుల బట్టలు ఏరుకుని భుజాల మీదేసుకుంటున్న చాకలి పిల్లని అదోరకంగా చూస్తున్నాడు. ఒక మనిషి, దున్నేసిన పొలంలో కలదిరుగుతున్న బాతుల్ని ఒడ్డున కట్టిన ప్లాస్టిక్ నెట్లోకి తోలుతుంటే వాళ్ల నీలం గుడారం ముందు అన్నం వండుతుందా ఆడమనిషి.

వెనక్కి తిరిగొచ్చేను.

నాకోసమే ఎదురుచూస్తున్న హరి, "కథ చదివేసేను. ఎంత బాగుందయ్యా ఆ రంగి కారెక్టరు?" అన్నాడు.

"ఇంతసేపు నేను తిరిగొచ్చిన ప్లేసుల్లో ఎక్కడో ఉండే ఉంటదా రంగి," అన్నాను.

కథలో ఒకచోట ఆ ఆడమనిషి కారెక్టరు రాస్తాడా రైటరు. ఇంకో ఆడమనిషితో వుండే ఆ తాగుబోతు పద్దాలుగాడి వృత్తి, లోడేసుకునెల్లి పడవల్లో దొంగతనాలు చెయ్యడం. అలాంటాడు అడిగేడంటే ఏ పని చెయ్యడానికన్నా సిద్ధమేనట ఈ మనిషి.

"అంతేగదా హరీ?"

"అలాంటోళ్లుంటారు గదా?"

"మన కళ్లకి కనపడరుగాని ఈ చుట్టుపక్కలే ఉంటారు."

"ఆడికోసం ఏదైనా చేసేస్తుంది. తీరా చూస్తే అది ప్రేమా గాదంట. భక్తీ గాదంట. ఆదో రకం కారెక్టరైజేషన్ అంతే," అంటుంటే అప్పుడే సీవెండి గ్లాసుల్లో టీ పోసుకొచ్చినా పాలేరు చంటియ్య చెల్లెలు మా ఎదురుగా నిలబడుంది.

ఆ కథలో రంగిలా నల్లగానే ఉందీ మనిషి. గ్లాసులందుకుని దూరంగా చూస్తే కోసేసిన పంట పొలాల కడ్డంబడి వస్తున్న ఆ చంటియ్య చేతిలో నల్ల కోడిపెట్టా, కిర్సనాయిలు డబ్బా వున్నాయి. దగ్గర కొచ్చాక తన నిక్కరు జేబులో వున్న ఉత్తరం నాకిస్తా, "అదేంటోగాని ఇయ్యాల కరెంటు తియ్యలేదం డోయ్," అంటున్నాడు.

"హరి సార్‌కి వేడ్నీళ్లు కాయించు చంటియ్యా," అంటా ఆ కవరు చింపి కాయితం మడత విప్పేను.

ఎంత నీనించి దూరాం కావాలని ప్రయత్నాలు చేస్తున్నా ఏదో విధాన, ఏదో రూపాన నా దృష్టిని మరల్చు కుంటున్నావు.

నీవు రావు, నన్ను పోనీవు.

మరల్చి మత్తెక్కించి స్వప్నాలతో లాలించి, మధురగానాలతో ఊగించి పారేస్తున్నావు.

దిగులు కళ్లతో, వెర్రిచూపులతో, మెరుపు మాటలతో అన్ని విశ్వాసాలూ నశించి తోవ తెలీక కల దిరుగుతున్నాను మంచు నిండిన ఈ లోయలో.

ఆ దేవుడు మన హృదయంలోనే ఉంటాడంటారు. నా హృదయం నీతో నిండిపోయుంటే ఇంకా దేవుడికి చోటేదీ?... వచ్చెయ్. ఇక్కడ నీ కోసమే చూస్తున్నాను.

చలం ప్రేమలేఖల్ని ఎంత బాగా తిరగరాసిందీ నల్లటి ఒరియా వర్ణమాల!





చదువుతుంటే ఇప్పటిదాకా ఆ హరి చర్చించిన రంగి ఎవరోకాదు, ఈ వర్ణమాలే అనిపించింది. ఈ మనిషి నా మంచుతెరల లోయల్లోకెపుడెళ్లి చూసేద్దారా అన్న తాపత్రయం మనసంతా నిండిపోయింది.

విజయాగార్డెన్స్‌లో ఆ మామిడిచెట్టు చుట్టూ ఉన్న ఆ సిమెంట్ చప్టామీద కూర్చున్న వేటూరి సుందరరామ్మూర్తిగారి దగ్గరకొచ్చిన ఆ డైరెక్టర్, 'ఒకమంచి డ్యూయెట్ సాంగొకటి రాయాలి గురూగారూ!' అన్నాడంట.

"తప్పకుండానూ. సిట్యుయేషనేంటీ?" అంటా అడిగేరు వేటూరి.

"చాలామంచి సిట్యుయేషన్... ఆ రైల్వే ఫ్లాట్ ఫారం దగ్గర చెరోపక్కనించీ వచ్చిన ఆ హీరో హీరోయిన్లు చాలా గట్టిగా కౌగలించుకుంటారు. కట్ చేస్తే ఊటీలో పాట," అన్నాడంటా డైరెక్టరు.

ఇండస్ట్రీకి ఈమధ్యే వచ్చిన జొన్నవిత్తులగారికీ సంగతి చెప్తుంటే లారీలో కంకర్రాళ్లని గుట్టకింద పోస్తున్నప్పుడొస్తున్నట్టు నవ్వుతున్నాడాయన.

"ఇప్పుడు నేను చెప్పబోయే డ్యూయెట్టు సందర్భం చెపితే బానే నవ్వుతారు మీరు," అన్నాను.

"పర్లేదు చెప్పండి," అన్నాడాయన.

"ఏం చెప్పనుగానీ, మంచి డ్యూయెట్‌కి సాహిత్యం ఏదన్నా చెప్పండి. దాన్ని మ్యూజిక్ డైరెక్టర్ గారికిచ్చి ట్యూన్ చేయిస్తాను," అన్నాను.

"ఇవి ట్యూన్‌కి లిరిక్ రాసే రోజులు కదండీ?" అన్నాడాయన.

"సాగరసంగమం సినిమాలో 'మౌనమేలనోయి' అన్న పాట ఎలాగుంటదీ?" అన్నాను.

"అద్భుతం గదా?" అంటా పాడేస్తున్నాడు.

"అది లిరిక్‌కి ట్యూన్ చేసిన పాటే," అన్నాను.

"ఔనా!" అంటా షాకయిపోయేడు.

"ఆమధ్య నేను తీసిన లాయర్ సుహాసిని సినిమాని జనం సరిగా ఆదరించకపోయినా పాటలు బాగుంటాయి. ముఖ్యంగా సీతారామశాస్త్రిగారు రాసిన పాట, 'దివిని తిరుగు మెరుపులలన సామజవర గమనా..." అంటుంటే, "చాలా మంచి పాట గదా?" అన్నాడాయన.

"ఇది కూడా లిరిక్‌కి ట్యూన్ చేసిందే," అనేటప్పటికి కళ్లు మూసుకున్న జొన్నవిత్తులగారు, "సరిగమ పదని ఏడు అక్షరాలు గదండీ... ఈ ఏడింటితోనే ఒక డ్యూయెట్ రాశాను," అన్నాడు.

"చెప్పండి," అన్నాను.

"సరే," అంటా పాడబోతే, "వద్దు... లిరిక్ చెప్పండి చాలు," అన్నాను.

సరిగమ పదని... నీ దానిని
సరిగా సాగని... నీ దారిని

అంటా మొదలుపెట్టి మొత్తం పల్లవీ చరణాలూ చదివి వినిపించేటప్పటికి దాన్ని మ్యూజిక్ డైరెక్టర్ అమర్ (గంగై అమరన్) కిచ్చాను.

"ఇది ట్యూన్ చేస్తే ఈ స్వరాలే వస్తాయి," అన్నాడు.

"మరెలా?" అన్నాను.

ఆలోచించినాయన ఆ కొలతలకి డూప్ లిరిక్ రాసుకుని సింధుభైరవిలో ట్యూన్ చేసేడు.

అది పాడటానికి వాళ్ల (కోదండపాణి ఆడియో ల్యాబ్) థియేటర్‌కొచ్చిన బాలూగారు, "బాగుంది. మ్యూజిక్ డైరెక్టర్ పేరు తీసేస్తే ఇది ఇళయరాజా పాటనుకుంటారు," అంటూ నవ్వారు.

ఆ సరిగమపదని పాట ఇవ్వాళ అలంపురం లాకుల దగ్గర షూటింగ్.

లొకేషన్లో బిజీగా ఉన్న నా దగ్గరకొచ్చిన హీరో శ్రీరామ్ తమ్ముడైన రాజా, "మొన్న మా రాంబాబు (శ్రీరామ్)కి పెళ్లి కుదిరిన సంగతి మీకు తెల్సుగదా?" అన్నాడు.

"ఆ! తెల్సు. కొమరగిరిపట్నం సంబంధమే గదా?" అన్నాను.

"అవును. మావోడికి కాబోయే భార్య శ్రీలక్ష్మి ఈ షూటింగ్ చూడ్డానికొస్తుందిప్పుడు," అన్నాడు.

"ఇప్పుడేనా?" అన్నాను.

"అవును... కారు తణుకు దాటేసింది. ఇంకో పది నిమిషాల్లో ఇక్కడుంటుంది," అన్నాడు.

"అవునా... ఐతే... ఓ.కే," అంటూ నాగరా ఇంజనీర్ దగ్గరకెళ్లి మ్యూజిక్ లైన్ మారుస్తుంటే, "షాట్ మారినట్టుంది," అంటూ వచ్చేడు హరి.

"అవును. కెమెరాకి కుడిపక్కనించి హీరో, ఎడం పక్కనించి హీరోయినూ వచ్చి బలంగా కౌగలించు కుంటారు," అన్నాను. అదే యాక్షన్ని ఆ వేణు క్యారెక్టర్ చేస్తున్న హీరో శ్రీరామ్‌కీ, హైమ క్యారెక్టర్ చేస్తున్న సీతకీ చెప్పి, "చాలా గట్టిగా కౌగలించుకుని నేను కట్ అనేదాకా అలాగే వుండిపోవాలి," అన్నాను.

ఆ ఏడిద శ్రీరామ్‌తో చిన్నప్పట్నుంచీ నాకు బోల్డు చనువుంది గాబట్టి అలా కామెడీ చేసి అతన్నీ వాళ్ల జనాన్నీ ఏడిపిద్దామని సరదాగా ఊహించుకున్నాను గానీ, ఇది సరదాపని గాదని తెల్సుకుని మరి నోర్మూసు కున్నాను.

*

వరహాల్రాజుగారింట్లో సీతారావమ్మకి ఇంజక్షన్ చేస్తున్న వేణు ఎదురుగా వున్న వాళ్లింట్లో జానకమ్మతో జడ వేయించుకుంటున్న హైమని చూస్తున్నాడు.

ఇంటిముందు వాల్చిన మంచంమీద సైనుగుడ్డ పరిచి దానిమీద పిండొడియాలు పెడ్తున్న హైమ అటుపక్క వాళ్ల మేడలో వాళ్లమ్మకి మందులు అయిపోయినియ్యి అంటూ నాన్నతో మాట్లాడ్తున్న వేణుని చూస్తుంది.

ఇలా దూరంనించే చూసుకుంటూ తెగ ఊహిం చేసుకుంటున్న వాళ్ల ప్రేమ చెట్టుమీదే పండి పగిలిన దానిమ్మపండయిపోతుంది.

ఆవేళ పౌర్ణమి.

ఆ పల్లెటూరిలో కరెంటు లేకపోడంతో వెన్నెల మొత్తం ఊరినిండా పరుచుకుపోయింది. చలికాలం మొదలైంది గాబట్టి పరమ చల్లటి వాతావరణం. మతి పోగొట్టే అందమూ, ఆనందమూ ఆ ప్రాంతమంతా అల్లుకుపోతుంటే పారిజాతం కొమ్మలు నెమ్మదిగా ఊగుతున్నాయి, జాజిపూల తీగలు కదుల్తున్నాయి. ఆ మేడలో ఉన్న హైమా, ఈ ఇంట్లో ఉన్న వేణూ మనసుల్లో చేసుకుంటున్న పండగ మామూలుగా లేదు.

కిటికీలకున్న నాలుగు రంగుల అద్దాల తలుపులమీద హరికెన్ లాంతరు వెలుగులు పడి మెరుస్తున్నాయి. ద్వారాలకి తోరణాల్లా కట్టిన చిన్ని గంటల గొలుసులు గాలికి చేస్తున్న చప్పుడు ఒక తాళంతో వుంది. ఇత్తడి గొలుసుల ఉయ్యాల బల్ల మీద కూర్చున్న ఆ హైమ చేతిలో ఉన్న వీణ రెండు శృతిలో మోగిస్తూ, హిందోళరాగంలో పాటందుకుంది. అన్నం తినడానికి వంటింట్లోకెళ్లి స్టీలుకంచం తీసు కున్న వేణుకి ఆమె పాడ్తున్న పాటకి ఆదితాళం వెయ్య బుద్దేసింది. దాంతో అదేపని చేస్తూ ఆ కంచం తిరగేసి వాయిస్తూ ఆ ఇంట్లోంచి ఈ ఇంట్లోకొచ్చేసేడు.

అలా హాయిగా ఆ హైమ పాడుతుంటే ఒకళ్లనొకళ్లు చూసుకుంటూ లోయల్లోకీ, సెలయేళ్లల్లోకీ వెళ్లిపోతున్నారు. పోతా పోతా పువ్వుల్ని, రంగుల పక్షుల్ని కూడా తీసుకుపోతున్నారు. పరమానందం అంటే అదేనంటూ పాడతా రుజువు చేస్తున్నారు. అలా ఆ

హాయి పాట ఎంతసేపటిదాకా గడిచిందో లెక్కెట్టలేదాళ్లు.

సొంత అక్క ఇంట్లోనే దొంగతనం చేస్తున్న చంటిని చూసిన హైమ, “ఇదేంటీ?” అంది.

“మా దగ్గర కూలీ తీసుకుని యాక్ట్ చెయ్యడాని కొచ్చిన మనిషివి. నీ పని నువ్వు చేసుకో,” అన్నాడు.

“నా పని కరక్టుగానే చేస్తున్నానుగానీ అసలు నువ్వు చేసే పనేంటని?” అంది.

అక్కడ్నించా చంటికి ఎదురుతిరిగిన హైమతో మొదలైన ఘర్షణ వరహాల్రాజొస్తుంటే ఆగింది. సైకిలు తొక్కుకుంటా వెళ్తున్న ఆ చంటి, ‘ఇదేంటీ అద్దెకి తీసు కొచ్చిన మనిషి ఇలా రివర్సయ్యిందీ? ఇంకా ఏమవుతుందో,’ అనుకుంటా ఆలోచిస్తున్నాడు.

ఆ రెండు కుటుంబాల మధ్య కలతిరుగుతున్న ఆ హైమా వేణూ ఒకళ్లనొకళ్లు చూసుకోడం, కల్సుకుని ముట్టుకోడం, ఆ తర్వాత పట్టుకోడం ఎక్కువవ్వడం, ఆ తర్వాత ఊహల్లోకెళ్లిపోయి మ్యాజిక్ లవ్వులు చేసుకోడం జరిగిపోతుంది. దీంతోపాటు ఈ వూర్ని ఆన్చి వున్న గోదారి రారమ్మంటా పిలుస్తుంటే, ఇంకా ఊహల్లో గాకుండా నిజంగానే వెళ్లిపోయి లంకల్లోనూ, ఇసక తిప్పల్లోనూ, ఆ నీలంరంగు కలల్లాంటి అలలు నాజూగ్గా ఆ ఒడ్డుని తాకే రేవుల్లోనూ కలతిరిగేస్తా ఆ చంటి కళ్లల్లో పడిపోయారు.

వెళ్లి చెప్పడంతో వచ్చి అడిగిన ఆదినారాయణతో ఘర్షణ పడింది హైమ. ఆ వరహాలరాజు రావడంతో తనకేదో అయినట్టు డ్రామా ఆడుతా పెద్దగా అరిచి పడిపోయింది.

చాలా కంగారుపడిపోతా ఆ మనిషిని చూసినా వరహాలరాజు ఆ చంటి గూబమీద కొట్టేసి, “ఏం చేశావురా? నా బిడ్డకేదో అయ్యింది,” అంటా అరుస్తా ఆ డాక్టర్ వేణూని పిల్చేడు.

చాలా దగ్గరకొచ్చేసి వైద్యం చేస్తున్న ఆ వేణూ, హైమా ఒకళ్లనొకళ్లు చూసుకుంటా ఊహల్లోకీ అక్కడ్నించి గోదారి పడవల్లోకీ వెళ్లిపోయి ప్రేమించేసుకుంటా ఆ శంకరం మేష్టారూ వరహాలరాజుల కళ్లల్లో పడిపోయేరు.

డబ్బు లేదన్న ఇదితో తన కొడుకు వేణుని హైమ కిచ్చి చెయ్యడానికి ఒప్పుకోలేదా శంకరం మేష్టారు. మధ్యలోకి దూరిన ఆదినారాయణ కిందా మీదా పెట్టి ఒప్పించి తాంబూలాలు ఇప్పించేసేడు.

వాళ్లింటి అరుగుమీద నిలబడి అదంతా చూస్తున్న హైమ, అసలు వెనకటికి జరిగింది తల్చుకుంది.

ఆ గతంలో ఈ హైమా, వేణూ కొత్తగా పెళ్లయిన భార్యాభర్తలు ఆ హైదరాబాదులో. పిల్లాజెల్లల్తో వున్న వాళ్ల కుటుంబం మధ్యలో విధవ అక్కగారు. శలవలప్పుడు ఇంటికొచ్చే బావ ఆదినారాయణ ఈ కొత్త



దంపతుల అవస్థలు చూసి వాళ్ల హనీమూన్‌కి చాలా గమ్మత్తుగా చేసిన ప్లాన్ ఈ కోనాల గ్రామంలో. అక్కడ అమ్మాయి, ఇక్కడ అబ్బాయి అంటూ ఇంటర్వెల్ ఇచ్చేటప్పటికి వింటూ చాలా సంబరపడిపోయినా దండంగి ఈశ్వరుడు, "మంచి బిగిలో ఉండగా ఆపేశారేంటీ?" అన్నాడు.

"చెప్తాను," అంటా లేచి బ్రేక్ టైమవ్వడంతో స్పాట్‌లోకెళ్లేను.

ఇప్పుడు తీస్తున్న ఆ సీనులో సీత, తనికెళ్ల భరణి, ఆ వరహాలరాజు వేషం వేసే కోట శ్రీనివాసరావు.

చాలా ఆవేశంగా ఇంట్లోకి దూసుకొచ్చేసిన చంటి, "మాయ్యా! ఇప్పుడు నీ ముందో రహస్యం బయటపెడ్తున్నాను. ఇది నాటకాల మనిషి," అన్నాడు.

"నిజమే. నేను నాటకాల మనిషినే," అంది హైమ.

అదంతా చూసిన వరహాలరాజు, ఆ చంటిని లాగిపెట్టి కొట్టేసి బయటికి పొమ్మన్నాడు.

చంటి క్యారెక్టర్ చేస్తున్న భరణి షాట్‌కి లైటింగ్ చేస్తుంటే అక్కడ కూర్చుని ఉన్న సీతతో, "పార్దీబన్‌తో నీ పెళ్లెప్పుడూ?" అన్నాను.

"అతనికంటే మీకు తొందరగా వుందే?" అంటా నవ్వింది.

"అవునూ, నువ్వు చేసిన ముద్దుల మావయ్య సినిమా మంచి హిట్టు. ఈ టైములో ఈ సినిమా ఎందుకు ఒప్పుకున్నావు సీతా?" అన్నాను.

"మంచి బ్యానర్, హీరోయిన్ని బాగా చూపించే డైరెక్టరూ అనేసి సరే అన్నాను. నేను చేసింది తప్పా?" అంటా నవ్వుతుంటే వచ్చిన హరి, "జనరేటర్ రిపేర్ చేస్తున్నారు," అనేటప్పటికి ఇటుపక్కకి తిరిగిన నాకు ఆ ఈశ్వరుడు కనిపించేడు.

పోస్ట్‌మేన్ ఆదినారాయణకి ట్రాన్స్‌ఫరైంది. అది విని తెగ కంగారుపడ్తున్న ఆ భార్యాభర్తలకి ధైర్యం చెప్పినతను మరి బయల్దేరేడు.

అలాగా ఆదినారాయణ వెళ్లిన రెండు రోజుల తర్వాత పట్నంలో కాపురం పెట్టిన చంటి ప్రేయసి అయిన భాగ్య కడుపుతో దిగింది.

"ఎవరమ్మా నువ్వు?" అంటే, "ఆదినారాయణ వల్ల గర్భిణీ అయిన మనిషినండి," అంటా అబద్దా లాడతా ఏడ్చింది.

"అసలా ఆదినారాయణ అలాంటోడు కాడే," అంటా అక్కడికొచ్చిన శంకరం మేష్టారు, "సర్లే మా ఇంట్లో ఉండు," అన్నారు.

గోడ వెనక నిలబడ్డ చంటి, "మనం కడుపు చేసిన మా భాగ్యని బానే దింపాను రంగంలోకి," అంటా సంబరపడ్డం ఎవరూ చూళ్లేదు.

ఆ డాక్టర్ వేణు దగ్గర సిస్టర్‌గా పనిచేస్తున్న కడుపుతో వున్న భాగ్య, ఇంజక్షన్ స్టెరిలైజ్ చెయ్యడానికి వెలిగించిన స్టౌమీద తన తెల్ల శిల్కుచీర చెంగేసి, "నిప్పంటుకుంది," అంటా కేకలేస్తుంటే వచ్చినా వేణుని గట్టిగా కౌగలించుకుని ఎదురుగుండా ఉన్న మేడలో వున్న హైమకి కనపడేలాగ రెచ్చిపోతా ప్రవర్తి స్తుంటే అది చూసి అపార్థం చేసుకుందా హైమ. వెళ్లి వేణుతో గొడవపడితే గూబమీద కొట్టేడు. అది చూసిన వరహాలరాజు, "ఇంకా పెళ్లవకుండానే నా కూతుర్ని కొడతావా?" అంటా లాగిపెట్టి వేణుని కొట్టేటప్పటికి ఆ గొడవ విని వచ్చిన శంకరం మేష్టారితో చాలా పెద్ద గొడవ.

ఆ ఘర్షణలో, "నా కూతురికి ఇంకో కుర్రోడ్నిచ్చి చేస్తా,"నన్నాడు వరహాలరాజు.

"ఎలా చేస్తావు ఆమె నా భార్య," అన్నాడు వేణు.

ఎవరూ అతని మాట వినడంలేదు.

అటుపక్కనించి అరుస్తున్న హైమ మాటా చెల్లటంలేదు.

దాంతో ఆదినారాయణ ట్రాన్స్‌ఫరై వెళ్లిన వూరు బయల్దేరిన వేణుకి ఆ ఆదినారాయణ పనిమీద ఇంకేదో ఊరెళ్లేడని తెల్సి, అక్కడికి పరుగెట్టేడు.

ఇప్పుడు శంకరం మేష్టారుంటున్న ఆ పాత పెంకుటిల్లు వరహాలరాజుది. అక్కడికెళ్లిన చంటి ఆయన్ని ఖాళీ చేయించేడు.

సామాన్లతో వెళ్లిపోతున్న శంకరం మాష్టార్ని చూసి బాధపడ్తున్న వరహాలరాజుతో, "ఎందుకంత బాధ

బావా? మీకు తెలుసోలేదో... వాళ్ల వేణుకి ఇంకో సంబంధం చూస్తున్నాడా శంకరం మాష్టారు,'' అనేటప్పటికి కోపంతో రెచ్చిపోయినా వరహాలరాజు, "నా కూతురిక్కూడా ఇంకో సంబంధం చూడగలను. ఎవరో ఎందుకూ అర్జంటుగా ముహూర్తం పెట్టిం చేస్తాను తనని నువ్వే చేసేసుకోరా చంటీ,'' అన్నాడు.

ఆ రాత్రి నొప్పుల్తో బాధపడుతున్న భాగ్యని తన కసలు కడుపుచేసింది ఆ వేణుగాడే అని చెప్ప మంటూ వాళ్ల మేడలోకి తోసేడు చంటి.

ఆ అర్ధరాత్రి పూట తన పెట్టె సర్దుకుని ఆ ఇంట్లోంచి పారిపోతున్న హైమ నెప్పుల్తో అవస్థపడతా వచ్చిన భాగ్యని చూసి ఆగింది. హాల్లో మూల, ఆ బస్తాల మధ్య పడున్న ఆ బొమ్మని చూసిన భాగ్యకి తన గతం, చిన్నప్పుడు తప్పిపోయిన వాళ్ల హైమ తనే అని గుర్తుకొచ్చి అదే విషయం అక్కడికొచ్చిన హైమకి చెప్పింది.

విని షాకైపోయిందా హైమ. వచ్చిన వరహాల్రాజు దంపతులకి అసలు విషయం తెల్పింది. హైమ తీసు కొచ్చిన వేణు నెప్పుల్తో కేకలేస్తున్న భాగ్యని గదిలోకి తీసుకెళ్తే సుఖప్రసవం అయ్యిందా మనిషికి... శుభం.



అంతా విన్న ఆ ఈశ్వరుడు, "విజయా ప్రొడక్షన్స్ వాళ్ల సినిమా చూస్తున్నట్టుందిగానీ, అంత పెద్దోడైన వేణుని ఆ శంకరం మాష్టారు దత్తత తీసుకోవడం బాలేదు నాకు,'' అంటా వాదించడం మొదలెట్టేడు.

*

ఆ కోనాల గ్రామంలో కొన్నాళ్లు జరిగిన షూటింగ్ తర్వాత ఆ సాయంత్రంతో మొత్తం సినిమా అయి పోయింది.

ఆగిన కార్లోంచి దిగిన నేను, ఆ సత్యవాడ పొలాల్లో వున్న పంపుషెడ్ దగ్గరకొస్తుంటే ఎదురొచ్చిన పాలేరు చంటియ్య ఇందాకే వచ్చినా ఉత్తరం ఇచ్చెళ్లేడు.

ఆ కవరు చింపి లోపలున్న ఉత్తరం మడత విప్పిన నాకు చనిపోయినా కవయిత్రి రేవతీదేవి రాసిన చివరి కవితలో చివరి భాగం కనిపించింది.

*ఆదిశంకర సౌందర్యలహరిలో పునీతమై నేను*
*రాధా మాధవ నైతికాద్వైత సమాగమంలో*
*పవిత్రమై నువ్వు*
*తనువంతటా మనసైన మనసంతటా తనువైన*
*నేనైననీలో పరిపూర్ణమై మనము*
*ఈ కామమోక్ష మోక్షకామ అశాంతుల అగ్నిగోళ*
*మహారణ్యాల కాంక్షా సౌందర్య తాండవ కీలల్లో*
*దగ్ధమై ప్రభవించి ప్రభవించి దగ్ధమై*
*రమిస్తే శమిస్తే దమిస్తే శాంతి శాంతి శాంతి.*

అదంతా చదివిన నాకు ఏదో ఇంకేదో మరేదో అనిపించి బట్టలు సర్దేసుకుని ఆ రాత్రే విశాఖపట్నం బయల్దేరేను.

ఆ మర్నాటి తెల్లవారుఝామున ఆ వాల్తేరు స్టేషన్లోంచి దండకారణ్యం అడవుల మధ్యలో ఉన్న ఆ అరకు మీదుగా కిరండోలు వెళ్లే ఆ పాసింజరెక్కేను.

బొడ్డవర స్టేషన్ దగ్గరయిన డిలే వల్ల అరకు స్టేషన్లో సాయంత్రాని కాగిందా రైలు.

దిగిన నేను చూస్తే పగలే చీకట్లా మూసుకు పోయిన నల్లమబ్బులు, గాలులు. తుఫానంట స్టేషన్ సూపర్నెంటుగారు చెప్తున్నారు.

బయటికొచ్చిన నాకు ఎదురైన ఆటోమనిషితో, "అరకు వెళ్లాలి," అన్నాను.

"సరే, రండి."

"కుడిపక్కనున్న అరకులోయలోకి కాదు. ఎడంపక్కనున్న అరకు గ్రామంలోకి."

"అర్థమైంది రండి," అంటూ నా బ్యాగ్ అందు కుని తన ఆటోలో పెట్టేడు.

వెళ్తున్న ఆటోలో కూర్చున్న నన్ను లోయలో గాలులన్నీ చుట్టుముట్టేస్తున్నాయి. రైల్వే క్వార్టర్స్ దాటేసిన ఆటో ఎడాపెడా వున్న ఆ పచ్చదనం దాటు కుంటూ శుభాకరరావుగారి జ్యోతి థియేటర్, పద్మా పురం గార్డెన్ జంక్షన్ దాటేసి ముందుకెళ్తూ ఎడంపక్క నున్న ఆ చిన్ని గిరిజన గ్రామం అయిన అరకులో కెళ్లింది.

దిగి అతనికి డబ్బులిచ్చేసి ఆటోని పంపేకా నాకు గుర్తున్న ఆ వర్ణమాల పెంకుల ఇంటివైపు నడుస్తూ వెళ్లి ఆగానక్కడ.

ఆ చిన్ని గచ్చునేలంతా ఎఱ్ఱమట్టితో ఎండి పోయిన ఆకుల్తో నిండిపోయుంది.

జేగురురంగు గోడలు.

పచ్చటి చెక్కతలుపుకి తాళమేసుంది.

దాన్నే చూస్తున్నాను.

ఎవరో ఇద్దరొచ్చేరు.

ఆ వున్న ముసలమ్మతో నేనెవరికోసమొచ్చేనో చెప్పేను.

"ఆ ఒరిస్సానించి వచ్చిన స్కూల్ టీచర్ వర్ణమాల?"

"ఔను."

"ఆ అమ్మాయి చచ్చిపోయి నెలదాటింది గదా?" అంది ముసలమ్మ.

"ఏంటీ???"

"నెల క్రితమే చనిపోతే వాళ్ల మనుషులొచ్చి తీసుకెళ్లిపోయేరు శవాన్ని," అంది ఇంకో మనిషి.

ఆమె వర్ణమాల కొలీగంట.

ఈమె కూడా వేలీస్కూల్లో టీచరంట.

పొడిపొడిగా కొన్ని చెప్తుంటే, "చనిపోయిన డేటు గుర్తుందా?" అన్నాను.



"అక్టోబరు 10."

అప్పుడు గుర్తుకొచ్చింది. ఆవేళ సాయంత్రమే సబ్‌రాత్ రాయ్ ఒరియా అనువాదం ఆ 'స్మశాన కుసుమం' కథ చదివేను.

చీకటి పడ్తుంది, గాలుల ఈలలు పెరుగు తున్నాయి.

ఎక్కడ్నించో 'దెయితిం సారీ సారీ రుదయా మొరో.. మొందిరతీ బావికురో రుదయమొరో,' అన్న ఒరియా పాట గాలితోపాటు ఇటొస్తుంది.

చలిగాలితో పాటు చీకటి కూడా పెరిగిపోతుంది.

ఈ నెల నవంబరు.

ఈరోజు తేదీ పదమూడు.

ఇప్పుడు రాత్రి...

'నవంబర్ 13 రాత్రి' అనుకుంటూ నెమ్మదిగా కదిలిన నాకు కదుల్తున్న ఒలిసి పూల పొదల చప్పుళ్లు వినిపించలేదు.

వాటి వెనకాల నీలికళ్లు కనిపించలేదు.

ఐపోయిందింక




కథ

# సూర్యుడి నీడలు

* మన్ ప్రీతమ్

వెయిటింగ్ లిస్టులో అప్పటివరకు ఎక్కడో చివరున్న వ్యక్తి వైకుంఠపాళీ నిచ్చెనెక్కినట్టు ఒక్క మెసేజ్‌తో పైకొచ్చాడు. కానీ ఆమె అప్పుడే చూడదల్చుకోలేదు. అసలే ఆదివారం, పైగా ఒంట్లో బాలేదని కాసేపు పడుకొని లేచి, ఫోన్లో పాటలు పెట్టుకుంటూ టేబుల్ మీదున్న గ్లాస్ అందుకుంది. గొంతులోకి వెచ్చగా పాలు మిరియాలే కాదు చెవుల్లోకి రామ్ మిర్యాల కూడా ఘాటుగా తాకుతున్న ఫీలింగ్‌ని ఆస్వాదిస్తుంటే, టింగ్ మని నోటిఫికేషన్ మళ్లీ డిస్టర్బ్ చేసేసింది. పేరేదైనా చివరికి మేనేజర్ అని ఉండడంతో, ఆదివారం పూటా ఒంట్లో బాలేని టైంలో ఏంటని 'కాలింగ్ యూ' అని మెసేజ్‌ని నోటిఫికేషన్లోనే చదివేసింది. చిరాకుతో వెంటనే ఫోన్‌ని ఫ్లైట్ మోడ్‌లో పెడ్దామనుకునేలోపే, కాల్ వచ్చేసింది. వీడియో కాల్ కాదు కాబట్టి ముఖం పై విరక్తి అలాగే ఉంచి,

"హలో భాస్కర్," అని నాలుగుసార్లు దగ్గింది, గొంతు బాలేదని తెలిసేటట్టు.

"హే మేఘనా, మార్నింగ్. ఏంలేదు, నిన్నటి ఇంటర్వ్యూ స్టేటస్ ఏంటా అని?" కాస్త ఆత్రుతగా అడిగాడు.

"సారీ భాస్కర్. మీరేమో ఎక్స్‌పీరియెన్స్ ఉంది అన్నారు, వాళ్లు ఫ్రెషర్ లెవెల్ ప్రశ్నలు అడిగినా సరైన సమాధానాలు ఇవ్వలేదని 'ఎక్స్‌పీరియెన్స్‌డ్ ఫ్రెషర్'గా ముద్రేసి రిజెక్ట్ చేసారు," అందామె నార్మల్ అవుతూ.

"ఓ అవునా! సరేలే," అని చివరి వాక్యం వాల్యూం ఎక్కువగా ఉన్నా కూడా చిన్నగా, అతను చిన్నబోయినట్టుగా వినబడింది.

వెంటనే, "ఇంకో పర్సన్ ఉన్నాడు. టెక్నికల్ రౌండ్ అయిపోయింది. హెచ్.ఆర్ మిగిలి ఉంది. ఎలాగో ఆ రౌండ్లో ఏముండదుగా! నువ్వే తీస్కుంటావ్ కాబట్టి ఎలాగో పాసైపోతాడులే. ఈరోజే తీస్కొని, ఆ ఆఫర్ లెటరేదో తొందరగా పంపివ్వు. డీటెయిల్స్ ఫార్వర్డ్ చేశాను. నా బోనస్ మాత్రం మర్చిపోకు. బై," అని ఆమేదో చెప్పేలోపే పెట్టేసాడు.

'ఏంటితను, బ్లూటిక్స్ చూడకుండానే ఫోన్ చేస్తాడు, నేనేం రెస్పాన్స్ ఇవ్వకుండానే కాల్ కట్ చేసాడు. పోనీలే పాపం కడ్తున్న ఈఎంఐలకు జీతం సరిపోవట్లేదని రిఫరల్ బోనస్‌ల మీద పడ్డాడని పంపిన వాళ్లను కన్సిడర్ చేస్తే, హెచ్ఆర్ రౌండ్ లైట్ అంటాడా? రిఫర్ చేసినంత మాత్రానా కళ్లు మూసుకొని తీస్కుంటామా?!' మనసులో అనుకుంది.

"ఏంటే ఆఫీస్ కుందేలా, కొంపదీసి మీ నాన్న లాగా నీక్కూడా ఈరోజు పనిపడిందా," తెలుగు సినిమా తల్లి పాత్రలాగే వంటింట్లోంచి వచ్చి అడిగింది రమ.

"అవును మమ్మీ. ఆఫీస్‌కి కాకుండా ఇంటి నుండే, సాయంత్రం ఇంటర్వ్యూ తీసుకోవాలి."

"సరే తీస్కో, కాని మధ్యాహ్నం మాత్రం ఇంటర్వ్యూ ఇవ్వు," రమ.

మేఘన అర్థం కానట్టు ముఖం పెట్టగానే, "మొన్న ఫోటోలు చూసిన సంబంధంవాళ్లు నిన్ను డైరెక్ట్‌గా చూస్తాం అంటున్నారే," రమ మెల్లిగా చెప్పింది.

"మొన్ననే కదా ఫోటోస్ పంపింది. అప్పుడే వచ్చి చూసేంత తొందరేంటో. సర్లే ఇంతకీ మధ్యాహ్నం వస్తున్నారంటే వాళ్ల తిండి ఇక్కడేనా?" అడిగింది మేఘన.



***1 ఏప్రిల్ 1996న జగిత్యాలలో పుట్టి పెరిగిన కె.వి. మన్‌ప్రీతమ్ బీటెక్ చదివి, హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ, తండ్రి కె.వి. నరేందర్ వారసత్వాన్ని అందిపుచ్చుకుని కథలు రాస్తున్నారు. 18 కథలు రాసారు. పోటీల్లో బహుమతులు గెల్చుకున్నారు. వివిధ కథాసిరీస్‌లలో వీరి కథలు వెలువడ్డాయి. కథలు కొత్తగా రాయాలనే తపనతో రాస్తున్న యువ కథాకెరటం.***

"అంటే, రావడం పోవడం ఎందుకని, వీడియో కాల్‌లో చూస్తారట," అసలు విషయం చెప్పుకొచ్చింది రమ.

"వీడియో కాల్?! అంటే...మొఖం మాత్రమే చూస్తాడా..."

"మరి ఇంకేం చూస్తారే," అంది తల్లి సీరియస్‌గా.

"నా ఉద్దేశం కూడా అదికాదులే. అయినా అనవసరంగ లెక్క పెంచుతున్నావ్ మమ్మీ. అంత తొందరేముందని. ఇప్పుడు నేను కూడా సంపాదిస్తున్నానుగా, మీకు బరువు అవ్వకుండా?"

"ఇదిగో ఈ డైలాగులే వద్దనేది. ఫోటోలు పంపక ముందే చెప్పాలి ఇవన్నీ. అనుకున్నప్పుడు అన్నీ కుదరవు. అయినా నీకు నచ్చనిది మేమేం చేయట్లేదుగా. మొన్నటికి మొన్న పన్నెండు లక్షల కాగ్నిజెంట్ వాడిని చూపిస్తే, బాగానే మాట్లాడాడు కానీ వద్దు అన్నావు."

"అవును అన్నాను, జనరల్‌గా ఫార్మాలిటీ విషయాలు బాగానే మాట్లడినా కూడా, ప్రేమ విషయంలో వీక్‌గా ఉన్నాడు. 'ఎవర్నైనా లవ్ చేసారా,' అని పర్సనల్‌గా అడిగితే, 'అదేమైనా ఉడెమీ (ట్రైనింగ్) లో కోర్సా? నేర్చుకుంటే ఉపయేగపడే సర్టిఫికేటా? కాదుకదా,' అన్నాడు."




"సర్లే. అది పక్కకుపెట్టు, మరీ పదిహేను లక్షల ప్యాకేజున్న జెమిని టీవీ వాడి సంగతేంటి?"

"అది జెమిని టీవి కాదు. కేప్ జెమిని. అక్కడ కూడా సేమ్ క్వశ్చన్ అడిగా, లవ్ అనేది వేరెబుల్ పేలాంటిదని, చెప్పుకోడానికి ప్యాకేజీ బాగానే ఉన్నా ఇస్తారన్న గారంటీ లేదన్నాడు.

"సో, నాకు ప్యాకేజీ, వాళ్లు చేసే కంపెనీ కంటే ముందుగా మాట్లాడే విధానం, ఇచ్చే గౌరవంతో వాడితో బతకగలను అనే ధైర్యం ముఖ్యం."

"సరేలే. అవన్నీ నువ్వే తేల్చుకోగానీ ఇప్పుడు చూడబోయే అబ్బాయికి ఇరవై లక్షల ప్యాకేజీ. నా నాలుక తిరగని ఎమ్మెన్సీ పేరేదో ఉంది. నువ్వు చూసిన ఫోటోల్లో బాగున్నాడు. పైగా బాగా 'ఉన్నోడు' కూడా. అయినా ఈసారీ అలాంటి దిక్కుమాలిన ప్రశ్నలు అడిగి సంబంధం మిస్ చేస్కోకు. ఏం అడిగినా నువ్వు తేల్చుకో. ఎంత అడుగుతారో మేము తేల్చుకుంటాం. నచ్చకపోతే వాళ్ల ముందే నో అంటే మాత్రం చంపుతా, ఏదైనా కూడా తర్వాత చెప్తాను అని వచ్చి నాకు చెప్పు. ఓకేనా?" అంది రమ.

సరే చూద్దాం అన్నట్టు తలూపింది మేఘన.

"ముందు వెళ్లి స్నానం చెయ్యి. ప్రతి పెళ్లిచూపులకి వేసే డ్రెస్సే వేస్తే చంపుతా," ఆన్‌లైన్‌లో పెళ్లి చూపులు కదా అని ఏమి హడావిడి లేకుండా అంది రమ.

ఆఫీస్‌లో సాఫ్ట్‌వేర్ వాళ్లకి ఇచ్చే జీతాల గురించి ఓసారి తల్లితో చెప్పినప్పటి నుండి ఆ సంబంధాలే చూడడం ఇంట్లో వాళ్ల ఇంట్రెస్ట్, నిజానికి ఆమెకి కూడా ఎవరూ ఫర్ఫెక్ట్ కాదని తెల్సినాకూడా కాస్తో కూస్తో సెట్ అయ్యేవాడి కోసం చూడడంలోనే ఆమె తపనంతా. ఎంత కాదన్నా ప్రతిసారీ పెళ్లిచూపులనగానే కాస్తో కూస్తో టెన్షన్, దానికి తోడుగా కలిగే భయాందోళన, సిగ్గుతో కూడిన చిన్న సంతోషంతో మిక్స్‌డ్ ఫీలింగ్‌లో ఉంది ఆమెకి. జ్వరం జారింది, కానీ చల్లటి నీళ్లతో తలస్నానం చేస్తున్నా కూడా బుర్ర మాత్రం వెడెక్కిపోయి కూర్చుంది ఆలోచనల్తో.

“ఆ అవతారం ఏంటే?”

“వీడియో కాలే కదమ్మా, కింద షార్ట్ వెస్కోని, మీద మంచిది వేస్కున్నా. బాలేదంటే చెప్పు, యింకా టైం ఉందిగా మార్చుకుంటాలే. ఈలోపు ఒకసారి వచ్చే బాబుగారి డీటేల్స్ మళ్లీ చూపించు. సోషల్ మీడియాలో సెర్చ్ చేసి సగం తెల్సుకోవాలి,” అని ఫోన్ లాక్కొని బయో చూసింది.

‘వాడి ఫేస్‌లాగే ఉంది ఫేసుబుక్ ప్రొఫైల్, అడ్డమైన చెత్తంతా షేర్ చేసాడు. ఇన్‌స్టాలో జీరో పోస్ట్స్, కనీసం డీపీ కూడా లేదు, పైగా ప్రైవేట్ అకౌంట్. అలాంటప్పుడు ఎందుకు క్రియేట్ చేస్కున్నట్టు, బోరింగ్ పర్సనే.’ ట్విట్టర్లో టిండర్లో కూడా చూడ సాగింది. తెలిసిపోతుందని లింకిడిన్‌లో చూడకుండా, ఫోన్ నెంబర్ ఉంటే బాగుండు వాట్సప్‌లో, చివరికి గూగుల్ పే ఫోన్ పేలో కూడా డీపీ బయో చూడస్తుండే నని ఫీలైంది.

“మీ జనరేషన్‌కున్న అదృష్టం, దరిద్రం ఇవన్నీ,” ఫోన్ లాక్కొని వెంటనే కప్‌బోర్డ్‌లోంచి మంచి డ్రెస్ తీసిచ్చింది రమ.

ముహుర్తాలు చూస్కొని మరీ వీడియో కాల్ మొదలెట్టారు. స్క్రీన్ల మీద ఇరు కుటుంబాలు నవ్వుతూ పలకరించుకున్నారు. మేఘన స్క్రీన్ ముందుకు రాగానే,

“హాయ్... ఆనంద్ హియర్,” పరిచయం చేస్కున్నాడు.

“హలో... దిస్ ఈస్ మేఘన.”

అలా వాళ్లు మాట్లాడుకోవడం మొదలెట్టగానే ప్రైవెసీ ఇద్దామని ఇరువురి పేరెంట్స్ స్క్రీన్‌లో కనబడకుండా పక్కకి జరుగుతూ లేచి వెళ్లిపోయారు.

స్క్రీన్ షాట్ తీస్కొని, తర్వాత తాపీగా చుస్కో వచ్చు అనే థాట్ రాలేదేమో, తదేకంగా కొన్ని సెకండ్లు ఆమె అందాన్ని చూస్తూనే ఉన్నాడతను. నచ్చింది అని తెలిపే అతని స్మైల్ ఓ మైల్ దాటేసొచ్చింది.

ఎక్కువ టైం తీసుకోవాలోవద్దో ఆమె ఇచ్చే సమాధానం బట్టే ఉంటుందని ముందే అడిగేసాడు,

“ఒక స్ట్రెయిట్ క్వశన్, మీకు నచ్చే ఇక్కడ ఇలా కూర్చోడానికి ఒప్పుకున్నారా? లేక ఎవరైనా బలవంతం చేస్తే కూర్చున్నారా?” ఆనంద్.

“ఎవరి ఫోర్స్ లేదులేండి. నాకు నచ్చకపోతే ఇంతవరకు మాత్రం వచ్చేది కాదు,” మేఘన.

ఆ మాటకు అతని ఫేస్ మీద బ్రైట్‌నెస్ 200 పెర్సెంట్ అయింది.

ఇద్దరు ఒకరినొకరు తెల్సుకోవడం మొదలెట్టారు. ఇంట్రెస్ట్స్, హాబీస్, పాస్ట్ లవ్ స్టోరీస్ లాంటివి ఇద్దరికీ పెద్దగా లేకపోయేసరికి, అయిదు నిమిషాల్లో తేల్చేసు కున్నారు. అక్కడివరకు అంతా బానే అన్పించింది ఆమెకు.

కాసేపటికి, ఆమె ప్రొఫైల్ అంతకుముందే చూసినా కూడా, “హెచ్‌ఆర్‌గా చేస్తున్నట్టు తెలుసు, కానీ ఏ కంపెనీ,” కన్ఫర్మేషన్ కోసం అడిగాడు.

ఆమె సమాధానంకి, “అదేం కంపనీ. సర్లే, నైస్. విమెన్ వర్క్ చేయడానికి నేను ఎప్పుడూ ఎంకరేజ్ చేస్తూనే ఉంటాను,” కాస్త బిల్డప్ ఇచ్చి, అసలు పాయింట్‌కి వచ్చాడు, “జీతం ఎంత?” అని.

ఉన్న అనుభవంకి వచ్చే జీతం గురించి చెప్పే సింది.

“అంత చిన్న కంపెనీలో అంత తక్కువ జీతానికి ఎందుకు చేస్తున్నారు? పెళ్లి అయ్యాక వేరే దాంట్లోకి మారుతారా లేక ఉన్నదాంట్లో ఏమైనా బాండ్స్ సైన్ చేశారా?”

‘మమ్మీ అన్నట్టు ఇది నిజంగా ఇంటర్వ్యూనే’ అనుకొని, “కంపెనీ చిన్నదైనా, పెద్దదైన ప్రాజెక్ట్‌లో వర్క్ చేసేది మహా అయితే ముప్పై నుండి యాభైమంది తోనే కదా, మరి కంపెనీలో మిగతా ఎంతమంది ఉంటే ఎందుకు? ఎంత పెద్దదైతే ఎందుకు? వేరే కంపెనీలోకి వెళ్లొచ్చు, అప్పుడు జీతం కూడా పెరగొచ్చు కానీ అంత ఎక్స్‌పీరియెన్స్, నాలెడ్జ్ కావాలిగా!

“నాకు ఇంకాస్త టైం పడ్తుంది. అయినా మీరు వర్క్ చేసిన మొట్టమొదట కంపెనీలో మీ జీతం ఎంత? ఇప్పుడెంత?” ఆమె అనగానే,

"ఇప్పుడెందుకులెండి," అని పక్కకు తోసేసి, "నాలెడ్జ్ అంటే హెచ్.ఆర్లకు ఏముంటదనీ? ఐ మీన్ అంత డీప్‌గా ఏముండదుగా," తడబడినా కూడా అనేసాడు.

ఆమెకు కాస్త ఒళ్లు మండినట్టై, "మీ టెక్నికల్ వాళ్లకుండేది మీకుంటే, మాకుండే స్కిల్స్ మాకుంటా యిగా," కాస్త గొంతు పెంచి అనగానే పక్క రూం నుండి గరిటను కింద పడేసిన చప్పుడుకి ఆమె సైలెంట్ అయ్యింది.

"మీరింతకు ముందు పంచుకున్న హాబీస్‌లో సింగింగ్, డాన్సింగ్, స్టాండప్ కామెడీలాంటివి లేవు. మరి మీరు హెచ్.ఆర్ ఎలా అయ్యారు?" అడిగాడు.

'నీ బాధేంట్రా,' మనసులో అనుకోని, "అవన్నీ పర్సనల్ ఇంట్రెస్ట్‌లెండి. ఇంటరాక్టివ్ ప్రోగ్రామ్స్ హెచ్.ఆర్‌లు ఎక్కువగా చేయిస్తుంటారు కాబట్టీ మిగతావాళ్లను ఆక్టివ్‌గా పార్టిసిపేట్ చేయించడానికి రకరకాలుగా ట్రై చేస్తాం. దాంట్లో ఇవి కూడా ఉంటాయి. కానీ నిజానికి మేము చేసే పనిలో భాగం మాత్రం కాదు," తేల్చేసింది.

"మీ పనిలో భాగం కాదు అంటుంటే ఎందుకో నవ్వొస్తుంది. మీకు పనేమీ ఉంటుంది అసలు. హహ్హా. ఇంటర్వ్యూలు, ఇండక్షన్లు తప్పా. ఇప్పుడంటే సైట్‌లో లాగిన్, లీవ్స్ ఉన్నాయ్ కానీ, మా పాత కంపెనీలో హెచ్ఆర్ అనేవాళ్లే లేరు. సిస్టమ్ అడ్మిన్‌గా ఉండే అబ్బాయే అన్నిటికీ ఉండేవాడు. అసలు అబ్బాయిలు ఇలాంటి జాబులు చేయడం నాకైతే నచ్చనే నచ్చదు. అయినా మీరు కూడా ఏదైన సాఫ్ట్‌వేర్ కోర్స్ నేర్చేసు కోండి, మంచి ఫ్యూచర్ ఉంటది," అన్న అతని మాటలకి ఆమె ఫ్యూచర్ ఎలా ఉంటదో మాత్రం బాగా అర్థం అయింది.

'వర్కింగ్ విమెనంటే రెస్పెక్ట్ అన్నాడు, జీతం తక్కువ అనగానే ప్రొఫెషన్నే చులకనగా చూస్తున్నాడు, అబ్బాయిలు హెచ్ఆర్లుగా ఉంటే నచ్చదా! బయ టంటే పట్టుకొని తంతరు,' లోపలనేసుకుంది.

"పోనీ రెండు ఉద్యోగాలు ఒకేసారి చేస్తావా? మూన్ లైటింగ్ డబుల్ ఇన్కమ్," చిన్నగా అనగానే ఆమె ఆశ్చర్యంగా చూడగానే ఆపేసి,

"నిజానికి నేను టెక్నికల్ జాబ్ ఉన్న అమ్మాయిని చేస్కుందామనుకున్నా, కానీ వచ్చిన సంబంధాల్లో పోలిస్తే మీరు బానే ఉన్నారు. నాకు ఓకే. ఇంతకీ నేను మీకు నచ్చానా? పర్లేదు చెప్పండి, కొంపదీసి మీ హెచ్.ఆర్ స్టైల్లో 'విల్ గెట్ బ్యాక్ టు యు,' అని అంటారా ఏంటీ," అంటూ గట్టిగా నవ్వాడు.

ఆమెకు ఇంకా ఒళ్లు మండింది.

నాలుగు తిట్టి 'నో' చెప్దామని, 'హలో,' సీరియస్ టోన్‌లో ఆమె అనగానే పక్క రూమ్ నుండి గరిట చప్పుడుకి మళ్లీ నార్మల్ అవ్వల్సి వచ్చింది.

"చెప్పండి, సైలెంట్ అయిపోయారు," ఆనంద్.

'వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నప్పుడు అనవసరంగా కరెంటు పోతది, ఇలాంటి టైములో పోతే ఎంత బాగుండు,' మనసులో అనుకుంటూ అప్పుడే ఎలా డిసైడ్ అవుతామని లోలోపల మథనపడి, "కాస్త టైం కావాలి," అంది.

"నేను ఎక్కువ టైం వేస్ట్ చేస్కోదల్చుకోలేదు. వేయిట్ చేసాకా నో అంటే కుదురదు. ఇప్పుడే చెప్పేసేయండి," అతను.

ఈ గ్యాప్‌లో ఆమె చేయి మెల్లిగా స్క్రీన్‌లో కనబడకుండా కదిలించింది.

"మిమ్మల్నే, చెప్పండి?" మళ్లీ అడిగాడు.

తల అడ్డంగా ఊపబోతూ వైఫై స్విచ్ మెల్లిగా ఆఫ్ చేసింది.

'క్లన్క్' మని ఆమె కాల్ కట్ అయి స్క్రీన్ బ్లాంక్ అయిందతనికి.

ఒక్కసారిగా గట్టిగా గాలి పీల్చుకొని, చేతుల్తో తల ఒత్తుకుంటూ ఆలోచన్లో పడిందామె. 'వాడేదో ప్రొఫెషన్‌ని అన్నాడనీ నో అంటున్నానా? లేదు కరక్టే. టెక్నికల్ కోర్సులు నావల్ల కాదు. నిజానికి రీసన్ అది కూడా కాదు. ఎక్కడో కొంచం కూడా కనెక్ట్ అవ్వలేదు. నచ్చలేదు. ఆ మాటలు, చేష్టలు, చూపులు ఏవి నచ్చలేదు.' గాలి వదిలినట్టు మైండ్‌లోంచి అతన్ని

వదిలేసేలోపే, పక్క రూం నుండి గరిటతో రమ వచ్చింది. స్క్రీన్ సేవర్ పైనున్న ఫోటో కనబడకుండా మేఘన ఒక్కసారిగా లాప్‌టాప్ మూసేసింది.

"ఎందుకే అంత తొందర. కరెంట్ పోయింది అనుకున్నారు కాబట్టి సరిపోయింది. ఇంకాసేపు మాట్లాడితే ఏమైయ్యేది?" కోపంగానే.

"అయిపోయిందని తెలిసి, వాళ్లకి ఫోన్ చేసి అప్పుడే ఫీడ్ బ్యాక్ అడిగావా? అప్పట్నుంచి గోడ పక్కకుండి ముచ్చటంతా వింటూ నోరు నొక్కేసావు. అయినా చెప్పిన కదా. సాయంత్రం ఇంటర్వ్యూ తీసుకోవాలని, టైమైతుంది జరుగు," అంతే కోపంగా మేఘన లాప్‌టాప్ పట్టుకొని వేరే రూంలోకి వెళ్లిపోయింది. ఇల్లంతా ఒకలాంటి సైలెన్స్.

గట్టిగా శ్వాస తీస్కొని, లాప్‌టాప్ తెరిచింది. స్క్రీన్ సేవర్ మీదున్న సెల్ఫీ పైనే మళ్లీ చూపంతా.

అందంగా నిండుగా నవ్వుతున్న సెల్ఫీ. ఆ ఫోటోలో పక్కకు అతను, అందుకే ఆ నవ్వు అంత నిండుగా ఉంది. కేవలం అతనితో సెల్ఫీ దిగి పెట్టుకుంటే డౌట్ వస్తదని పక్కకు నిల్చున్న మిగితా కొలీగ్స్‌ను కూడా రమ్మని కలిపి దిగిన ఫన్ ఫ్రై డే మెమొరీ. అతను రామ్, సంవత్సరంగా తెలిసి తెలియనట్టుండే మనిషి. ఎప్పుడూ ఎక్కువగా మాట్లాడుకోలేదు. దూరం నుండి చూస్తూ ఇష్టం పెంచుకుంది. ప్రపోజ్ చేసి పెళ్లి చేసుకునే ఆలోచన మాత్రం ఇప్పటి వరకు ఎందుకో రాలేదు.

చేయాల్సిన పని గుర్తొచ్చి, మేనేజర్ భాస్కర్ రిఫర్ చేసిన క్యాండిడేట్‌కి ఇంటర్వ్యూ కాల్ చేసింది.

"ఆఅలో!"

"హాయ్ దిసీస్ మేఘన, హెచ్‌ఆర్. కాలింగ్ ఫ్రమ్ సాఫ్ట్ టెక్ ట్రీ. కుడ్ యూ ప్లీజ్ ఆన్ యువర్ కెమెరా," అందామె.

రెండు బర్రెలు, నాలుగు మేకల మధ్య రొచ్చు రొచ్చున్న చోట మొబైల్ నుండే వీడియో ఆన్ చేసి, "ఆ సెప్పండి,' అన్నాడు షర్ట్ లేకుండా బనియన్ మీదే జూమ్ కాల్లోకి వచ్చి.

మేఘన దడుసుకుంది. "హలో. రవి అంటే మీరేనా?! ఈ టైంకి హెచ్‌ఆర్ రౌండ్ తీసుకుంటామని ముందే చెప్పాం కదా. మరి మంచి బ్యాక్‌గ్రౌండ్‌లో ఉండాలని తెలీదా," కాస్త అయోమయంగా అనేసింది.

"అదేంటి. రివర్ సేసిన అన్న అయ్యేవ్ సెప్పులా. ఎచ్చారు పోన్ చేసుద్ది, ఎత్తు చాలు అన్నాడే. ఏమి సేయాల్సింది ఉండదు, పోను ఎత్తుతే ఆపర్ లెటర్ ఇచ్చేత్తారు అన్నాడే మాయన్న. తొందరగా ఆ ఆపర్ లెటర్ పంపండి మేడము," అని అతను కూడా భాస్కర్‌లాగే ఆమె చెప్పేది వినకుండానే పెట్టేసాడు.

మేఘన తల పట్టుకుంది.

సరిగ్గా నిమిషానికే భాస్కర్ కాల్ చేసాడు "మేఘనా, రవి ఓకే కదా! ఆఫర్ లెటర్లో ఎంత ప్యాకేజీ పెడ్తున్నావో డిస్కస్ చేసావా?" అని.

మేనేజర్ కదాని ఒళ్లు చిర్రెక్కినా కూడా నార్మల్ అవుతూ, "కష్టం భాస్కర్. అసలు టెక్నికల్ ఏమి చెప్పి పాస్ చేపించారో తెలీట్లేదు. ఆల్రెడీ గూగుల్ చేస్తే అతను పనిచేసిన పాత కంపెనీస్ ఫేక్ అని అర్థం అవుతుంది. సారీ," చివరి పదాలు వినకుండానే కాల్ కట్ చేసేసాడు. ఫోన్ విసిరేయాలన్నంత కోపం వచ్చింది.

వెనక నుండి రమ నవ్వాపుకుంటూ వచ్చింది. "ఏంటే, ఫేక్ వెధవలకు ఇంటర్వ్యూ తీస్కోడానికేనా అంతలా అరిచావ్."



"మమ్మీ ప్లీజ్. మూడ్ ఏమి బాలేదు."

"ఎప్పుడు బాగుందనే. ఉద్యోగంలో జాయిన్ అయినప్పట్నుండి ఎప్పుడూ బాలేదు. నా మాటిని ఈ సంబంధమో లేక ఆ జెమినీ టీవోడినో పెళ్లి చేసుకో. మంచి జాబ్, ప్యాకేజీ..." అంటూ మొదలెట్టగానే

"మళ్లీ స్టార్ట్ చెయ్యకు మమ్మీ, ప్లీజ్."

"ఇంకెన్ని రోజులే. కనీసం వేరే కంపెనీ అయినా చూస్కో. వచ్చే సంబంధాల్లో ఒక్కోక్కోడు కడ్తున్న ఇన్కమ్ టాక్స్ అంతలేదు నీ ఇన్కమ్. ముందే ఈ మధ్య జాబ్ ఉన్న అమ్మాయి సంబంధం సరిపోదట, వాళ్ల జీతం కూడా బానే ఉండాలనుకుంటున్నారు అబ్బాయిలు! అయినా ఎవరైనా ఎన్ని సంబంధాలని పట్టుకొస్తారే. తర్వాత బాధపడడం కంటే వచ్చిన సంబంధాలు మంచివే కాబట్టి ఏదోటి ఖాయం చేస్కోని సుఖపడకుండా, దేనికీ చాదస్తాలు."

రమా కాస్త అరిచినా కూడా కాసేపటికే చిన్నబోయింది. మేఘన మాట్లాడకుండా కూర్చుంది. ఇద్దరి మధ్యున్న సైలెన్స్ ఇల్లంతా పాకింది.

కాసేపటికి తల్లి చిన్నబోయి కూర్చోవడం ఎందుకో నచ్చక దగ్గరికి వెళ్లింది మేఘన.

"నాకు అర్థమైందిలే. నువ్వు ఆల్రెడీ ఫిక్స్ అయ్యావ్ అని. మూసుకొని చేస్కో అనకుండా, వాడి ప్యాకేజీలో నీది పావు కేజీలాంటి డైలాగులు ఎందుకు? బానే ఉన్నాడు. కానీ నా జీతం తక్కువని, నా ప్రొఫెషన్ని చులకనగా చూస్తున్నాడు, అదే నాకు నచ్చలేదు."

"అఁ పెద్ద కలెక్టర్ ఉద్యోగం మరి. కొన్నిటికీ తగ్గి సర్దుకోవాల్సే. నేను చేస్కోలేదా మీ నాన్నని. ఈమధ్య రోజూ ఆ బక్కపల్చగ ఉండే డైరెక్టర్ సినిమాలు ఎక్కువగా చూసి ఇలా తయారయ్యావ్ కదా. మంచి సంబంధం, వదులుకోకుమ్మా" అంటూ రమ అరుస్తూనే నెమ్మదిగా మేఘనకి నచ్చచెప్పడం మొదలెట్టింది.

సండేరోజు కూడా పనుందని వెళ్లిన భర్త, సాయంత్రం ఆఫీస్ నుండి వచ్చాకా రమకి తోడై మేఘన చేత 'ఓకే' అనేలా నచ్చజెప్పారు ఇద్దరు.

విషయం తెల్సి, త్వరలో డైరెక్ట్‌గా కలిసి తర్వాత ఎంగేజ్‌మెంట్ పెట్టుకునే ఆలోచనల్లో ఇరు కుటుంబాలు ఉన్నాయి. ఆనంద్ ఆరోజు రాత్రి నుండే నెంబర్ కనుక్కొని ఆమెకు కాల్స్, మెసేజ్‌లు మొదలెట్టాడు. మేఘన ఏ మాత్రం పెద్దగా ఇంట్రెస్ట్ చూపించక ఏదో రిప్లై పడేసి 'గుడ్ నైట్' అని పెట్టేసింది.

❋

సోమవారం తెల్లారితే మళ్లీ ఆఫీస్ ఉందనే బెంగతో ఆదివారం రోజే తెగ తాగేసి పడిపోయి పొద్దున్నే లేట్ అయ్యిందని నొక్కినా ఆగని లిఫ్ట్ ముందు నిల్చోకుండా మెట్లమీద పరిగెడ్తున్న బూట్ల చప్పుడుతో, ఆఫీస్ బిల్డింగ్ దద్దరిల్లింది. ఆ సోమవారం పరుగులో ఆమె కూడా ఒకతి. లోపలికి వెళ్లాక కొలీగ్స్‌తో తను ఒక సంబంధంకి ఎస్ చెప్పిందనే బ్యాడ్ న్యూస్ చెప్పేలోపే 'రామ్... రిసిగ్నేషన్ పెట్టాడు,' అన్న న్యూస్ ఆమెకి చేరింది. ఆరోజు దిగులు ఇంకెక్కువైంది. ఒక ఎంప్లాయ్ వెళ్లిపోతే వాళ్లకు క్లోజింగ్ డాకుమెంట్స్ ఇచ్చేదాకా, మళ్లీ ఆ స్థానాన్ని వేరే వాళ్లతో నింపేదాకా ప్రెషర్ ఉంటది. కానీ హెచ్‌ఆర్‌గా ఆమెకి అదేం పెద్ద పని కాదు అన్నట్టు అనిపించి పర్సనల్‌గా రామ్ మీదున్న ఇష్టంతో ఒక బాధ మాత్రం పెరిగింది.



మేనేజర్ మాటే వినలేదు ఇక హెచ్ఆర్ మాట ఏమి వింటాడని తెలిసినా కూడా ఆ వంకతోనైనా మాట్లాడొచ్చు అని కెఫెటేరియాలో రామ్‌తో 'మాట్లాడాలి' అని మీట్ పెట్టుకుంది.

రామ్ రాగానే ఒక్కసారిగా అతన్ని కొన్ని సెకండ్లు చూపుల్తో బంధించి కాఫీ సిప్ సురుకు నాలుకకి అంటగానే నార్మలై,

"హలో అండి హెచ్ఆర్‌గారు, మార్నింగ్," హుషారుగానే రామ్.

"మార్నింగ్ రామ్. ఏంటిండీ పొద్దుపొద్దున్నే మాకీ షాక్‌లు. సింగిల్ హ్యాండ్‌తో మొత్తం ప్రాజెక్ట్ చేయగలిగే నీలాంటి వారిని ఆఫీస్‌లోంచి వెళ్ళిపోకుండా చేయాల్సిన ప్రయత్నాలు ఎలాగో చేసే ఉంటారు. అయినా వెళ్ళిపోతున్నావ్ అంటే ఆఫరేదో పెద్దది వచ్చే ఉంటది," కాఫీలోని కఫైన్ కంటే అతని చూపే ఓ బూస్టింగ్‌గా వచ్చిన ఎనర్జీతో అందామె.

"ఏముందిలే మేఘనా, లైట్. నువ్వన్నట్టు వేరేవి కూడా వచ్చాయి. కానీ దాంట్లో కూడా జాయిన్ అవ్వను. అలానీ ఉన్నదాంట్లో నుండి కూడా వెళ్లక తప్పదు.".

"అయ్యో నేనేం మరి ఇబ్బంది పెట్టె హెచ్ఆర్‌లా అడగట్లేదు. జనరల్‌గా అడిగాను, నేనెవరితో అననులే."

"అలా ఏమిలేదు మేఘన. ఇలా జాబ్ చేయడమే ఇష్టంలేదు. ప్రాజెక్ట్ మీద కరెక్ట్‌గా శ్రద్ధ పెట్టి నేనే మొత్తం చేయగలను. ఇంతకుముందు చేసినట్టు గానే మొత్తం ఫ్రీలాన్సర్‌గా మారిపోదాం అను కుంటున్నా. అందుకే వేరే కంపెనీ ఆఫర్స్ కూడా పక్కకు పెట్టేస్తున్నా," అన్నాడు అసలు విషయం చెప్తూ.

"ఫ్రీలాన్సింగా! జాబ్ చేయడం నచ్చకపోవడానికి కారణం?" మేఘన.

"నచ్చకపోవడమని కాదు, నాకే ఆ మెంటాలిటీ లేదు. ఈ జాబ్‌లకి నేను పెద్దగా సెట్ అవ్వను. ఇన్ని రోజులు అంటే ఇంట్లో పెళ్లి ప్రెషర్ ఉండేది. ఎంత సంపాదించిన ఫ్రీలాన్సర్‌కి పిల్లను ఎవరు ఇస్తారు చెప్పు?! అందుకే కొద్దిరోజులు ఇక్కడ వర్క్ చేసాను," అన్నాడు.

మేఘన గుండె ఒక్కసారిగా చేతుల్లోంచి జారి పడిన కప్పుసాసర్లా ముక్కలై, అది కండ్లల్లో గుచ్చు కున్నట్టుగా నీళ్లు వచ్చినా ఆపుకుంది.

"అంటే ఇప్పుడు నీకు పెళ్లి అవ్వబోతుంది అన్నమాట, చేస్కోబోయే అమ్మాయికి ఫ్రీలాన్సింగ్ గురించి చెప్పేసి ఇక్కడ పేపర్స్ పెట్టేసావ్ కదా," అందామె లోపల ఇబ్బందిగా ఉన్నా కూడా.

"భలే కథలు అల్లుకుంటూ పోతావ్ నువ్వు. మా తాతయ్య చనిపోయాడు, అందుకు ఒక ఇయర్ వరకు ఎలాగో పెళ్లి చేయరు, అందుకని ఇంకో సంవత్సరం వరకు ఇక్కడే పనిచేయడం నావల్ల కాదు," చిన్నగా నవ్వాడు.

ఆ మాటలు ఒక్కసారిగా ఊపిరందని ఆమెకు ఆక్సిజన్ సిలిండర్‌లా అన్పించాయి. నిండుగ నవ్వింది. ఇటు గంట గంటకి జొమాటో నోటిఫికేషన్ల మెసేజ్ చేస్తున్న ఆనంద్‌ని, ట్యాప్ చేయని కష్టమర్ల పట్టించు కోకుండా, రామ్‌తోనే మాట్లాడుతోంది.

"ఇఫ్ యూ డోంట్ మైండ్, ఫ్రీలాన్సింగ్‌లో వచ్చే సంపాదన సరిపోతదా?" అడిగింది.

"అయ్యో మేఘన. గట్టి ప్రాజెక్ట్ తగలాలేగానీ, హై లెవల్ వాళ్లకి మీరిచ్చే జీతం కంటే ఎన్నో రేట్లు ఎక్కువగా వస్తది తెలుసా. కానీ రిస్క్ అని ఎక్కువ ధైర్యం చేయరు అంతే."

"హ్మ్. మీకేంటండీ, టెక్నికల్ నాలెడ్జ్ బాగా ఉంది కాబట్టి ఎలాగైనా నెగ్గుకొస్తారు. మీకు పిల్లనివ్వ డానికి ముందుకు రాకపోవడమేంటీ అసలు?"

"మీరన్నంత సులువుగా లేదు బయట. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లంటే ప్యాకేజీ'లో కొలుస్తారందరూ. మాకేమో నాలెడ్జ్ కోసం బ్యాంక్ బ్యాలెన్స్ తక్కువే ఉన్నా బ్యాంకింగ్ ప్రాజెక్ట్‌లో ఉన్నామని సంతోషపడ్తున్నాం, హెల్త్ కేర్ ప్రాజెక్ట్‌లోని ఇష్యూస్ మీద పెట్టినంత శ్రద్ధ హెల్త్ ఇష్యూస్ మీద పెట్టకుండ పనిచేస్తున్నాం. అంతెందుకు ఈ కంపెనీలో గేమింగ్ ప్రాజెక్ట్‌లో పడేసి

ఫీలింగ్స్‌తో ఆడుకున్నాడు క్లయింటోడు. ఇప్పుడు ఫ్రీలాన్సింగ్‌లో కూడా అంతే, కానీ ఈ జాబ్ మెంటాలిటీ నాకే ఎక్కదు. కాస్త రిస్క్ తీస్కున్నా, హై ఫ్లెక్సిబుల్‌గా ఉండొచ్చు. పర్సనల్‌గా అమ్మాయిని ఎలాగూ బానే చూస్కుంటా అనే నమ్మకం నాకుంది, కానీ ఈ విషయాలు కూడా అర్థం చేస్కునే అమ్మాయి దొరికితే చాలు," చెప్పుకొచ్చాడు.

ఆమె కాస్త నిమ్మలమై వింటూనే ఉంది. అతనది గమనించి,

"మీరేమి అనుకోనంటే ఒకటి అడగాలండి?" రామ్

అమె కాస్త టెన్షన్‌గా, "యా, ప్లీజ్."

"ఏమిలేదండి. హెచ్.ఆర్‌లు లేకుంటే ఆఫీస్‌కి కళ ఉండదు. నేను టెక్నికల్‌గా బానే ఉన్నా, మిగతా విషయాలు పెద్దగా ఏమీతెలీదు. నిన్న మీరెవరినో ఇంటర్వ్యూ తీసుకున్నారంటా, అతను ఇంటెనుక పెరట్లో బట్టలు లేకుండా వీడియో ఆన్ చేసాడనీ అతని గురించి మిగితావాళ్లు మాట్లాడుకుంటూ నవ్వుతున్నారు. నిజానికి నేను కూడా అలాంటి బ్యాక్‌గ్రౌండ్ నుండి వచ్చినవాడినే. ఇంగ్లీష్ మరీ ఇరగదీయడం రాదు, కానీ కాస్తోకూస్తో మేనేజ్ చేయగలను. అది కూడా సిటీకి వచ్చాకా. ఆఫీస్‌లో మీలాంటివాళ్లు మాట్లడడం దూరం నుండి చూసి ఇంగ్లీషే కాదు ఇంక చాలా నేర్చుకున్నాను. యూ ఆర్ ఏ క్లొట్ టు మీ." అతను చెప్తుంటే గమ్మత్తుగా వింటుంది.

"నేను ఫ్రీలాన్సింగ్ చేయడం స్టార్ట్ చేసాక పాత చింత తొక్కు మొఖంతో తడబడే ఇంగ్లీష్‌కి ఏమౌతదో గానీ మీలాంటి బర్గర్ బుగ్గలోళ్లు లొడలొడ మాట్లాడితే క్లయింట్లు కూడా ఇట్టే యాక్సెప్ట్ చేస్తారు. అప్పుడప్పుడు హెల్ప్ కావాల్సి వస్తే చేస్తారా?" అడిగాడు.

ఆమెకు అతని మాటలు ముద్దొచ్చాయి.

"ష్యూర్. దాంట్లో ఏముంది, నాతో కొద్ది రోజులుంటే మీరే ఇంగ్లీష్‌లో 'ఇచ్చి పడేస్తరు' " అందామె.

ఆనంద్ ఈసారి జొమాటో నోటిఫికేషన్లా కాకుండా క్రెడిట్ కార్డ్ బిల్ కట్టని బ్యాంక్ ఏజెంట్లా నిమిష నిమిషానికి మెసేజు చేసినా పట్టించుకునే స్టేజిలో ఆమెలేదు.

దాదాపు సాయంత్రందాకా పని పక్కకుపెట్టి మరీ మాట్లాడుకున్నారు ఇద్దరు. ఆమెకి ఈరోజు అతనితో అంతలా మాట్లాడడం ఏదో స్పెషల్‌గా అన్పిస్తుంది.

ఆఫీస్ అయిపోగానే, అంత ట్రాఫిక్ దాటుకుంటూ కూడా ఆమె చిరాకుతో కాకుండా హుషారుగా ఇంటికి రావడం రమకి ఆశ్చర్యాన్ని, పైగా ఆనంద్ ప్రేమలో పడిన మాయగా అన్పించింది. అదే విషయం అడిగితే, "అంత సీన్ లేదు వాడికి. అయినా మమ్మీ, నిన్న ఇరవై లక్షలోడు వచ్చాడనీ మొన్నటి పదిహేను లక్షలోడిని లైట్ తీస్కోవడం, రేపు ముప్పై లక్షలోడస్తే ఇరవైని విడ్చిపెట్టడమేనా? ఇదేమైనా ప్యాకేజ్ డిస్కషనా, హోల్డింగ్ ఆఫర్‌తో జాయిన్ అవ్వాలా వద్దా అని మార్చడానికి," అందామె.

"ఏంటే, మేమేం చూసిన నీ మంచికేగానీ మాకేమైన ఇస్తరేంటి ఆ జీతాలు. నీకు నచ్చాకనే కదా ఒక్కో సంబంధం పోయి చివరికి ఆనంద్..." రమ ఇంకేదో చెప్పబోతుంటే,

"అయినా ఈ జాబ్‌లు కాదుగానీ ఫ్రీలాన్సింగ్ వాళ్లని చేస్కుంటే ఎలా ఉంటుంది?"

"ఫ్రీలాన్సింగా. అంటే ఫ్రీగా పని చేసేవాళ్లా? అయినా ఓకే అనుకొని ఎంగేజ్‌మెంట్ కూడా పెట్టుకునే ఆలోచనల్లో ఉన్నప్పుడు మళ్లీ ఇవన్నేంటే," సీరియస్‌గానే అంది రమా. అలా అనేంతవరకు తనకి ఏం జరుగుతుందో అని స్పృహలోకి వచ్చింది మేఘన.

డిన్నర్ చేసాకా, "ఆనంద్ కాల్స్‌కి మెసేజ్‌లకి రిప్లై ఇవ్వట్లేదంటా. ఏం మాయరోగం," అని ఇంట్లో వాళ్లు అడిగితే, ఏ చప్పుడు లేకుండా వెళ్లి మంచంపై వాలింది.

అటు రామ్ గుర్తుకొస్తున్నా అతనికి మెసేజ్ చేయాలంటే ఎందుకో ఆగుతుంది. ఇటు ఆనంద్ పెట్టిన మెసేజ్లకి రిప్లై కాదుకదా అసలు చూడాలా వద్దా అని అలోచిస్తుంది. మొత్తానికి ఎవరికి పెట్టకుండా ఆన్‌లైన్‌లో ఉంటూ ఊగిసలాడింది.

రామ్ వాళ్ల తాతలాగా, తన తాత వాళ్లో లేక ఆనంద్ వాళ్ల తాతో చనిపోతే బాగుండు లాంటి థాట్స్‌తో ఆమె నిద్రలోకి జారింది.

తెల్లారింది.

హాల్లోకి రాగానే, రమ వాళ్ల ఆయనతో తల పట్టుకొని మాట్లాడుతుంది.

"ఏమైంది మమ్మీ?"

"నీ దరిద్రం ఇలా ఏడ్చిందేంటే? ముందు ఆనంద్‌కంట తొందరగా ఫోన్ చెయ్యి, బంగారం అనుకున్న సంబంధం పోయేలా ఉంది," అంది రమా

"అబ్బా, మమ్మీ ప్లీజ్. నేను రెస్పాండ్ అవుతలే గానీ, నిజంగా ఆనంద్‌ని పెళ్లి చేస్కునే ఉద్దేశం నాకు లేదు. అతను నాకు సెట్ అవ్వడు. ఈ విషయం అనంద్‌కి నేనే చెప్తాను. మీకు ఎలాంటి మాట రాకుండా చూస్కుంటా," పేరెంట్స్‌తో డైరెక్ట్‌గా అనేసి ఆనంద్‌కి కాల్ చేసింది, అసలు విషయం తెలీక.

రమ ఆమె మాటకి కాస్త రిలాక్స్ అయ్యింది.

"హాయ్ ఆనంద్!"

అవతల వైపు కాస్త గొడవ గొడవగా కొన్ని గొంతులు.

"హలో మేఘనా. నీకో విషయం చెప్పాలనీ ఎన్ని సార్లు కాల్ చేసాను తెల్సా, లిఫ్ట్ చేయవేంటి?" అదరా బదరాగా ఆనంద్,

"సారీ. బట్ రిలాక్స్. నేను ఓ విషయం చెప్పాలి," అని మేఘన మాట పూర్తిగా వినకుండానే అతనేదో చెప్పబోతుంటే,

"ఆ దరిద్రపు మొఖాన్ని ఒప్పుకున్నప్పటి నుండే ఇదంతా. ఏం ఐరన్ లెగ్గే మున్..." అంటున్న ఆనంద్ తల్లి మాటలు మేఘనకి వినొచ్చాయి.

ఆమెకు ఒక్కసారిగా అర్థంకాలేదు.

ఆనంద్ ఆ మాటలు విన్పించకుండా బయటి కొచ్చి మాట్లాడాడు.

"మేఘనా, నా జాబ్ పోయింది. యూఎస్‌లో రిసిషన్ (ఆర్థిక మాంద్యం) రావడంతో ప్రాజెక్ట్ క్లోజ్ చేసి ఉద్యోగం నుండి పీకేసారు! నాక్కొంచెం టైమివ్వు. ఇంకా మంచి ప్యాకేజి ఉన్న ఆఫర్ తెచ్చుకుంటాను. రిసిషన్‌తో జాబ్ పోయిందని పెళ్లి డిసిషన్ మార్చుకునే క్యారెక్టర్ నీదికాదని నాకు తెల్సు..."

అతని మాటలు అర్థమైనా వెనక నుండి ఇంకా వినబడుతున్న ఆనంద్ తల్లి మాటలే మేఘన గుండెని చివుక్కుమనేలా చేసాయి.

అలాంటి టైంలోనే ఆమెకి ఎలా తట్టిందో తెలీదు గానీ రామ్ రిసిగ్నేషన్ గుర్తొచ్చి, "ఆనంద్ నీ రెజ్యూమ్ నాకు పంపివ్వు. మా దాంట్లో రిఫర్ చేపించి ఇప్పిస్తాను, ఉన్నదాని కంటే ఎక్కువ ప్యాకేజికే," అంది.

"మీది మరీ పెద్ద కంపెనీ కాదుకదా. మరీ ఇవ్..వ..గ", అతను పూర్తి చేసేలోపే,

"నిన్ను పీకేసింది పెద్ద కంపెనీనే కదా..." అనగానే చప్పుడు చేయకుండా పంపించాడు.

"హలో భాస్కర్, హాయి. ఒక హెల్ప్ చేయాలండి. మీకు బోనస్ తొందరగా వచ్చేలా చూస్తాను, రామ్ రిసైన్ చేసిన పొసిషన్‌కి ఒక వ్యక్తిని రిఫర్ చేసి, టెక్నికల్ ఇంటర్వ్యూ తీస్కుంటారా?" అని ఆనంద్ రెజ్యూమ్‌ని ఫార్వర్డ్ చేసింది. మేనేజర్ భాస్కర్ ఓకే అన్నాడు.

కాసేపటికి, "హాయ్ మైఘనా. ఇప్పుడే ఒకతని టెక్నికల్ అయిపోయింది. గుడ్ స్కోర్. నా పొజిషన్‌లోకి ఇతను బానే సెట్ అవుతాడు. నీకు ఫార్వర్డ్ చేస్తున్నాను.



ఇక హెచ్.ఆర్ రౌండ్ నీ చేతుల్లోనే," అంటూ రామ్ కాల్ చేసాడు.

ఇప్పుడు ఒక ఇంటర్వ్యూ క్యాండిడేట్‌గా మేఘన తో కాల్లో ఉన్నాడు ఆనంద్. ఫార్మాలిటీ క్వశ్చన్స్‌కి బానే ఆన్సర్ చేసాడనీ, అతను అడిగిన ప్యాకేజీకి సరే చెప్పి ఆఫర్ లెటర్ కొద్దిసేపటికే ఇప్పించి 'కంగ్రాట్స్,' చెప్పింది.

చాలా ఆనందంగా థ్యాంక్స్ చెప్పు, "కంగ్రాట్స్ టు యూ ఈవెన్. ఈ ప్యాకేజ్ నాకు మాత్రమే కాదు 'మనకి'" అన్నాడు.

"సారీ ఆనంద్. ఆ విషయం దగ్గరికే వస్తున్నా. ఇప్పుడు నీ చేతుల్లో ముందుకంటే మంచి ప్యాకేజీ ఉన్నా, నేను చెప్పాలనుకునేది మాత్రం 'నో'. మనిద్దరికి సెట్ అవ్వదు. మీ ఇంట్లో ఆ విషయం చెప్పి ఎంగేజ్ మెంట్ గురించి ఆలోచించద్దని చెప్పు. ముఖ్యంగా మీ మమ్మీకి, ఈ ఆఫర్ లెటర్ ఇచ్చి మరీ రిజెక్ట్ చేసిందని చెప్పు. రిసీషన్ రాకముందే నేనీ డిసిషన్ తీస్కున్నాను. రిసిషన్ అనేది నాలాంటి అమ్మాయిని పెళ్లి చేస్కోవడం వల్ల రాదు అని క్లియర్‌గా చెప్పు," అందామె.

"వాట్ హ్యాపెండ్ మేఘన? ఆర్ యూ సీరియస్. మా మమ్మీ మాటలకేనా లేక వేరేదైన రీసన్ ఉందా?" అడిగాడు

"అవును, తోడుగా ఇంకో రీజన్ కూడా. నీకు టెక్నికల్ రౌండ్ తీస్కున్నాడే, రామ్, అతనే రీసన్," అంది.

'భలే కలిసొచ్చింది. నా జాబ్‌పరంగా అతని ప్లేస్ లో నిన్ను, పర్సనల్‌గా నీ ప్లేస్‌లో అతను వచ్చి కూర్చు న్నారు,' చిన్నగా నవ్వుకుంటూ మనసులో అనుకుంది.

ఆనంద్‌కి అర్థం కాలేదు. ఈ సారీ వైపై కాకుండా బై చెప్పి కాల్ కట్ చేసేసింది.

అంతా అయిపోయాక, పక్కనే ఉండి గమ నించిన తండ్రి మేఘన తలపై చెయ్యేసి, "శభాష్ బేటా. ప్రౌడ్ ఆఫ్ యూ," అన్నాడు.

"ఇంతకి రామ్ ఎవరు?" అడగ్గానే , లాప్‌టాప్ తిప్పి స్రీన్ సేవర్‌లో చూపించింది.

"ఓ మీ కంపెనీ ఎంప్లాయేనా," రమ.

"ఇక ముందు నుండి అయితే కాదు. ఇప్పుడు అతను ఒక ఫ్రీలాన్సర్," చెప్పింది మేఘన.

*తెలంగాణ కథ 2022*



## తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# బాలల నవలలకు ఆహ్వానం - 2025

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) తెలుగు భాష సంరక్షణ, పరివ్యాప్తి కోసం వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో పిల్లల పుస్తకాలను ప్రోత్సహించడం కోసం పదేళ్లు పైబడిన బాలల కోసం నవలలను ఆహ్వానిస్తోంది.

**ఈ కార్యక్రమ వివరాలు :**

**రూపం:** నవల, సచిత్ర నవల లేదా కామిక్ స్ట్రిప్/ గ్రాఫిక్ నవల, కథా గుచ్ఛం (ఇందులోని పాత్రలు మారకుండా కథలు స్వతంత్ర ఎపిసోడ్ల లాగా ఉండాలి).

**అంశం:** ఆధునిక సాహస, హాస్య, కాల్పనిక విజ్ఞాన (modern day adventure, mystery, humour and science fiction), సమకాలీన సమాజంలో కౌమార వయస్సు బాలలు (coming of age).

**ఉద్దేశం:** పిల్లల్లో పఠనాసక్తిని, పుస్తకాలు చదవటాన్ని, పుస్తకాల పట్ల ఇష్టాన్ని పెంపొందించడం.

**పారితోషికం :** ఎంపికైన ఐదు నవలలకు ఒక్కొక్క దానికి పదిహేను వేల రూపాయల చొప్పున పారితోషికం.

**నియమ నిబంధనలు**

1. **2024 నవంబరు 30 లోపు అందేలా రచనలు పంపాలి.**
   యూనికోడ్/ అను ఫాంట్‌లలో టైపు చేసిన ప్రతులను పంపించాలనుకున్న వాళ్లు tana.mp.balalanavalalu2025@gmail.com కి పంపించాలి. రాతప్రతి పంపించినప్పుడు పోస్టల్ ఆలస్యానికి, చేరకపోవటానికి బాధ్యత మాదికాదు.
2. ఈ రచన తమ స్వతంత్ర రచన అని, దేనికీ అనుసరణ, అనువాదం కాదని, ప్రచురణ/ పరిశీలనార్థం ఎవరికీ పంపించి ఉండ లేదనీ, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదనీ పేర్కొంటూ హామీపత్రాన్ని తప్పనిసరిగా జతపరిచి పంపించాలి.
3. రచన అచ్చులో 1/8 డెమ్మీ సైజ్‌లో 80 పేజీల లోపు (కనీసం 10 వేల పదాలు) ఉండాలి. రచన పిల్లలను ఆకట్టుకుని, వారితో చదివించేదిగా ఉండాలి.
4. మీరు పంపించే రచన మీద మీ పేరు ఎక్కడా ఉండకూడదు. కవరింగ్ లెటర్ మీద ఉంటే చాలు. పోటీకి వచ్చిన ప్రతులకు కోడ్ నంబరు ఇచ్చి ఎంపిక నిమిత్తం జడ్జీలకు అందజేస్తాం.
5. 2025 ఫిబ్రవరి 28 నాటికి ఎంపిక అయిన నవలల వివరాలను ప్రకటిస్తాం.
6. ఎంపిక అయిన రచనలను తానా - మంచి పుస్తకం కలిసి ప్రచురిస్తాయి. రచయితకు 12 ముద్రిత ప్రతులను అందచేస్తాం. రచనలకు తగిన బొమ్మలు వేయించి, ప్రచురణకు అవసరమైనట్లుగా సవరించి ప్రచురించే బాధ్యత, అధికారం ప్రచురణకర్తలకు ఉంటుంది.
7. ఈ విషయంలో వివరణలకు **పి. భాగ్యలక్ష్మికి 94907 46614, వాసిరెడ్డి నవీన్ 98493 10560**కి ఫోన్ చెయ్యవచ్చు.
8. నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ స్టేట్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

**సూచనలు**

1. పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం ఆహ్వానిస్తున్న నవలలు కాబట్టి భాష సరళంగా, చదివించేదిగా ఉండాలి. ప్రబోధాత్మకంగా ఉండకూడదు.
2. పిల్లల ఊహాశక్తిని, సృజనాత్మకతను పెంపొందించేవిగా రచనలు ఉండాలి.
3. సందర్భంలో తప్పనిసరి అయితే మినహాయించి ఇంగ్లీషు పదాలను ఉపయోగించకూడదు.


రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

**Email: tana.mp.balalanavalalu2025@gmail.com**

| పి. భాగ్యలక్ష్మి | కన్నెగంటి చంద్ర | జంపాల చౌదరి | నిరంజన్ శృంగవరపు |
|---|---|---|---|
| మంచి పుస్తకం | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | తానా అధ్యక్షులు |

జ్ఞాపకాలు

* ఎ. జగన్నాథశర్మ

# పోస్ట్‌మన్ ఫెర్నాండెజ్

పత్రికలకు పంపించిన ప్రతికథా తిరిగొచ్చేది. పోస్ట్ మన్‌ని చూస్తే సిగ్గూ, భయమూ కలిగేవి. తిరిగొచ్చిన నాలుగైదు కథలను చేతిలో పెట్టి... 'వస్తాన్సార్,' అని వెళ్లిపోయేవాడు పోస్ట్‌మన్ ఫెర్నాండెజ్. కథలను ఇస్తున్నప్పుడుగానీ, వెనుతిరిగి వెళ్లిపోతున్నప్పుడుగానీ ఎటువంటి భావమూ కనబడేదికాదతనిలో. తామరాకు మీద నీటిబొట్టు చందాన ఉండేది అతని ప్రవర్తన.



మిట్టమధ్యాహ్నం మా వీధికి వచ్చేవాడు ఫెర్నాండెజ్. ఖాకీదుస్తుల్లో శీతాకాలం వెచ్చగా ఉండేవాడేమోగానీ, వేసవి, వర్షాకాలాల్లో అతన్ని చూస్తే జాలివేసేది. వేసవిలో చెమటలు కక్కేవాడు. వర్షాకాలంలో చెప్పేదేముంది? చేతిలో గొడుగు ఉన్నా తడిసి ముద్దయ్యేవాడు. అతడెంత ముద్దయినా, భుజాన వేలాడే సంచిలో మాత్రం ఏ కాగితాన్నీ తడసిపోనిచ్చేవాడు కాదు.

లెటర్సన్నీ సార్ట్ అవుట్ చేసుకుని, పదిన్నరా, పదకొండుగంటలకు హెడ్ పోస్టాఫీస్ నుంచి బయల్దేరేవాడు ఫెర్నాండెజ్. అగ్రహారానికి అయిదు కిలోమీటర్ల దూరంలో ఉండేది ఆ ఆఫీసు. అక్కణ్ణుంచి సైకిల్ మీద బయల్దేరి, ముందుగా వేణుగోపాల్ టాకీసు పక్కన గల చలమయ్య హోటల్‌కి చేరుకునేవాడతను. అక్కడ వేడివేడిగా టీ తాగేవాడు. టీ తాగి, సైకిలెక్కాడా? ఇక ఆగేదిలేదు. రైరైమని తూనీగలా వీధులన్నీ చుట్టబెట్టేవాడు. రెండు వరకూ ఉత్తరాలను బట్వాడా చేసేవాడు. రెండు గంటలకు పాత్రుడుకోనేరు రావిచెట్టు కింద కూర్చుని, లంచ్ చేసేవాడు. ఓ అరగంటపాటు కూర్చునే కళ్లు మూసుకునేవాడు. విశ్రాంతి తీసుకునేవాడు. విశ్రాంతివేళ కూడా ఉత్తరాల సంచిని విడచిపెట్టేవాడు కాదు. గుండెల మీద పెట్టుకుని, గట్టిగా పట్టుకుని ఉండేవాడు. తాను వెళ్లినప్పుడు, సంబంధిత వ్యక్తులు ఆ ఇంట్లో లేకపోతే, రెండున్నర వరకూ కోనేరు గట్టుమీద ఉంటాననీ, వచ్చి రిజిస్టర్డ్ ఉత్తరాలూ, మనియార్డర్లూ వసూలు చేసుకోమనీ ఇంటివాళ్లకు చెప్పేవాడు ఫెర్నాండెజ్. వారొస్తే ఆవేళ కూడా పనిలో పడేవాడు.

ఉదయం పది నుంచి రెండున్నర వరకూ ఫెర్నాండెజ్ దినచర్యంతా నాకు తెలుసు. ఎలా తెలుసునంటే... పత్రికల నుంచి వచ్చే యాక్సెప్టెడ్ లెటర్స్ కోసమూ, పారితోషికాల కోసమూ అతని వెన్నంటి తిరిగేవాణ్ణి నేను. హెడ్ ఆఫీసుకి వెళ్లేవాణ్ణి. చలమయ్య హోటల్‌లో కాపేసేవాణ్ణి. కోనేరు దగ్గరకు కూడా పరుగుదీసేవాణ్ణి. సాయంత్రం ఏ సినిమాహాలు దగ్గరో, మార్కెట్ దగ్గరో పొరపాటున ఫెర్నాండెజ్ కనిపించినా... అప్పుడు కూడా ఉత్తరాల కోసం ఆరా తీసేవాణ్ణి. ఎప్పుడు పడితే అప్పుడు అడుగుతున్నానని నామీద కోపగించుకునేవాడు కాదు ఫెర్నాండెజ్. నవ్వి ఊరుకునేవాడు.

ఇద్దరం కలసి ఓసారి ముత్యాలముగ్గు సినిమా చూశాం. ఓసారి స్వప్న హోటల్లో రవ్వదోసెలు తిన్నాం. రెండుసార్లూ ఖర్చు నేనే భరించాను. ఆనాటికి నా కథలు పత్రికల్లో ప్రచురణ కావడమూ, పారితోషికాలు తరచూ రావడమూ జరిగేవి. పర్వాలేదు, డబ్బులు ఉండేవి. కొన్నాళ్లకి ఇద్దరం స్నేహితులయ్యాం. ఫెర్నాండెజ్ నన్ను 'శర్మగారూ' అని పిలిచేవాడు. స్నేహం ఏర్పడ్డాక కూడా తిరిగొచ్చిన కథలు ఇచ్చినప్పుడు బాధపడడంగానీ, పారితోషికాలూ, లేదంటే... బహుమతి ప్రకటన ఉత్తరాలూ బట్వాడాచేసినప్పుడు ఆనందించడంగానీ, ఎటువంటి భావాన్నీ ఫెర్నాండెజ్ ప్రదర్శించేవాడుకాదు.

ఒకసారి క్రిస్మస్‌కి వాళ్లింటికి ఆహ్వానించాడు ఫెర్నాండెజ్. కేకూ, స్వీటూ తినిపించాడు.

"వైన్ ఉంది, తాగుతారా?" అడిగాడు.

సరదా పడ్డాను. తాగుతానన్నాను. చిన్నగ్లాసులో వైన్ ఇచ్చాడు. వాళ్లిద్దరి పిల్లలనూ పరిచయం చేశాడప్పుడు. ఇద్దరూ కొడుకులే! వాళ్లావిణ్ణి కూడా పరిచయం చేశాడు.

"మీరు రాసే కథలు బాగుంటాయి," నన్ను మెచ్చుకున్నదామె.

"మీకు పత్రికలు చదివే అలవాటు ఉందా?" అడిగాను.

"లేదు సార్! మీ కథలు పడ్డ పత్రికలు కాంప్లిమెంటరీ కాపీలొస్తాయిగా, వాటిని మీకంటే ముందుగా తెరిచేది ఫెర్నాండెజే! చలమయ్య హోటల్లో టీ తాగుతున్నప్పుడో, కోనేరు దగ్గర కూర్చున్నప్పుడో ఆ పత్రికల్లో కథలు చదివి, రాత్రి నాకు చెబుతుంటాడు.

బలే బాగుంది కదూ? అంటాడు. శర్మగారు బలే రాస్తారు అంటాడు. ఫెర్నాండెజ్ మీ ఫ్యాను,'' అన్నదామె.

నమ్మలేకపోయాను.

మూడు తరాలుగా ఫెర్నాండెజ్ కుటుంబం పోస్ట్‌మన్ వృత్తినే స్వీకరించింది. వాళ్ల తాతగారూ, తండ్రిగారూ ఇద్దరూ పోస్ట్‌మెన్‌లే! ధోతీ, టర్బన్ ధరించి ఫెర్నాండెజ్ తాతగారు సైనికుడిలా ఉన్నారు. నడుముకి బెల్టూ, భుజాన బ్యాగూ బలేగా ఉంది ఆయన రూపం. తండ్రి కూడా అంతే! ఖాకీదుస్తుల్లో ఉన్నారు. మువ్వల చేతికర్ర ఉందాయనకి. వీపున ఖాకీ సంచీ, చేతిలో హరికెన్ లాంతరూ, చెరగని చిరునవ్వూ... ఆయన వేషధారణ కూడా బాగుంది. ఫెర్నాండెజ్ నెహ్రూ క్యాప్ పెట్టుకుని ఫోటో దిగాడు. ముగ్గురి ఫోటోలూ గోడకి వేలాడుతూ కనిపించాయి.

"మా నాన్నకి నా పేరంటే చాలా ఇష్టం శర్మగారూ! ఫెర్నాండెజ్ అంటూ ఎప్పుడూ కలవరింతే,'' చెప్పాడు ఫెర్నాండెజ్.

"ఫెర్నాండెజ్ అంటే అర్థం ఏమిటో తెలుసా? ఫెర్నాండెజ్ అంటే... ఫెర్నాండో కుమారుడు అని స్పానిష్‌లో అర్థం. అది రూపాంతరం చెంది పోర్చుగీస్‌లో ఫెర్నాండెజ్ అయింది. ఫెర్నాండో అన్నది జర్మనీ ఫెర్టినాండ్ నుండి వచ్చింది. ఫెర్టినాండ్ అంటే... గుండెల్లో ధైర్యాన్ని నింపుకున్న యాత్రికుడు అని అర్థం,'' అని నవ్వాడు ఫెర్నాండెజ్.

"పోస్ట్‌మన్‌కి సరిపోయే పేరు,'' అన్నాను.

ఫెర్నాండెజ్‌కి చాలా విషయాలు తెలుసు అనుకున్నాను.

అప్పుడే! ఆ తర్వాత అగ్రహారంలో మళ్లీ మేము కలసిన గుర్తులేదు. ఉద్యోగాన్వేషణలో నేను హైదరాబాద్ చేరుకున్నాను. అక్కడే సెటిల్ అయిపోయాను. చాలా ఏళ్ల తర్వాత అగ్రహారానికి వెళ్లినప్పుడు... ఫెర్నాండెజ్ కనిపిస్తే బాగున్ననుకున్నప్పుడు... కనిపించాడతను.

రిటైరయిపోయాట్ట! కాలక్షేపం ఏమిటంటే... ఇదిగో అంటూ పెద్ద ఖాకీసంచి నిండుగాఉన్న టిఫిన్ క్యారియర్లు చూపించాడు. అగ్రహారానికి అటు బెలగాంలోనూ, ఇటు కొత్తవలసలోనూ రెండు కాలేజీలు ఉన్నాయి. ఆ కాలేజీ విద్యార్థులకి లంచ్ బాక్సులు చేరవేస్తున్నా నన్నాడు.

"తిరిగే కాలూ, మొరిగే కుక్కా ఊరుకోవు. అలవాటుగా వాటి పని అవి చేస్తూ ఉంటాయి,'' అని నవ్వాడు.

"వస్తాను శర్మగారూ,'' అని సైకిల్ ఎక్కాడు ఫెర్నాండెజ్. మెల్లగా తొక్కుకుంటూ వెళ్లిపోయాడు.

అతన్ని చూస్తూ ఉంటే... తిలక్ కవిత 'తపాలా బంట్రోతు' గుర్తు వచ్చింది. అందులో ఆఖరివాక్యం గుండెల్లో వినవచ్చింది.

*నిర్లిప్తుడిలాగ వెళ్లిపోయే నిన్ను చూసినప్పుడు*
*తీరం వదలి, సముద్రంలోకి పోతున్న*
*ఏకాకి నౌక చప్పుడు*





జలపతి & శ్రీ అట్లూరి

# కొత్త లోకం 'సెట్' అయింది!

***తెలుగు చిత్ర పరిశ్రమ ఇప్పుడు పాన్ ఇండియా స్థాయికి చేరుకుంది. ఓ సినిమా ప్రారంభించే ముందు అందులో కథకు పాన్ ఇండియా ఛాయలు ఉన్నాయా లేదా అని చూస్తున్నారిప్పుడు. స్టార్ హీరోలకు సాధారణ కథలు పనికిరావడం లేదు. అందుకే దర్శక, రచయితలు కొత్త ప్రపంచాల్ని సృష్టిస్తున్నారు. దాదాపు పెద్ద సినిమాలన్నింటిలో సరికొత్త ప్రపంచాల్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు.***

విశ్వంభర సినిమానే తీసుకుంటే, ఇది పంచ భూతాల చుట్టూ తిరిగే కథతో తెరకెక్కుతోంది. ఇంకా చెప్పాలంటే ఐదు సరికొత్త ప్రపంచాల మధ్య నడిచే కథ. దీనికోసం అదే స్థాయిలో ఓ కొత్త లోకాన్ని సృష్టించాడు దర్శకుడు వశిష్ఠ. ఈమధ్య వచ్చిన టీజర్ చూస్తే, విశ్వంభర చిత్రం ఎంత వినూత్నంగా, కొత్తగా ఉండబోతోందో ఊహించుకోవచ్చు. రెక్కల గుర్రంపై చిరంజీవి రావడం లాంటి ఎన్నో వింతలు ఇందులో చూడబోతున్నారు ప్రేక్షకులు.

చిరంజీవి ఇలాంటి ఫాంటసీ చిత్రం చేసి చాన్నాళ్లయింది. *జగదేకవీరుడు అతిలోకసుందరి*, *అంజి* లాంటి సినిమాల తర్వాత ఆ స్థాయిలో సరికొత్త లోకాన్ని ఆవిష్కరిస్తూ తెరకెక్కుతోంది విశ్వంభర. ఇంతకుముందు తను తీసిన *బింబిసార* సినిమాలో త్రిగర్తల రాజ్యాన్ని చూపించిన దర్శకుడు వశిష్ఠ, ఈసారి చిరంజీవి కోసం ఏకంగా 5 కొత్త లోకాల్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడు.

ఇలాంటిదే మరో ప్రపంచాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే పనిలో బిజీగా ఉన్నాడు దర్శకుడు త్రివిక్రమ్. అల్లు అర్జున్‌తో ఈయనో విలక్షణమైన చిత్రాన్ని రూపొందించే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి సంబంధించి ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. ఈ సినిమా కోసం ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించబోతున్నారట త్రివిక్రమ్. ఇప్పటివరకు రాజమౌళి కూడా చూపించని/చేయని ప్రయత్నంగా దీన్ని అభివర్ణిస్తున్నాడు నిర్మాత సూర్యదేవర నాగవంశీ.

జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి, అల వైకుంఠపురములో సినిమాల తర్వాత, బన్నీ-త్రివిక్రమ్ మరోసారి ఈ చిత్రంతో కలవబోతున్నారు. ఈసారి ఇండియన్ స్క్రీన్ పై ఎవ్వరూ చూడని సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించబోతున్నారు. అల్లు అర్జున్,




త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాకు సంబంధించి స్క్రిప్ట్ వర్క్ పూర్తయింది. పుష్ప-2 విడుదల తర్వాత బన్నీ ఫ్రీ అవుతాడు, ఆ వెంటనే త్రివిక్రమ్ సినిమా పనులు స్పీడ్ అందుకుంటాయి. ఓ ప్రోమోతో జనవరిలో ఎనౌన్స్‌మెంట్ ఉంటుంది. మార్చి నుంచి సెట్స్ పైకి వెళ్తారు. ఇండియాలోనే ఇప్పటివరకు ఎవ్వరు చూడని విజువల్ వండర్‌గా ఈ సినిమా రాబోతోంది.

ఇక ఇలాంటి ఊహా ప్రపంచాల్ని కళ్ల ముందుకు తీసుకురావడంలో పండిపోయాడు దర్శకధీరుడు రాజమౌళి. బాహుబలి సినిమాతో తన ఊహలకు అంతులేదని నిరూపించుకున్న జక్కన్న, ఈసారి మహేష్‌బాబుతో తన ఆలోచనల్లో ఉన్న మరో ఊహా ప్రపంచాన్ని ఆవిష్కరించబోతున్నాడు. అటవీ నేపథ్యం లో రాబోతున్న ఈ సినిమాలో ఇప్పటివరకు ఎవ్వరూ చూడని లొకేషన్లు, సెటప్ ఉండబోతున్నాయి.

మహేష్-రాజమౌళి సినిమా ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోందనే విషయం మాత్రమే అందరికీ తెలుసు. ఇది ఎలాంటి కథ, ఏ జానర్ అనేది ఇప్పటివరకు ఎవ్వరికీ తెలియదు. అటు రాజమౌళి మాత్రం ఈ సినిమా కోసం ఇప్పటికే లొకేషన్ల వేటలో బిజీగా ఉన్నాడు, పలు దేశాల్లో పర్యటిస్తున్నాడు. ఇటు మహేష్‌బాబు, మేకోవర్ పనిలో పడ్డాడు. వీళ్లిద్దరూ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడం మాత్రం ఖాయం.

కేవలం బన్నీ, మహేష్, చిరంజీవి లాంటి పెద్ద హీరోలకు మాత్రమే కాదు.. కథ డిమాండ్ చేస్తే చిన్న హీరోలు, మీడియం రేంజ్ నటుల సినిమాలకు సైతం భారీ సెట్లు, ఊహాతీత లోకాలు సృష్టిస్తున్నారు. దీనికి సరైన ఉదాహరణగా నిలుస్తోంది మట్కా సినిమా. వరుణ్‌తేజ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా బడ్జెట్‌లో, దాదాపు సగం బడ్జెట్‌ను సెట్ నిర్మాణానికే కేటాయించారంటే ఈ సినిమాతో ప్రేక్షకులకు ఎలాంటి ప్రపంచాన్ని పరిచయం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు.

మట్కా సినిమా కోసం ఏకంగా పాత విశాఖ పట్నాన్ని సృష్టించారు. 1989 కాలాన్ని ప్రతిబింబించేలా 10 ఎకరాల విస్తీర్ణంలో పూర్ణా మార్కెట్ సెట్ వేశారు. ఇందులో 250 షాపులు.. ఫిష్ మార్కెట్ కింద మరో 150 షాపులు... ఇంకొన్ని మాంసం దుకాణాలు నిర్మించారు. మార్కెట్ చుట్టూ 4 వీధులు ఏర్పాటుచేశారు. వాటిలో మరో 800 షాపులు. ఇవన్నీ కలిపి ఓవరాల్‌గా 1400 షాపులతో ఈ సరికొత్త ప్రపంచం వెలసింది. దీంతోపాటు, అప్పటి కాలానికి తగ్గట్టు ఫొటో స్టుడియో, రిక్షాలు, కార్లు అన్నీ పెట్టారు. చూస్తుంటే, మట్కా పేక్షకుల్ని 30 ఏళ్లు వెనక్కు తీసుకెళ్లేలా ఉంది.

ఇంతకుముందే చెపవికున్నట్టు కథ డిమాండ్ చేస్తే, చిన్న హీరో సినిమాకైనా పెద్ద బడ్జెట్ పెట్టి కొత్త ప్రపంచాల్ని సృష్టిస్తున్నారు మేకర్స్. కిరణ్ అబ్బవరం నటించిన క అనే సినిమాకోసం ఏకంగా ఓ గ్రామం సెట్ వేశారు. అది ఎలాంటి గ్రామం అంటే మధ్యాహ్నం 3 గంటలకే చీకటి పడుతుంది. ఇలా ఓ సరికొత్త ప్రపంచాన్ని క సినిమాతో ప్రేక్షకులకు అందించబోతున్నాడు కిరణ్ అబ్బవరం.

ఇక సాయిదుర్గతేజ్ కోసం కూడా ఓ భారీ సెట్ వెలసింది. ఏకంగా 18 ఎకరాల్లో విలేజ్ సెట్ వేశారు. ఇది కూడా పూర్తిగా ప్రేక్షకుల్ని కొత్తలోకం తీసుకెళ్లే సినిమానే. సినిమాలో మేజర్ భాగం షూటింగ్ ఈ విలేజ్ సెట్‌లోనే ఉంటుంది. అన్నట్టు ఇది కూడా పీరియాడిక్ సినిమానే.

ఇంతకుముందు సాయిదుర్గతేజ్ నటించిన విరూపాక్ష సినిమా కోసం వింత లోకాన్ని సృష్టించారు.

సినిమా మొదలైన 10 నిమిషాలకే ప్రేక్షకుడు ఆ ప్రపంచంలోకి వెళ్లిపోతాడు. తను కూడా అదే గ్రామంలో ఉన్న అనుభూతిని పొందాడు. అందుకే విరూపాక్ష సినిమా పెద్ద హిట్టయింది. ఇప్పుడు సాయిదుర్గతేజ్ కొత్త సినిమా కూడా అదే కోవలో వస్తోంది.

మిరాయి మరో ప్రపంచంలోకి మనల్ని తీసుకెళ్లబోతోందనే విషయాన్ని గ్లింప్స్‌తోనే చెప్పారు. చుట్టూ మంచుకొండలు, మధ్యలో ఓ గ్రామం. అశోక చక్రవర్తి నేపథ్యం, ఓ పుస్తకం... ఇలా సాగుతుంది ఈ సినిమా. తేజ సజ్జ హీరోగా నటిస్తున్న ఈ సినిమా కోసం రకరకాల సెట్స్ వేస్తున్నారు. పూర్తిగా ఓ కొత్త లోకాన్ని చూపించబోతున్నారు.

ప్రభాస్ సినిమాలో కొత్త కొత్త ప్రపంచాలు కనిపిస్తాయనే సంగతి అందరికీ తెలిసిందే. ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ, తన కొత్త సినిమాలో కూడా సరికొత్త లోకాన్ని ఆవిష్కరిస్తున్నాడు ఈ స్టార్. హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు ప్రభాస్. దీనికి ఫౌజీ అనే టైటిల్ అనుకుంటున్నారు. ఇదొక పీరియాడిక్ మూవీ. ఆ చిత్రం కోసం వింటేజ్ హైదరాబాద్ సెట్ వేశారు. సుమారు 100 ఏళ్ల కిందట, బ్రిటిషర్ల పాలన కాలంలో హైదరాబాద్ ఎలా ఉండేదో ఈ సినిమాతో మన కళ్లకు కట్టబోతున్నాడు దర్శకుడు.

ప్రభాస్ సినిమాల్లో ఇలాంటి ప్రపంచాలు కొత్తేంకాదు. కల్కి సినిమా కోసం ఏకంగా ఊహకందని ప్రపంచాన్నే సృష్టించాడు దర్శకుడు నాగ్ అశ్విన్. శంభాలా, కాంప్లెక్స్ అనే లోకాలైతే తెలుగు ప్రేక్షకులకు పూర్తిగా కొత్త. గంగ ఎండిన కాశీ నగరాన్ని కూడా వినూత్నంగా ఆవిష్కరించాడు అశ్విన్. ఇక ప్రభాస్ నటించిన సలార్‌సినిమాలో కూడా ఖాన్సార్ అనే కొత్త ప్రపంచాన్ని చూపించారు. ఖాన్సార్‌లో ప్రజలు, వాళ్ల కట్టుబాట్లు, అక్కడున్న తెగలు, వాటి మధ్య ఉన్న నియమ-నిబంధనలు.. ఇలా అన్నీ కొత్తగా ఉన్నాయి. ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకున్నాయి.

అంతకంటే ముందు సాహో, రాధేశ్యామ్ సినిమాల్లో కూడా కొత్త ప్రపంచాల్ని పరిచయం చేశాడు ప్రభాస్. సాహో సినిమా కోసం వాజీ సిటీ అనే కొత్త ప్రపంచంలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లిన ప్రభాస్.. రాధేశ్యామ్‌లో వింటేజ్ పారిస్‌ను పరిచయం చేశాడు. త్వరలోనే అతడు మరోసారి ఖాన్సార్‌లోకి, శంభాలాలోకి వెళ్లబోతున్నాడు.

ఇప్పుడీ కొత్త ప్రపంచాల జాబితాలోకి సిద్ధు జొన్నలగడ్డ కూడా చేరిపోయాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై కోహినూర్ అనే సినిమా చేయబోతున్నాడు సిద్ధు. టైటిల్‌కు తగ్గట్టు ఇది కోహినూర్ వజ్రం చుట్టూ తిరిగే కథ. తెలంగాణ రాజుల సంస్థానంలో ఉన్న కోహినూరు వజ్రం, బ్రిటిషర్ల చేతికి ఎలా వెళ్లింది, అక్కడ్నుంచి హీరో తిరిగి ఆ వజ్రాన్ని తన ఊరులోని అమ్మవారి విగ్రహం చెంతకు ఎలా తీసుకొచ్చాడనే హిస్టారికల్ ఫాంటసీ కథతో ఈ సినిమా రాబోతోంది. దీని కోసం వందేళ్ల కిందటి తెలంగాణ ప్రాంతాన్ని ప్రతిబింబించే సెట్‌ను వేయబోతున్నారు. ఇలా తెలుగు సినిమా కొత్త ప్రపంచాల అన్వేషణతో కొత్తపుంతలు తొక్కుతోంది. ప్రేక్షకులకు పాన్ ఇండియా స్థాయిలో ఊహలకు అందని అనుభూతిని అందించడానికి సిద్ధమౌతోంది.




TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
పాఠశాల
మన తెలుగు... మన పిల్లల కోసం
FEE ONLY
$ 125
PER YEAR
మీరు అమెరికాలో సెటిల్ అయిన తెలుగు వారా ?
మీ పిల్లలకి తెలుగు మాట్లాడడం కష్టంగా ఉందా ?
అయితే మా పాఠశాలలో చేర్పించండి
Admissions Open
2024 - 2025
CLASSES STARTING SOON
వివరములకు :
paatasala@tana.org
For Registraions please use the link below
https://paatasala.tana.org/registration
(732) 688-8634 / (408) 499-6530 / (781) 298-1569 / (610) 620-4135
TV5 NEWS
mana INTERNATIONAL TV